# మమతలు మనుషులు



ఇవాళెందుకో పొద్దుట్నించి చలిచలిగా అదో రకంగా వుంది. జ్వరంకూడా వుందను కుంటాను. ఔను – జ్వరం వచ్చింది. ఈ జ్వరంలోనే 'ఆమె'కు ఉత్తరం రాస్తున్నాను. 'ఆమె'ను ఇంకొకరి కిచ్చి పెళ్ళిచేయాలని తలిదండ్రులు నిశ్చయించినప్పటికీ, నే నిలా ఉత్తరం రాయడం మూర్ఖమని తెలిసుండి కూడా – రాస్తున్నాను.

ప్రవహించే నదిలోని 'సుడి'లా మనసులో వూరే కవిత్వం ఏమాత్రం కూడా గుండెలో ఆగడంలేదు. చలి మెల్లగా వొణికిస్తూ వుంది. జ్వరం శరీరాన్ని సమ్మెటలు పెట్టి కొడుతూన్నట్లుగా బాధపెడుతూవుంది.

"మనసులోని సంగతు
లేమని చెప్పదు రాణీ!
కదలుతున్న హృదయంలో
చెదరని పాషాణీ!
నా మనసులోని కోరిక
ను వెలా తెలుసుకుంటావో
ఈ నిట్టూర్పే నీది గదా
ప్రియసఖి పాషాణీ!"

ఏ మేమిటో మనసులోనే పాడుకుంటూ న్నాను. పైనించి కిందికురికే జలపాతంలా ఆ ధోరణి, జ్వరంలోకూడా ఆగడంలేదు. అంతా చీకట్లో మునిగిపోయింది. గది కిటికీలు కూడా మూయబడే వున్నయ్! నా యెదురుగావున్న కిటికీసందులోనించి చిన్న వెలుతురు కిరణం ఒకటి, లోపలకు దూసుకువస్తోంది. సన్ననిరేఖలా గదిలోకి దూరిన తెల్లని వెలుగు గదంతటినీ మెత్తగా చూస్తోంది. లోపలున్న మంచి చెడులన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయ్. బాణంతోకొట్టిన పక్షిలా చీకటి మూర్ఛపోయి విలవిలా తన్నుకుంటూ ఎక్కడో మూలుగుతూ వుంది.

అయితే – ఈ జ్వరంలో నేనేమన్నా కలగంటున్నానా? ఏమిటి? ఏ కల కంటున్నాను? చావునుగురించా? మృత్యుదేవత నాముందు తిరుగుతూవుందా?

'ఆమె' నా గుండెల్లో నిలబడిపోయింది. పెళ్ళి కాబోతున్న ఆమె పేరు చెప్పడం

బావుండదు. ఈ కథ ఏనాడన్నా ఆ కాబోయేభర్త చదవడం పడితే–నిలువునా ఆమె కాపరం తీసినవాణ్నవుతాను. మానవుణ్నిగా నేను ఈ పని చేయడం మంచిదికాదు.

ఏ కోరికలతో నేనామె హృదయానికి దగ్గరయానో, ఆ కోరికలమీద ఆమె తలి దండ్రులు – తిరిగి లేవలేనటువంటి పెద్ద బండరాయి విసిరివేశారు. గబగబా వైకుంఠపాళీలో పైకివచ్చిన పావును అమాంతం పెద్ద పాముమింగి, కిందికి నెట్టడంలా అయిందినాపని.

వెన్నెల్ని కురిపించే ఆ కళ్ళు, గులాబీరేకుల్లా మెత్తగా చిరునవ్వుల్ని వెలార్చే పెదాలు, సిగ్గుతో ఎరుపెక్కే బుగ్గలు, ఉంగరాలు తిరిగిన వెంట్రుకలు – అన్నీ నన్ను ఎక్కడెక్కడికో లాక్కుపోయేవి. జీవితంలో సరైన భాగస్వామి దొరికిందని ఎంతో ఆశపడ్డాను. జీవితంలో ఇంతకంటే –

"డాక్టరుగారూ ?–"

చలితో వణికే శరీరాన్ని చూసి, మృత్యుదేవత ఆదరంగా పిలిచే పిలుపా ? ఉలిక్కిపడ్డాను.

"డాక్టరుగారూ –"

కాదు. ఎవరో పిలుస్తున్నారు. "ఎవరూ ? లోపలికి రాండి" అన్నాను.

మెల్లిగా ఒకతను తలుపుల్ని నెట్టుకుని గదిలోకి వచ్చాడు. నలభై ఏళ్ళుంటాయి. ఏదో ఆదుర్దా ఆ మొహంలో గూడుకట్టుకుని బైటికి కనబడుతూనేవుంది.

"ఏమిటి ? ఎందుకు వచ్చారు ?" అన్నాను. నా జ్వరం, చలి, బాధ ఎలావున్నా రోగుల్ని గురించి, వాళ్ళ రోగాల్ని గురించి ఆలోచించడం నా వృత్తిధర్మం. తప్పదు – ఏం చేయను ?

"మీకు కొంచెం కష్టం కలిగిస్తున్నానండి. మీ రేదో జ్వరంతో వొణుకుతూ బాధపడుతున్నారు. ఏం చేయాలో అర్థం కాకుండా వుంది," అంటూ ఆయన నసిగాడు.

"నా సంగతెలావున్నా, మీరు వచ్చిన విషయం చెప్పండి, ఫరవాలేదు."

"ఏం చెప్పమంటారు? నెలరోజుల్నుంచి నా భార్యమనసు సరిగా వుండడం లేదండి. పాడైపోయిందనుకుంటాను."

"ఎందుకని –?''

"పక్కింట్లో భజనలు చేస్తూంటారండి. ఒక రోజున అక్కడికి వెళ్ళి, ఆపాటలు విని వచ్చిందండి. అంతే ! అప్పట్నించి దాని మనసు పాడైపోయిందండి –"

లోపల్నించి చలి దొంతర్లు దొంతర్లుగా పొంగుతూ వస్తోంది. బలవంతాన అణచుకుంటూ, "ఇంతకీ అసలు సంగతి చెప్పారు కాదు" అన్నాను.

గట్టిగా వూపిరిపీల్చి వదిలి, ''నా కేమీ అర్థం కావడంలేదండి. ఇంట్లోనించి వెళ్ళేప్పుడు బాగానేవెళ్ళింది – అక్కణ్నించి రాత్రి పదకొండు గంటలకి వచ్చింది – వస్తూనే, ''నా నందగోపాలుడు ఏడీ ? – మా గోవిందుడెక్కడ ? నా గిరిధరుడెక్కడ ?" ఇలా ఒకటే గోల. మాటిమాటికీ అదేవరస. అడగడం, పాడడం; పాడడం. అడగడం, ఇదంతాచూస్తున్నకొద్దీనా కంతా అయోమయంగా వుందండి, డాక్టరుగారూ! మీరుచూసి, మంచి మందేదైనా –'' అని నామొహం లోకిచూశాడు.

''మీభార్యని తీసుకువచ్చారా ?"

"నా వెంబడే తీసుకువచ్చాను. బండిలోవుంది.''

''లోపలికి తీసుకురాండి.''

బైటికివెళ్ళి ఆయన భార్యని వెంటపెట్టుకుని వచ్చాడు. ఏమంత పెద్దవయసుకాదు. చిన్నపిల్లే ! మొదటిభార్య పోతే రెండోసారి ఈవిణ్ని చేసుకున్నాడని అర్థమైంది. తల వెంట్రుకలు వీపుమీద ఆడుకుంటున్నయ్; వంటిమీది బట్టలు చిందరవందరగా వున్నయ్.

నన్ను చూడ్డంతోనే "మీరు నన్ను రమ్మన్నారటగా, ఎందుకు రమ్మన్నారు !'' అని అడిగింది.

''అవును, కూచోండి."

ఆ పక్కనున్న సోఫాలో దభాలున కూచుని తలముందుకు వంచి, "అయితే మీరెందుకు పిలిచారో చెప్పండి ?'' అన్నది.

"ఎందుకలా అరుస్తారు—మీకేమన్నా మతిపోయిందా యేం ?"

నావేపు ఒక్కక్షణంసేపు కళ్ళుపెద్దవిచేసి చూసి, ''నా కేం పోలేదు. మీ కేమన్నా పోయిందేమో వెతుక్కోండి," అన్నది.

"చాలా బావుంది ! మెల్లిగా మాట్లాడండి."

''న న్నెందుకు పిలిచారో చెప్పరేం ?"

"చెబుతానలా కూచోండి. మీరు ఇంట్లో గోలచేస్తారనీ, సరీగా వుండరనీ—'నా నందగోపాలా – నా నల్లనయ్య' ఇలా ఏవేవో పాటలు పాడతారని మీ ఆయన అంటున్నాడు–మీ వాలకం అదీ–"

నా మాట పూర్తికానీకుండానే, "అయితే మీ రా పాటలు వింటారా ? నా పాటల్ని మీ రెప్పుడూ వినలేదా ?– ఐతే పాడుతాను వినండి.

"నందగోపాలా, నందకిశోరా
సుందరాంగ నను జేరుమురా,
చీకటి లోకము నిండె
నా కౌగిట చేరుము రారా.
నీ రాకకొరకు రేయెల్ల మేలుకుని
వేసారి పోతి
నా మోముచూడ విడియేమి పాపమో.
చిరుగజ్జలు గల్లు – గల్లన
శిఖిపింఛము అల్ల – నల్లన
నీ పెదవుల మురళి – తీయ తీయన
నందగోపాలా, నందకిశోరా !"

మతి లేదనుకుంటాను. ఏమేమిటో పాడుతూవుంది. ఆ పాట లోని భావం కంఠానికి తగినట్లే ఎంతో మధురంగావుంది! నా స్వాప్నిక జగత్తులోని 'ఆమె'కూడా ఇటువంటి పాటల్ని, ఈ రకమైన అర్థాన్నిచ్చే మాటల్ని నాతో చెబుతూండేది.

ఏం లాభం? అదంతా ఐపోయింది.

జీవితంలో ఏది కావాలని మానవుడు బలంగా కోరుకుంటాడో, అది ఆ మానవుడికి అందీ అందకుండా దూరంగా పోతూనే వుంటుంది—లోకంలోని నడకే అంత!

ఎందుకోసమో—ఏమో, పాడుతున్నదల్లా హఠాత్తుగా ఆపి, తెల్లబోతూ నా మొహంలోకి చూసింది. నేను వెనక్కు తిరిగి చూశాను. మా పొరిగింటి దాసీమనిషి ఎప్పుడు వచ్చిందో ఏమో నిలుచుని ఆ పాట వింటూవుంది.

నేనేదో నా ప్రపంచంలో మునిగిపోయాను. ఆ పాటలోని భావం, ఆ కంఠంలోని మాధుర్యం, నన్ను ఎక్కడికో లాక్కుపోయాయి. పాట ఆగిపోవడంతో మళ్లీ ఈ లోకంలోకి వచ్చాను.

పాడుతున్నదల్లా ఆపి, దాసీమనిషి చేతిలోని పిల్లాణ్ని చూసి, "రా నాయనా! రా! నా దగ్గరికి రా! రా—రా—మా నాయనవు కదూ!" అన్నది.

ఆ పిల్లాడికి మూడురోజుల్నించీ జ్వరం తగుల్తూ వుంది. చూపించేందుకు ప్రతిరోజూ ఆ దాసీది పిల్లవాణ్ని నా దగ్గరకు తీసుకువస్తూ వుంది. ఇవాళకూడా అందుకే వచ్చిందిలావుంది!

"రా, నాయనా! రా! నీకు పెద్దబొమ్మ ఇస్తాను. నా దగ్గరకు రా-రావూ? రావూ? అరెరె-నువ్వెక్కడి వెధవ్వురా!" అంటూ వెళ్ళి ఒక్కవూపున పిల్లవాడిని లాక్కుని గుండెకు అదుముకుంటూ కళ్ళు మూసుకుంది.

ఆ పిల్లాడు గట్టిగా ఏడ్చాడు. 'అయ్యో-అయ్యో!' అంటూ ఆ దాసీది అరుస్తూనేవుంది. ఆవిడ ఆ కుర్రాణ్ని గుండెలకి అదుముకుంటూ, ఇష్టమొచ్చిన చోటల్లా ముద్దు పెట్టుకుంటోంది. మెల్లిగా లేచి అలానే తొట్రుపడుతూ వెళ్ళి, బలవంతాన పిల్లవాణ్ని ఆమె దగ్గర్నించి లాక్కున్నాను.

దాసీది పిల్లవాణ్ని తీసుకుని పారిపోయింది.

నా మొహంలోకి ఆమె బిక్కుబిక్కుమంటూ చూసింది. నేను కోపంగా చూశాను. ఆమె కళ్ళవెంట నీళ్లు జలజలరాలినయ్. నీళ్ళు నిండిన కళ్ళతో నావేపు చూసి, "ఏ పిల్లవాణ్నెత్తుకున్నా నా దగ్గరకు రాడు. నేనేం చేశానని? ఈ ఖర్మేమిటో చెప్పండి, డాక్టరుగారు?" అన్నది.

పూడుకుపోయిన గొంతునించి ఆ మాటలు బయిటికివచ్చినయ్.

ఆ పిచ్చిదాన్ని పరీక్షచేసి బయటికి పంపాను. ఆవిడ భర్త లోపలకువచ్చి నా మొహంలోకి చూస్తూ, "ఏమంటారండి?" అన్నాడు.

"నాకు మీరు నిజంచెప్తారు కదా?" అన్నాను.

"అదేమిటండీ! బావుంది...అడగండి" అన్నాడు.

ఆయన మొహంలోకి చూస్తూ, "మీకు 'గనోరియా' ఎంతకాలం నించి ఉందేం? నిజం చెప్పండి," అన్నాను.

ఆయన ముందు కొద్దిగా భయపడి ఆ తరువాత ఏదో నసుగుతున్నట్లు మెల్లిగా, "పది సంవత్సరాలవుతుందేమో! ఏం చెప్పను? నా కిప్పుడు ముప్ఫయ్ సంవత్సరాలున్నయ్," అన్నాడు.

"బావుంది మరి, ఇంతకుముందు పిల్లా పీచేమన్నా కలిగిందా?"

"కలిగిందండీ. కాని, పుట్టడంతోనే పోయారు."

నేను కొంచెంసేపు మెదలకుండా వూరుకున్నాను. శరీరంలోంచి బయటికి నెట్టుకువచ్చే చలిని బలవంతాన ఆపుకుంటూ, కాళ్ళు ముణగతీసుకుని అతడి ముఖంలోకి చూశాను. నా వొళ్ళంతా నొప్పులతో బాధగావుంది. ఏమాత్రం విశ్రాంతి తీసుకునేందుకు వీల్లేకుండా ఈ లోకం నామీద ఏదో ఒక రూపంలో కత్తి కడ్తూనే ఉంది.

"ఏమండి, ఏ మంటారు?" అన్నాడు నా మొహంలోకి చూస్తూ ఆయన మళ్లీ.

"చూడండి, మీ భార్య వంటిమీద నల్లని కొరడా దెబ్బల మచ్చలున్నియ్. నా వేపు అలా తెల్లబోతూ చూడకండి. డాక్టర్నికదా! తెలుసుకోవాలి. మీ రేమన్నా కొట్టారా?" అన్నాను.

ఆయన తెల్లబోయాడు. కొంచెంసేపు నా కళ్ళలోకి చూసి, "మీ రింకోవిధంగా అనుకోకండి. రెండు మూడు రోజులక్రింద కొట్టినమాట నిజమే. 'ఆడదాన్నీ, ఎద్దునీ కొట్టందే లొంగవు' అనే సామెత ఉంది కదండి... ఐనా పెద్దగా కొట్టలేదండి! వూరికే..." అంటూ మెల్లిగా గొణిగాడు.

నాకు కడుపులోంచి పొంగులు పొంగులుగా చలి ఉరుకులు పెడుతూ వస్తోంది. బలవంతాన తొక్కిపట్టలేక పోతున్నాను. "సరేలెండి. దయచేసి మీ ఆడాళ్ళని ఇకనించి కొట్టకండి. బిడ్డలు లేరనే ఆలోచన ఆమె మెదడుమీద పెద్దగా దెబ్బతీసింది. పిల్లలు పుట్టేంతవరకు ఆమె కిలాగే వుంటుంది. మందులవల్ల నయమయే జబ్బు కాదు. ఆమెకి పిల్లలు పుడతారనే నమ్మకం నాకు లేదు. కొంతకాలం మీరు మందులు వాడతామంటే ప్రయత్నం చేస్తాను. చెప్పానుకదా! మీ ఇష్టం. మీ పేరేమిటి?" అన్నాను.

"గోపాల్‌దాసండి."

"మీరు కూడ ఆవిడతోపాటు మందు తీసుకోవాలి."

"నా కెందుకండి?"

"మీ దంపతులిద్దరూ మందు తింటేనే ఏదైనా ఫలితం కలుగుతుందేమో! ఆవిడ ఒక్కతీ మందుతిన్నందువల్ల ప్రయోజనం లేదు."

"సరే ఉదయం వస్తామండి," అంటూ వెళ్ళాడు.

ఆయన బైటికి వెళ్లాడోలేదో, హరీన్‌దా వచ్చి, "డాక్టరుగారు, పిచ్చి దెవతో వచ్చి మా పిల్లాడి గొంతు పిసికిందటగా ? ఎవరండీ అది ?" అని అడిగాడు.

జరిగినదంతా ఆయనగారికి చెప్పాను.

"ఓహో ! అలానా ! సరేలెండి. మీ రొకసారి వచ్చి పిల్లాడ్ని చూడండి. చదుసుకున్నాడో ఏమో !" అన్నాను.

"వస్తానెండి. సరేకాని 'గ్లూకోజు' ఇస్తున్నారా ?"

"ఇంకా కొనలేదండి. ఏం చేయను ? నా జీతం తక్కువని మీకు తెలుసు. ఎనిమిదిమంది పిల్లలు ! పెద్ద కుటుంబం. మీ లాంటి పెద్దమనుషుల ఆశీర్వాదంతో ఈ బండిని దొర్లించుకుంటూ వస్తు న్నాను. ఏదో విధంగా ఇవాళ తెచ్చి పిల్లాడి కిస్తాను. రేయుంచి మీ రొకసారి వచ్చి పిల్లాణ్ని చూడండి ! గ్లూకోజు ఇవాళ తప్పక తెస్తాను."

నా మనసేమీ బావుండలేదు. 'ఆమెకి' ఉత్తరం రాద్దామని కూర్చునేప్పటికి ఎవరో ఒకరు వచ్చి ఆటంకం కలిగిస్తూనే ఉన్నారు. జీవితంలో ఏది చేద్దామన్నా అవరోధాలు వచ్చి మీద పడుతున్న ప్పుడు ముందుకు నడవటం సాధ్యంకాదేమో !

అతడి వేపు చూసి, "సరే వెళ్లు, చూస్తాను." అన్నాను.

హరీన్‌దా నమస్కారంచేసి వెళ్ళిపోయాడు. బీదవాడవడంచేత ఎప్పుడూ పిల్లాపీచుతో బాధపడుతూనే ఉంటాడు. జీవితం అతనికి తరగని దుఃఖాన్ని వరప్రసాదంలా తెచ్చి, ఒడిలో పోసింది. ఐనా ఏం లాభం ? మానవులు జీవితానుభవాల్లోంచికూడా పాఠాలు నేర్చు కోరు ! నిన్న సాయంకాలంకూడా అతడు నాతో 'కామవర్ధని' ఇంజక్షన్లు తీసుకోవాలనీ, తనకు స్త్రీ వాంఛ రానురాను తగ్గిపోతుం దని జ్ఞాపకం చేస్తూ సలహాసంప్రదింపులకోసం వచ్చాడు. మంచి చెడులు విచారించే మానవుడి మనసు, ఎంతో విచిత్రమైనదని హరీన్‌దా లోకానికి రుజువు పర్చాడు.

ఈ విషయం నా కళ్ళముందు ఇంకోసారి తిరిగి ఆశ్చర్యాన్ని కలిగించింది.

భగవంతుడు వీళ్ళని ఏ పదార్థంతో సృష్టించాడో కాని, ఇతరులకి అర్థంకాని మనస్తత్వం తమ హృదయాల్లో గట్టిగా దాచుకుని పెద్ద మనుషుల్లా తిరగడం నేర్చుకున్నారు.

జీవితమంటే ఇంతేనా ?

వొళ్ళంతా నొప్పులతో బాధగావుంది. 'ఆమె' నా కళ్ళముందు కనబడుతూనేవుంది. ఈ జ్వరంలో, చలిలో, భరించలేని నొప్పు లతో కిందుమీదవుతున్నా 'నాది' అని చెప్పుకునేందుకు 'ఆశ' లేని ఆవిడమీదికి మనసు పరుగెత్తుతూవుంది.

ఆమెకి ఉత్తరం రాద్దామని మళ్లీ కలం కాగితం తీసుకున్నాను.

చదువుకునే రోజుల్లోని నా జీవితం గుర్తుకు వచ్చింది. ఆ రోజుల్లో ఇంట్లోవాళ్లు చెప్పినట్లు చాలా నిష్ఠగా వుండేవాణ్ని ! మా పూర్వీ కులనించి వస్తున్న ఆచార సంప్రదాయాలు మా కుటుంబాన్ని ఒక హద్దులో నడుపుతూండేవి. నా ఆచార వ్యవహారాలు, నిష్ఠ, నా చదు వుకు ఏ మాత్రం ఆటంకాన్ని కలిగించలేకపోయినయ్. బంధువుల్లో నేను బుద్ధిమంతుణ్నని పేరు తెచ్చుకున్నాను.

యుద్ధంరోజులు. కట్టెపుల్లలు దొరకడంలేదు. బజారుకి ఏదో పనిమీద వెళ్ళాను. నేను చదువుకునే గది యజమానురాలి కూతురు వచ్చి నా 'స్టౌ' మీద నేను వచ్చేప్పటికి కోడిగుడ్లు వండుతూవుంది. ఏమీ మాట్లాడలేకపోయాను. ఆ అమ్మాయి వెళ్ళిపోవడంతోనే ఆ 'స్టౌ' తీసి బైట పారేశాను. మరి ఇవాళో ? ఈనాడు 'కోడి మాంసం' లేకుండా ముద్దపోవడంలేదు. కోడి మాంసమనేమిటి ? తినకూడదనుకునే మాంసాలుకూడా నా కిప్పుడు లేవు.

కాలంతోపాటు మానవుడుకూడా ప్రతినిమిషం – ప్రతిక్షణం మారిపోతూనే వుంటాడు. ఇవాళ ఇలా డాక్టరు వృత్తి చేసుకుంటున్న నేను, సంవత్సరమయాక – సంవత్సరందాకా ఎందుకు ? కొన్ని నెలల్లోనే ఇంకో మనిషిగా – ఇంకోరకంగా మారిపోతానేమో ! ఎవరికి తెలుసు ?

స్కూలూ, కాలేజీ, విశ్వవిద్యాలయం, ధర్మం, ఆచారం, నీతులు ఇవన్నీ 'మాతృవత్–పరదారేషు' –పరాయి ఆడాళ్ళు తల్లుల వంటివారు–అని నేర్పుతూవుంటాయి. పెద్దలు, మహాత్ములు, గురు వులు చెబుతూంటారుకూడా ! ఐనా నేను పరాయి ఆడదాని ప్రేమలో మునిగి కొట్టుకొని పోతున్నాను. పరాయి దేమిటి ? పొరపాటు. 'ఆమె'ని నేను ప్రేమించాను. నన్నామె ప్రేమించింది. మేం ఎన్నో కలలు కన్నాం ! రంగురంగుల లోకాలు మా ఇద్దరిచుట్టూ తిరిగేవి. మా మనసులతోపాటు కళ్లుకూడా మాట్లాడుకునేవి. నవ్వుకునేవి.

మా జీవితాలు స్వర్గమయం చేసుకునేబాటలు ఏర్పరచుకున్నాం. పిడుగుపాటులా ఆమె తలిదండ్రులు ఇంకో సంబంధం ఖాయం చేశారు. ఆమెని బైటికిరాకుండా కట్టడిచేశారు. ఐతే, అంతమాత్రాన ఆవిడ పరాయిదెలా అవుతుంది ?

నా శరీరంలోని ప్రతి అణువునించి ఆవిడ రక్తాన్ని తీసుకుంది. ఇంతెందుకు ? నా అస్థిత్వమంతా ఆమె పుణికి పుచ్చుకుంది. ఆమె పరాయిమనిషి కాదు !


ఆమె చుట్టూ నా మనసు తిరుగుతూండేది. మంచిచెడులు తెలుసు. పరాయి ఆడాళ్ళని తల్లుల్లానే చూస్తాను. నేను డాక్టర్నేకాకుండా రచయితను, కవిని కూడాను !

'ఆమె' నవ్వుతూ నాకళ్ళముందు కనిపించింది. నా కళ్ళల్లో కళ్లు కలిపి నవ్వుతూ చూసింది.

గుండెల్ని పిండీ, పిండిగాచేసి—తనలోకి లాక్కుని వెర్రెక్కించే ఆ మనోహరరూపం –

"డాక్టరుగారూ – !"

తుళ్ళిపడ్డాను. ఆమెకాదు. ఎవరో పిలుస్తున్నారు.




''డాక్టరుగారూ, డాక్టరుగారూ !''

''ఎవరూ - లోపలికిరాండి.''

నేనింకేం రాయను ! నా మనసులోని ఆవేదన ఎప్పుడు తెలియ చేయను ? ఏమో ! జీవితంలో రాయడం పడదేమో ! ఎవరికి తెలుస్తుంది.

వొణికించే చలితో, జ్వరంతో, రెండుకాళ్ళూ దగ్గరికి లాక్కొని ముణగతీసుకుని ఎదురుచూస్తూ కూచున్నాను.

## 2

చీకటిపడింది. అక్కడక్కడ ఆకాశంమీద మెరిసే నక్షత్రాల కాంతి ఎక్కువ ప్రకాశాన్నివ్వలేకపోతున్నది. నా ఒంట్లో ఇప్పుడు బావుంది. జ్వరంలేదు, బాధలేదు. నా ధర్మాన్ని నేను నెరవేర్చుకుంటున్నాను. హాస్పిటల్లో ఎంతసేపు పనిచేసినా నేనిప్పుడు అలిసిపోవడంలేదు.

'శరీరనిర్మాణ శాస్త్రం'మీద విపులంగా రాయబడిన ఓ పుస్తకం తెరిచి చదువుదామని నా కుర్చీలో కూచున్నాను.

ఎవరో వచ్చారని నౌకరు వచ్చి చెప్పాడు.

లోపలికి పంపమన్నాను.

ఆయన రావడంతోనే నమస్కారంచేసి ''బాబూ ! మా యజమానిగారి అబ్బాయికి చాలా ప్రమాదంగావుంది. మిమ్మల్ని వెంటనే తీసుకురమ్మని పంపారండీ'' అన్నాడు.

''ఏమిటి ? ఎప్పట్నించి ?'' అన్నాను.

వివరమంతా చెప్పి కళ్ళనీళ్ళు నింపుకున్నాడు.

ఎవరైతేనేం ? - ఒకరోగి ఆపదలో వున్నాడు. చేతనైనంత మట్టుకు కాపాడడం మానవధర్మం. మందులపెట్టె, స్టెతస్కోపు తీసుకుని బైలుదేరాను. పాపం ! వచ్చిన మనిషి అదుర్దా పడుతున్నాడు.

రేవులోకివచ్చి పడవ ఎక్కాము. నదిలో చిన్న పడవమీద కూచుని వెళ్తున్నాము. ఈ నదిదాటి వెళ్తేనేకాని వాళ్ళవూరు రాదు.

నన్ను నేను మరిచి కళ్ళు మూసుకున్నాను. నదిమీదినించి వచ్చే చల్లనిగాలి, చుట్టూవున్న నిశ్శబ్దమూ నన్నెంతో ఆనందంలో ముంచినయ్. మెల్లి మెల్లిగ ఎక్కణ్నించో 'నా రాణి' వచ్చి నన్ను తన చేతుల్లో కౌగిలించుకున్నట్లు; గట్టిగా అంటిపెట్టుకుని కూచుంది.

ఎక్కడా ఏ విధమైన చప్పుడూలేదు. బ్రహ్మాండమైన పారవశ్యం నన్ను తన్మయుణ్ని చేసింది. పడవ ముందుకు నీటితోపాటు సాగిపోతూనేవుంది. గలగలమని జారే నీటిప్రవాహం రెసగోడు చెబుతూనేవుంది. వీటిమీద నేనంతగా మనసుంచలేదు. 'నా రాణి' నా శరీరానికి మెత్తటి తన శరీరాన్ని ఆనించి కూచుంది.

పూలకంటె మెత్తనైన ఆమె స్పర్శను అనుభవిస్తూ, ఈ లోకాన్ని మరిచిపోయి, శతాబ్దాలు శతాబ్దాలు గడిపినట్టు నేనీ లోకాన్నే మరిచిపోయాను.

ఆ స్పర్శకు పులకిస్తున్న శరీరం, చెంపలమీద తగిలే ఉచ్ఛ్వాస నిశ్వాసాలవేడికి, గంతులువేస్తూ పరుగులెత్తే మనసూ, రక్తాన్ని బైటికిచిమ్మే ప్రాణం, నిటారుగా సాగి పొంగే నరాల ఉధృతం... ఇదంతా ఏమిటో, కొత్త అనుభూతిలో, ఆనందంలో తిప్పుతున్నయ్.

నా హృదయమంతా ఆనందంతో నిండిపోయింది. రీయని రసాస్వాదనంలోని కవిత్వంతో నిండిపోయింది.

''కటిక చీకటిలోన
కారు మొయిలులోన
కళ్ళు మూసుకు నేను
కాంచితిని నీ రూపు
దివ్యతేజముతోడ
దేవతా రావే !
వచ్చి నా హృదయములో
దొచ్చుకొని పోవే !''

గుండెల్ని చీల్చి దూసుకొని, పాట బైటికి వచ్చింది. శరీరమంతా పులకరించింది.

కనబడని చేతుల మెత్తటి కౌగిలిలో బిగుసుకుపోయి, కమ్మగా పలికే వీణలాంటి మధురమైన మాటల్ని వింటున్నాను. ఆమె కని పించకపోయినప్పటికీ–జీవితంలో ప్రతివారూ కోరుకునే ఆనందా న్ననుభవిస్తూ, అతి మెల్లగా చెప్పే ఆ మాటల్ని వింటున్నాను.

"ఎందుకలా నాకోసం వెదుకుతావ్? నే నెక్కడున్నానని అలా చూస్తావ్? బావుంది! నిన్నొదిలి నే నెక్కడికీ వెళ్ళడమేలేదు. నీ వెంటే ఉంటున్నాను. పగలు నీకు కనబడను; పనికిరానుకూడా! నీకు నేను ఉపయోగపడకపోయినా, సూర్యభగవానుడి వెలుతుర్లో ఈ లోకానికీ, సమాజానికీ నేను పనికివస్తాను. ఇలాంటి కటిక చీకటి రాత్రే నేను. కేవలం నీదాన్ని! నిన్ను వొదిలిపెట్టి వుండడం నా చేతకాదు. నువ్వే నా లోకం," అన్నట్లుగా వుంది.

ఏంచెప్పను? ఆ మాటలు నా గుండెల్లోని రక్తాన్ని విపరీతంగా పరువెత్తించాయి.

"ప్రియసఖి ఓ చెలియా!
దయ చూపవ నా సఖియ!
మోజుపడే నీ కోసము
ఈ జీవితమే నాశనమా!
దాగుడుమూతల దోబూచులకు
మూగవోవు నా జీవితము
దరిదాపులు లేవుకదా నిను
జేరుట తెలియదాయె—"

ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు నా శరీరానికి తగుల్తూవున్నయ్. మెత్తని పట్టుకుచ్చులాంటి తలవెంట్రుకలతో నన్ను పూర్తిగా కప్పింది. కమ్మని వాసన నన్నుక్కిరిబిక్కిరిచేస్తూ ఎక్కడికో లాక్కుపోతోంది. అనంతాకాశమధ్యంలో వుండుండి నక్షత్రాలు మిణుకుమిణుకు మంటున్నయ్. గాఢంగా అల్లుకుపోయిన చీకటి పలచబడిపోతోంది.ఎక్కడికో, ఏ స్వర్గలోకంలోకో తేలిపోతున్నాను.

"నన్ను మరచిపోకండి! నే నుండడంచేతనే మీరుండగలుగు తున్నారు. నా ఉనికిలోనే మీ ఉనికి ఇమిడివుంది. నేను మీ చుట్టూ అల్లుకుపోయినందునే మీరు బతగ్గలుగుతున్నారు. మీ అంటట మీరు పగటిపూట ఏనాడన్నా ప్రకాశించగలిగారా? నా హృదయంలోనే మీ కాంతిరేఖల వెలుగు తళుక్తళుక్మంటూ వుంటుంది సుమా!" అని దిగజారిపోతున్న చీకటి చెబుతున్నట్లుగా వుంది.

చక్రాల్ని మోతపెట్టిస్తూ వెలుతురు రథం వచ్చేస్తూ వుంది.

'ఆమె' ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఎక్కువవుతున్నయ్: నా శరీరం చుట్టూ బిగించిన ఆ కౌగిలిలోని పటుత్వం మెల్లిగా తగ్గిపోతూ వుంది. జారిపోయే పట్టుకుచ్చుల్లాంటి తన నల్లని కేశరాశిని ముడివేసుకుని వెళ్ళిపోవాలనే కోరికతో వున్నట్టుంది.

లోకంమీదకు పరువెత్తుకుంటూవస్తున్న ఈ వెల్తురులో నువ్వెక్కడ దాక్కుంటావు? అపురూపమైన ఈ సౌందర్యాన్ని ఎక్కడదాస్తావు? ఈ నునుచెక్కిళ్ళు; ఈ సుందరస్నిగ్ధ మధుర ముఖాకృతి...

ఆమె శరీరంలోంచి నా శరీరంలోకి పాకే కౌగిలిలోని వేడి, మెల్లి మెల్లిగ తగ్గిపోతోంది.

"ఇంకో క్షణంసేపు వుండవా?"

ఎక్కడుంది? నా పిచ్చిగాని ఆమె వెళ్ళిపోయింది—వెళ్ళి పోయింది. నా జీవితాన్ని ఆనందమయంవేపు లాక్కుపోతుందను కున్న నా రాణి వెళ్ళిపోయింది.

"బాబుగారూ—బాబుగారూ!"

ఆ పిలుపుకు కళ్ళుతెరిచాను. పడవ నడిపేవాడు నా మొహంలోకి చూస్తున్నాడు.

"మనం దిగవలసినచోటు వచ్చింది. మెల్లిగా దిగండి, బాబు గారూ!" మళ్ళీ వాడు అన్నాడు.

ఇంతవరకూ 'అమె'తో ఉక్కిరి బిక్కిరయాను. అమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, ఆ కౌగిలిలోని వెచ్చదనం అన్నీ అనుభవించాను. ఒకరిలో ఒకరం లీనమై ఏమేమో మాటాడుకున్నాం.

మరి—మరి—అదంతా కలా! భ్రమేనా?

యథార్థజీవితంలోని మధురాన్నంతా నా కళ్ళముందు, నా నోటి ముందు పెట్టి, నన్నెక్కడికో వూహించలేని లోకాల్లోకి లాక్కు పోయి తన్మయుణ్ణిచేసింది. అదంతా వట్టిదేనా?

పడవమనిషి పిలిచేంతవరకూ నేనీ లోకంలోకి రాలేకపోయాను. మరి—అది వట్టిదా? ఎలా వట్టిది?

ఆ ఆనందంలో, ఆ అనుభవంలో ఈ పడవ, ఈ లోకం ఇవేమీ నా చుట్టూలేవు. ఇవన్నీ వట్టివైపోయాయి. ఇవి లేనేలేవు. మరి—మరి—అప్పుడు ఇది వట్టిదా?

నాకంతా అయోమయంగా వుంది?

ఏది వట్టిది?—అదా—ఇదా?

అది వట్టిదైతే నేను ఈ కళ్ళతోనే చూశాను. ఈ శరీరంతోనే అనుభవించాను. ఆనందాన్ని ఈ దేహంతోనే జీర్ణించుకున్నాను కదా!

ఏమిటో అంతా అయోమయంగా వుంది.

ఏది భ్రమ–ఏది నిజం? ఏది సత్యం, ఏ దసత్యం?

"బాబుగారూ—బాబుగారూ, ఏదో శవం పడవకింద తగులు కున్నట్లుంది. మీరు దిగాలి," అన్నాడు మళ్ళీ.

కళ్ళు నులుముకుంటూ లేచి కిందికి దిగి చూసేప్పటికి, ఆడమనిషి శవం పడవకు తగులుకునివుంది. వెంట్రుకలు నీళ్ళమీద తేలి ఈదుతూవున్నయ్. పెదాలమీద, బుగ్గలమీద మాంసంలేదు. చేపలు ఎప్పుడో తినివేశాయ్. పండ్లికిలిస్తూ భయంకరంగా నవ్వుతున్నట్లు కనిపిస్తూవుంది.

ఎవరినైతే చూడాలని నన్నిక్కడకు తీసుకునివచ్చారో, ఆ రోగి తాలూకు మనుషులు లైట్లుపట్టుకుని వొడ్డున నిలుచునివున్నారు. నేను దిగీ దిగడంతోనే రోగితండ్రి నయనబాబు వచ్చి, నా రెండుచేతులూ పట్టుకుని, "డాక్టరుగారూ, మీకు ఈ రాత్రి చాలా శ్రమ కలిగించాను. మన్నించండి. కొంతదూరం నడిచివెళ్లాలి. తమకోసం సాయంకాలం నించీ ఎదురుచూస్తున్నాం," అన్నాడు.

నేనేమీ మాటాడకుండా ఆయనగారితోపాటు వారింటికి వెళ్ళి కూచున్నాక, "ఎప్పట్నించండి ఈ జబ్బు?" అని అడిగాను.

"ఎనిమిది రోజులయిందండి."

"ఇంతకుముందు ఏ మందు వాడారు?"

"ఎలోపతి వైద్యంమీద పెద్దగా నాకు నమ్మకంలేదు. అందువల్ల హోమియోపతి మందు వాడుతున్నాం. ఎందువల్లో ఏమో ఈమధ్య రోగం ఎక్కువయింది. మాకేమీ పాలుపోలేదు. భయంవేసింది. మీకోసం కబురుచేశాము."

"సరే," అని రోగి గదిలోకివెళ్ళి పరీక్షించాను. 'డబుల్ నిమోనియా' అని తేలింది. ఆ రోగి పరిస్థితికూడా ఏమీ బావుండలేదు. ఈ రాత్రి గడవడమే కష్టంగా వుండేట్లు కనిపించింది. రోగికి స్పృహకూడాలేదు. ఆ స్థితిలో వుండికూడా కలవరిస్తున్నాడు. "అదిగో కోస్తున్నారు. నువు చూడ్డంలేదూ?—బ్బ! ఎంతరక్తం! నన్నిక్కణ్నించి తీసుకువెళ్ళండి. నేనిది చూడలేను. అదిగో ఇంకొకతల నరికారు! అరె—అలా చూస్తారేం? పోలీస్ స్టేషనుకు కబురు చేయండి! పద...పద...ఏమిటి అలా నిలబడ్డావ్?"

ఇలాంటి మాటలు మాట్లాడుతున్నాడు. ఆ కలవరింతలు చాలా తమాషాగా వున్నయ్.

ఆ రోగి తండ్రిని బైట పిలిచి యథార్థం చెప్పాను. ఆయన చెప్పిందంతా విని "డాక్టరుగారూ, ఈ రాత్రికి మీ రిక్కడే వుండాలండి. మీరు వెళ్ళకండి. మీ కెంత ఫీజు కావాలో అంత ఇస్తాను. మీరు మాత్రం ఇక్కడే వుండాలి" అన్నాడు.

"నే నిక్కడున్నా ప్రయోజనం లేదండి."

"ప్రయోజనం వున్నా లేకపోయినా—మాకు తృప్తిగా వుంటుంది భగవంతుడి దయలేనప్పుడు మీరు మాత్రం ఏంచేస్తారు? మీరుంటే బతుకుతాడనేనమ్మకముంది. మా నమ్మకాన్ని వృథా కానివ్వకండి."

ఇలా ఎన్నెన్నో చెప్పారు. ఎన్ని చెప్పినా ఆయన నా మాటల్ని వినేలేదు. విధిలేక అక్కడ వుండవలసి వచ్చింది. "సరే, మీ రొకపని చేయాలి. రోగిని ఒంటరిగా వుండనీకుండా, ఈ రాత్రంతా మేలుకుని ఎవరన్నా వుండాలి. ఒకరు మేలుకుని వుండలేకపోతే, మీరంతా వొంతులు వేసుకుని ఒకరితర్వాత మరొకరు రోగిదగ్గర మేలుకుని కూర్చోవాలి. అప్పుడప్పుడు నేను కూడా వచ్చి చూస్తుంటాను. మీ ఇంట్లో ఎంతమం దున్నారు?" అని అడిగాను.



"నేనూ, మహేంద్రుడూ, మా కోడలూ...నా భార్యా. అయితే మరి, రోగిదగ్గర కోడల్ని వుంచుదామంటారా? నా భార్యకూడా రోగంతో మంచంలో వుంది. భరించలేని తలనొప్పి దాన్ని పట్టుకుంది. అప్పుడప్పుడు తమరు అటువేపుకూడా ఒక కన్నుంచాలి. దాని దగ్గరకూడా ఒక మనిషుండడం మంచిదనుకుంటాను. కష్టాలనేవి వస్తే ఇలా ఒకదాని తరవాత ఇంకోటి వస్తూనే వుంటాయి."

ఇంటి యజమాని చెప్పింతర్వాత ఎలా వూరుకోను? ఆయన భార్యనికూడా చూశాను. పదహారు పదిహేడు సంవత్సరాల వయసుంటుంది. ఆయనగారికి మూడో భార్యట! డబ్బుగల కుటుంబాల్లో మూడో భార్యకు ఏ విధమైన సౌకర్యాలు జరుగుతుంటాయో, ఆ విధంగానే ఆవిడకూ జరుగుతూవుంది. 'ఆస్పిరిన్' మాత్ర ఒకటిచ్చి, వేడినీళ్ళతో వేసుకోమనీ ఆ తర్వాత మెదలకుండా నిద్రపోమనీ హెచ్చరిక చేసి, ఆ ఇంటి యజమానిగారితో, "ఈమెగారు చాలా భయపడుతూ వుంది. మీరు ఈమె దగ్గరే ఉండండి! ఏదన్నా అవసరంవస్తే నేను మిమ్మల్ని పిలుస్తాను." అని అక్కణ్నించి వచ్చి, ఆ కుర్రాడికి కావలసిన ఏర్పాటులన్నీ చేశాను.

చాలాసేపు ఆలోచించిన తర్వాత ఆ కుర్రాడికి ఒక ఇంజక్షన్ ఇచ్చాను. ఒకామె రోగి తలవద్ద కూచుని చన్నీటి గుడను నొసలు మీద అద్దుతూవుంది. ఆవిడ రోగి భార్యేమో! మహేంద్రుడు—అంటే, రోగి మేనమామగారు—ఆ మంచందగ్గరే నిలుచుని వున్నాడు.

ఇంజక్షన్ ఇచ్చాక అతను నాతో, "రండి డాక్టరుగారూ!

బైట వరండాలో కూచుని ఏదయినా తిని, కొంచెం 'టీ' తాగుదాం! మీరు 'టీ' తాగుతారు కదూ?" అని అడిగాడు.

"ఆ..."

మే మిద్దరం బైట వరండాలోకి వచ్చి కూచుని 'టీ' తాగుతున్నాం. లోపల్నించి రోగి పలవరింతలు మాకు వినబడుతూనే వున్నయ్.

"అదిగో...అదిగో...ఓ...హో...! బొటయాను. నరేంద్రుడికేం పిచ్చోగాని, సరిగా ఆడనే ఆడటంలేదు. చూడరోయ్! ఒక్క బీడీ ఇవ్వు!" – ఇలానే ఏమేమిటో అంటున్నాడు.

పాపం ఇదీ ఆ రోగి ధోరణి!

నా పక్కనే కూచున్న మహేంద్రుడు, "డాక్టరుగారూ! వీళ్లవొట్టి పరమ లోభులండి. నే నిక్కడికి రానట్లయితే మిమ్మల్ని పిలిపించేవారే కారు," అన్నాడు.

నేను నవ్వుతూ, "నేను వచ్చినా ఏమవుతుంది? అతడు బతుకుతాడనే ఆశలేదు. భగవంతుడి దయతప్ప మానవుడు చేయగలిగిందిలేదు," అన్నాను.

నా మాటలకి ఆయనగారేమీ చలించలేదు. "ఐనా – ఇందులో మిమ్మల్ని నిందించవలసిన పనేముందండి? మొదట్నించీ మీ దగ్గర మందు తీసుకుంటే బాగుండేది. ఏం చేస్తాం? వీళ్లొట్టి పరమలోభి ముండాకొడుకులండీ, వీళ్ళ సంగతి మీకు తెలీదు. డాక్టరుగారూ! నేనొక నల్లమందు పిచ్చోణ్నండి! కుర్రాడికి జబ్బుగా వుందని విని పరుగెత్తుకొచ్చాను. డాక్టరుగారూ మీరు నమ్మరుకానీ, వచ్చినప్పట్నించీ పాలచుక్కనేది నోట్లో పోసుకోలేదు. వట్టి దరిద్రపుగొట్టు మనుషులండీ, ఏం మనుషులో ఏమో!—" అన్నాడు.

సంభాషణ మార్చాలనే ఉద్దేశంతో, "ఈ కుర్రవాడు ఏం చేస్తుంటాడు?" అని అడిగాను.

"చేసేది ఏమీ లేదండి. అయినా చేయాల్సినంత అవసరంకూడా లేదు. బి.ఏ. తప్పి వివాహం చేసుకున్నాడు ఆరుమాసాలవుతుంది. వాడికి భయమేమీ లేదండి. ఆ తండ్రికి ఒక్కగాను ఒక్క కొడుకు. ఇంట్లో చెప్పేందుకు వీల్లేనంత డబ్బు. దానికితోడు వ్యాపారంకూడా వుంది. పెద్ద ఇల్లు, భూమీపుట్రా ఉన్నాయ్. అటువంటప్పుడు ఏదో పని చేయవలసిన అవసరం ఏముంది? ఆ తండ్రికూడా అటువంటివాడే! గబగబా పెళ్ళిళ్లు చేసుకున్నాడు. మొదటి భార్య రోగంతో తీసుకుని తీసుకుని, మందూమాకూ లేకుండా చనిపోయింది. రెండో పెళ్లాం పాము కరిస్తే చనిపోయింది. మూడోదాన్ని చేసుకుని ఇంట్లోకి తెచ్చుకున్నాడు. ఆవిడ ఏ విధంగా వుందో చూశారు కదా!" అని కొంచెం సేపాగి "నేను చెబుతున్నాను కదండి, వీళ్లు వట్టి పరమ లోభులండి. నేను నల్లమందు తింటానని అందరికీ తెలుసు. నా కోసం ఒక్క చటాకు పాలుకూడా తీసుకు వచ్చి ఇవ్వాలనే జ్ఞానంలేని మూర్ఖులు! వీళ్ళతో ఏమని చెప్పుకోవాలి?"

తననుతాను పొగుడుకోవడం, ఇతర్లని గురించి హీనంగా చెప్పడం నాకు బాధ కలిగించింది. వాళ్ళు ఒకవేళ లోభులైనా – ఇతర్ల ముందు చెప్పడంలో వచ్చే కీర్తి ప్రతిష్ఠలేమిటో నాకు అర్థం కాలేదు. ఆ ధోరణి మారుద్దామనే ఉద్దేశంతో, "మీ రిక్కడే ఉండండి. లోపలికెళ్ళి ఆ రోగిని ఒకసారి చూస్తాను," అన్నాను. చేతిగడియారం ఒంటిన్నర చూపిస్తోంది.

రోగిదగ్గరకు వెళ్ళి చూసేప్పటికి నా గుండెల్ని ఎవరో పొడిచినట్లయింది. నా కళ్ళను చీల్చినట్లు – చింపుకుని చూశాను. ఆ నిర్భాగ్యుడు ఈ లోకంలోని చివరిగాలిని పీలుస్తున్నట్లున్నాడు. ఇక్కడి మమతల్ని, మనుషుల్ని వదిలి పెట్టలేక ఏడుస్తూ, అలిసిపోయి మెల్లి మెల్లిగా – హీనంగా, వెక్కిళ్ళు పెడుతున్నాడు. అతడిభార్య చేతిలోని విసనకర్రతో, విసిరివిసిరి అలిసిపోయిన మొహంతో అలానే నిద్రపోతూవుంది. ఆవిడ మొహంమీద విచారచిహ్నాలు స్పష్టంగా కనిపిస్తూనే వున్నయ్. ఆమె నొసటిమధ్య సౌభాగ్య చిహ్నమైన ఎర్రని కుంకుమబొట్టు అగ్నివిస్ఫులింగంలా జాజ్వల్యమానంగా వెలుగుతూ వుంది.

చూశాను. అలానే కొంచెంసేపు చూశాను. సహజంగా స్త్రీకి వుండే మమతని ప్రేమనికూడా తొక్కిపెట్టి, అలిసిపోయిన శరీరాన్ని నిధి నిద్రమత్తులోకి లాక్కుపోయింది. ఈ మనుషులనించి, బంధువులనించి, తను ఎంతో అనురాగంగా చూసుకునేవారినించి, మమతలనించి, విడిపోలేక – ఇప్పటివరకూ చూపించిన అనురాగానుభూతులు మరచిపోలేక, వెక్కిళ్ళుపడుతూ ఆ ప్రాణం కొట్టుకులాడడం...నన్ను చలింపచేసింది.

నే నామెను లేపలేదు. నా మందులపెట్టె తెరిచి ఇంకో ఇంజక్షన్ తయారుచేసి రోగివద్దకువెళ్లి చేయి పట్టుకున్నాను. ఇంకేముంది...? అంతా ఐపోయింది...

ఖైదీలా జీవిచుట్టూ అల్లుకోబడి, ఇప్పటిదాకా బంధించబడి వుంచిన ఈ మమతలు–మనుషులు, ఏవికూడా ఆఖరిక్షణంలో ఆ జీవిని ఆకట్టి వుంచలేకపోయినయ్.

బైటికివచ్చి మహేంద్రుని గదిలోకి తీసుకువెళ్ళాను.

ఎందుకూ పనికిరాని కట్టెలా పడివున్న ఆ శవాన్ని చూసి, మహేంద్రుడు, "పాపం! అన్నిటినీ వొదులుకుని వెళ్ళిపోయాడు కుర్రాడు. ఆ ముసలి ముండాకొడుకు ఇంకా అలానే బతికున్నాడు! వాడికి కొడుకు బతకాలని ఎందుకుంటుంది? వాడు, వాడి భార్య... రామరామ! ఈ మూల చెంబుమీద మూత పెట్టి వుంచారేమిటో –?" అన్నాడు.

"పాలనుకుంటాను."

వెళ్ళి మూతతీసి చూసి "ఔనండి; పాలే! ఎంగిలి చేశాడో ఏమో?" అన్నాడు.

"తాగుండడని నా నమ్మకం."

"వీటిని అనవసరంగా పారపోయడమెందుకు ?'' అని ఆ చెంబుతీసుకుని మహేంద్రుడు గడగడతాగాడు.

పాపం ఆ అమ్మాయి మా మాటలకు మేలుకుని భయంతోనూ, సిగ్గుతోనూ చేతిలోని విసనకర్రతో విసరడం మొదలుపెట్టింది. ఆ గాలి ఎవరికి తగులుతుందో ఆ అభాగ్యురాలి కేం తెలుసు ?

మహేంద్రుడు అందరికీ చెప్పాడు. ఇల్లంతా ఏడుపులతో మునిగిపోయింది. నేను మెల్లిగా బైటికివచ్చి వరండాలో కూచున్నాను. మేనమామగారువచ్చి నా ఫీజు ఇచ్చాడు. ఆ డబ్బు తీసుకున్నాను.

''ఒకసారి వాటిని మోగించి చూసుకోండి. అందులో సత్తువి కాని, పూటావికాని వుండొచ్చు. లోభిముండాకొడుకు ఏమైనా చేస్తాడు,'' అని మళ్లీ అన్నాడు.

ఆ పడవమీదే నేను ఇంటికి తిరుగుమొహం పట్టాను. ఆకాశంలో తూర్పుదిక్కునించి వెలుతురు రేఖలు ఎర్రగా లోకంమీదికి వస్తున్నయ్. చీకటి మెల్లిమెల్లిగా జారిపోతూవుంది. నదిమాత్రం అలానే ప్రవహిస్తూవుంది.

ప్రయాణం ముగిసింది. పడవ వొడ్డుకుచేరింది. నేను కిందికి దిగానోలేదో, ఒకతను వినయంగా నా ముందుకువచ్చి నిలుచుని, ''మీకోసం నిన్నట్నించీ వెతుకుతున్నానండీ,'' అన్నాడు.

అత నెవరో, ఎక్కడ చూసానో గుర్తుకు రాలేదు. ''మీ రిక్కడ ఎక్కడుంటారేం ? మిమ్మల్నిచూసిన జ్ఞాపకం రావడంలేదు.'' అన్నాను,

"మాది ఈవూరు కాదులెండి. నాలుగైదు రోజులు షికారుగా తిరిగి వద్దామని ఇటువేపు వచ్చాను.''

పరీక్షగా అతణ్ణి చూశాను. నలభైఅయిదు సంవత్సరాల వయసుంటుంది. మనిషి అదోరకంగా కనిపించాడు. ''అయితే మంచిదే. ఇక్కడున్న విశేషాలన్నీ చూడండి,'' అని కొంచెం సేపు వూరుకుని, ''నాతో మీకేమన్నా పనుందా యేం ?'' అన్నాను.

''తమరొకసారి మా యింటికి రావాలి. కొన్ని రోజులుగా మా బావమరదికి జ్వరం వస్తూందండి. ఇంట్లో ఇంకెవరూ లేరు. వస్తారు కదూ ?''

''ఎక్కడుంటున్నారు ?''

''మే మిప్పుడు ఎర్రకోటలో వుంటున్నాం.''

''ఇంటికివెళ్ళి స్నానంచేసి వస్తాను. మీరు వెళ్ళండి.'' అని ఆయన్ని పంపి కాలకృత్యాలు తీర్చుకుని ఎర్రకోటకు వెళ్లాను. నన్నుచూసి ప్రాణకృష్ణబాబు ఎదురుగా వచ్చాడు. ఆయన్ని తీసుకుని లోపలికివెళ్ళి రోగిని పరీక్షించి, మందుచీటి రాసిద్దామని కూచుని రాస్తూ, మధ్యలో తలెత్తి చూశాను. ప్రాణకృష్ణబాబు ఎదురుగా వున్న డాబామీదికి తన చూపుల్ని కేంద్రీకరించి చూస్తున్నాడు. తల వంచుకొనే నేనూ డాబావేపు చూశాను. అక్కడొక అమ్మాయి గుడ్డలు ఆరవేసుకుంటూ నిర్వికారంగా అటూఇటూ చూసి మొహంతిప్పుకుంది.

వెర్రివాడిలా ప్రాణకృష్ణబాబు ఆమెవేపే చూస్తూ నిలుచుండిపోయాడు. మంచంలోవున్న బావమరదికూడా ఆయన వాలకాన్ని చూసి, అంత జ్వరంలోనూ మెల్లిగా నవ్వాడు.

అప్పుడే మేలుకున్నట్లు ప్రాణకృష్ణబాబు ''ఓహో...!'' అని అన్నాడు.

''ఏమిటండీ !'' అని ఆశ్చర్యాన్ని సూచిస్తూ అడిగాను.

''ఏమీ లేదండి...ఐనా మీవద్ద దాయడం మంచిదికాదు. బైటికి రాండి చెబుతాను.''

ఆయనతోపాటు బైటికివచ్చాను.

''చూడండి. ఏమేమో అనుకుంటాం కాని, వాటికి అనేకరకాల ఆటంకాలు తెలీకుండానే వస్తుంటాయండి. ఏం చేస్తాం ? ఓర్చుకోక తప్పదు. ప్రతిదీ మానవుడికి ఒక సమస్యగా మారిపోతూందండి. ఇంతకీ నేను చెప్పేదేమంటే – ఈ ఇంటి కెదురుగావున్న డాబామీదకు ఒకమ్మాయి వచ్చింది; చూశారుకదూ ?'' అన్నాడు ఆయన.

''ఆఁ, చూశాను.''

ఆయన నా చెవిలో మెల్లిగా, ''అది నా ప్రేమలోపడి కొట్టుకుంటూ వుందండి,'' అన్నాడు.

బైటికి పెద్దమనిషిలా కనిపించే చాలామంది మానవులు తమ గుండెల్నిండా ఈ రకమైన ఆలోచనలు నింపుకుంటూ తిరగడం లోకానికి కొత్తకాదు. నేనింకేం చెప్పను ?

మమతలు మనుషుల్ని ఎంత వెర్రివాళ్ళనుగా తయారుచేస్తున్నాయో నా ముందు నిలుచున్న ఈ పెద్దమనిషే చాలు !

''ఏమిటాలోచిస్తున్నారు ?" అన్నాడు మళ్లీ.

"అయితే ఇంకేం – ?'' అన్నాను. ఏదోఒకటి మాట్లాడకపోతే ఆయనకి తృప్తి కలిగేట్లు లేదు.

"మా కిద్దరికీ వీలుకలగటం లేదండి –''

"ఆమె మీ ప్రేమలోపడి కొట్టుకుంటూందని మీ కెలా తెలుసు ?''

''బావుంది ! అంతమాత్రం తెలీదంటారా ? నేను ఈ గదిలోకి రావడమే ఆలస్యం, ఆమె డాబామీదికి పరుగెత్తుకుని వస్తుంది. నన్ను చూడడంతోనే సిగ్గుతో మొహాన్ని ఎర్రగా చేసుకుంటుంది. ఇది ప్రేమకాకపోతే ఇంకేమిటంటారు ?"

మనుషులు తమ కోరికలకి రూపాల్ని ఏవిధంగా చిత్రించుకుంటారో ఆయన బైటపెట్టాడు.

ఆ మాటలకి నేనేమని సమాధానం చెప్పను ? బలవంతాన నవ్వును ఆపుకున్నాను. ఆ సమయంలోనే మా దగ్గరికి నల్లటి మనిషొకాయన వచ్చాడు. ఆయన్ను చూస్తూనే కృష్ణబాబు సంతోషంతో "రాండి, రాండి ! సనాతనబాబుగారూ, రాండి; డాక్టరుగారు వచ్చారు చూడండి. మీరు నమ్ముతారో నమ్మరో కాని, ఈ సనాతనబాబుగారే నన్ను

మీ దగ్గరికి పంపించారు. మీ కిద్దరికీ ఇంతకుముందు పరిచయముం దనుకుంటాను," అన్నాడు.

నే నాయన్ని అసలు చూడనేలేదు. ఆయన ఎవరో కూడా నాకు తెలీదు. ఐనా "అవునవును" అంటూ సనాతనబాబుకు నమస్కరించాను.

"వీరి బావమరదికి ఇప్పుడెలా వుందండి, డాక్టరుగారూ ? అది ఏరకమైన జబ్బు ? ఆ జబ్బుకు పేరేమిటి ?'' అని సనాతనబాబు అడిగాడు.

నిజానికి అది ఏరకమైన జ్వరమో నా కిప్పటిదాకా తెలీనేలేదు. కొంచెం సేపు ఆలోచించి, షుమారుగా మలేరియా జ్వరానికి మందు రాసిచ్చాను. మందిచ్చినందుకు నాకూ, తిన్నందుకు రోగికీ అదృష్టం బావున్నట్లయితే, ఈ మందుతోనే లేచి తిరగ్గలుగుతాడు.

ఐనా ఆ రోగి కుటుంబసభ్యులకి నిజం చెప్పలేకపోయాను... గంద్రగోళంగా తెలీకండావున్న రోగం విషయంలో తెలిసీ తెలీని విషయాలు చెప్పడంలో గౌరవమనేది వుండదు. కొంచెం సేపు దీర్ఘంగా ఆలోచించి "టైఫాయిడ్" లక్షణాలు కనిపిస్తున్నయ్. ప్రస్తుతానికి 'క్వినైను' ఇచ్చాను. రెండు మూడురోజులు గడవందే ఏమీ చెప్పేందుకు వీల్లేదు," అన్నాను.

సనాతనబాబు పూర్వకాలపుమనిషి ! ఒకవిధంగా వాదిలేరకం కాదు. "అయితే నిజంగా మీరు రోగనిర్ధారణచేయలేరా ఏమిటి ?" అని అడిగాడు.

"ఒక్కరోజు కూడా గడవలేదు; ఏ జబ్బో ఏమిటో ఎలా తెలుస్తుందండీ. అంతగా మీరు తెలుసుకోవాలనుకుంటే రక్తాన్ని పరీక్షిస్తే చెప్పొచ్చు."

"ఇది పరీక్షించాలి, అది పరీక్షించాలని అనడం చాలామంది కిప్పుడు ఫాషన్ అయిపోయిందిలెండి. ఇప్పుడిలా అనడం సాగించారు కాని, మా కాలంలోని డాక్టర్లిలా అనేవాళ్లుకారు. మా హేమంత డాక్టరుగారు చేయి పట్టుకుంటేచాలు—'' తన చిన్నప్పటి విషయాల్ని రకరకాలుగా మా ముందు ఉపన్యాసధోరణిలో వుంచాడు.

ఆ ఉపన్యాసంలో హేమంతబాబు నాడి చూసి కడుపులో కురుపు లున్న సంగతి కూడా చెప్పేవాడనీ, డాక్టర్ రమేష్ మొహంచూసి జ్వరమున్నదీ లేనిదీ చెప్పేవాడని, కవిరత్నవిశ్వంబర్‌రాయ్... కవిరాజు హరికిశోర్...ఆయుర్వేదాచార్య ముకుందనాథ్...భిష గ్రత్న దీనదయాల్ వందోపాధ్యాయ్...వీళ్ళంతా రోగుల్ని ముట్టుకోకండానే చూసి వైద్యంచేయడంలో అద్వితీయులనీ, మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారనీ, ఎంతో గొప్పవారని చాలా చాలా చెప్పాడు.

ఆ ఉపన్యాసమంతా అయింతర్వాత మెల్లిగా నవ్వుతూ, ''మీరు చెప్పింది ఎలా కాదంటాం ? ఆనాడున్న చదువులు ఈనాడులేవు. నిజంగా వాళ్ళకి మేము సమానులంకాము. అంత చదువు మేం చదువుకోలేదు," అన్నాను.

నా మాటలకి 'సనాతనబాబు' అని బిరుదు సంపాదించుకున్న 'ప్రసన్నబాబు' సంతోషించి "మీ రన్నట్లు ఆ కాలమేవేరు. మా చిన్నతనంలో ఎంతో తిండి తినేవాళ్ళం ; కడుపునిండా తిన్నతరువాత కూడా నేను రెండుశేర్ల రసగుల్లాలు, వాలుగైదు మామిడిపండ్లూ తినేవాణ్ణి !—అంతదూరం ఎందుకు ?—మీ రెవరైనా మేకపోతు నొకదాన్ని వండించుకొని తినగలరా ?" అన్నాడు.

"లేదు. అటువంటి సామర్థ్యం నాలోలేదు."

"అటువంటప్పుడు......"

అటువంటప్పుడు అనే ఈ మాటకి నే నేమని జవాబుచెప్పనా అని ఆలోచిస్తుండగా, సనాతనబాబు తన చొక్కా విప్పి, పిడికిలి బిగపట్టి చేయి పైకెత్తి చూపుతూ "నావేపు చూడండి'' అన్నాడు.

అతనివేపు చూశాను. ఆ ఎదుర్రొమ్ము, చేతుల కండరాలు బలిసి, మెలితిరిగున్నయ్. దాదాపు ఆయనకి అరవై సంవత్సరాల వయ సుంటుంది. ఇంతవయసులో కూడా ఆ శరీరం అంత బలంతో, కండలు తిరిగుండడం నిజంగా ఆలోచించవలసిన విషయమే !

"కొంచెం నా నాడీ పరీక్షచేస్తారా ?" అని అడిగారు.

ఆయన నాడిచూసాను. రక్తపుపోటు వున్నట్లుంది. దాయకండా ఆ విషయం చెప్పాను. ఆయన నవ్వి, ''రక్తపుపోటని చెప్పడం ఈనాడు డాక్టర్లకి చాలా తేలికైపోయిందండీ. ఏం తెలిసినా తెలియక పోయినా ఆ మాటని ఒక ఫాషన్‌లాగా పదే పదే చెబుతారు" అన్నాడు.

నేనేమీ మాట్లాడలేకపోయాను. ప్రాణకృష్ణబాబు ఆయన్ను కొంచెం దూరంగా ఒకమూలకి తీసుకునివెళ్ళి ఏదో చెప్పాడు. ఆ మాటల అర్థమేమిటోగాని సనాతనబాబుకూడా ఆ డాబావేపుచూసి, మీసాలచాటున నవ్వుకుని, "అదా సంగతి ? సరే ఈ కాలపు ఆడపిల్లలకి చేతకాని పనేముందండి," అన్నాడు.

వయసు పరుగెత్తుకుంటూ జారిపోతున్న ప్రాణకృష్ణబాబు మాత్రం పిచ్చిమనిషా ఏమిటి ?

ఫీజు తీసుకుని ఇంటికి వచ్చేశాను.

ఆడదానిమీద మగాడు పెట్టుకునే ఈ మమతలు చివరికి చూస్తూ చూస్తూనే అమాంతం గోతిల్లోకి నెట్టి వూరుకుంటాయి ! తెలిసున్న పెద్దపెద్దవాళ్లుకూడా – ఈ మమతల్లో చిక్కుకుపోతూనే వుంటారు. ఎంతగా ఆలోచించినా మమతలకీ, మనుషులకీ వున్న అవినాభావ సంబంధంలోని ఆకర్షణ అర్థం చేసుకోవడం శక్తికిమించిన పనైపోయింది.

మానవుల పుట్టుక వెంటే – మమతలుకూడా అంటిపెట్టుకునే వస్తాయి. లేనట్లయితే దేశంలో ఇంత దౌర్భాగ్యం, మోసం, కుత్సితం వుండేవికావు. మమతలు – మనుషుల్ని తమ చేతుల్లో

పెట్టుకుని వాటి ఇష్టప్రకారంగా లోభత్వాన్ని రుద్ది, కింద మీదు చేసేశక్తిని తేలిగ్గా సంపాదించాయి. మమతల్నించి మానవుడు బైటపడందే ఆ జన్మకి నిష్కృతి అనేది రాదు.

రాత్రి చాలా పొద్దు పోయిందనుకుంటాను. అంతా నిశ్శబ్దంగా వుంది. రోడ్డుమీదకూడా అలికిడి వున్నట్లులేదు. గోడకున్న గడియారం ఆగిపోయింది. ఇప్పుడు టైమెంత అయిందో!

"డాక్టరుగారూ ?"

తొట్రుపడుతూ బైటికివచ్చేప్పటికి చేతిలోలైటు తీసుకొని గుమ్మం ముందు ఒకమనిషి నిలుచుని వుండడం కనిపించింది.

"ఏమిటోయ్ – ?"

"బాబూ, శ్రమనుకోకండా తమరు దయవుంచి సనాతనబాబుగారింటికి ఒకసారి రావాలి, బాబూ !"

"ఎందుకేమిటి ?"

"దొడ్లోకి వెళ్ళివచ్చి, ఏదో పనిచేసుకుంటూ తెలివిలేకండా పడిపోయారు బాబూ !"

"ఎవరు – ?"

"సనాతనబాబుగారండి."

ఆలస్యంచేయకండా వెంటనే ఆయన ఇంటికివెళ్ళాను. ఆపాదమస్తకం దుప్పటి కప్పుకుని సనాతనబాబు పడుకుని వున్నారు. భార్య తలదగ్గర కూచుని విచారంగా విసనకర్రతో విసురుతూవుంది.

నేను లోపలికి అడుగుపెట్టడంతోనే అందరూ లేచారు.

"సనాతనబాబూ, ఓ సనాతనబాబూ !" అని పిలిచాను.

ఆయన మాట్లాడలేదు.

"సనాతనబాబూ, కొంచెం మీచేయి ఇలా చాపండి."

నా మాటలకి ఆయన జవాబు చెప్పలేదు.

ఆయన కప్పుకున్న దుప్పటి లాగాను. సనాతనబాబు చనిపోయి వున్నాడు.

అయన శరీరంలోని ప్రతి అవయవం బాగానేవుంది. కండరాలు మెరుస్తూనే వున్నయ్. ఆయన మొహంలో కళ ఏమాత్రంకూడా తగ్గనేలేదు. ఆ దేహంలో కేవలం ప్రాణంమాత్రం లేదు. రక్తపు పోటు అకస్మాత్తుగా ఎక్కువైపోయి, పక్షవాతంవల్ల చనిపోయి వుండొచ్చు!

విచారంతో ఒంటరిగా తిరిగివస్తున్నాను. ఆ దగ్గర్లోవున్న చీకటి సందులోంచి "డాక్టరుగారూ, డాక్టరుగారూ! ఇదేమిటి? ఇలా వచ్చారేమిటి ?" అని పిలవడం వినిపించింది.

"ఎవరూ ?"

ఆ సందులోంచి ప్రాణకృష్ణబాబు రావడం చూశాను. నా దగ్గరికి వచ్చి, "మీ చేతిలోని టార్చీని కొంచెం ఇస్తారా ?" అని అడిగాడు.

"ఎందుకేమిటి ?"



"ఇవాళ చీకటిపడేముందు ఆ అమ్మాయి ఒక కాగితాన్ని వుండగా చుట్టి పక్కసందులో పడేసింది. అదొకవేళ ప్రేమలేఖ ఏమో !"

ఆ సందు ఆ అమ్మాయి మేడపక్కనేవుంది. నాకూ కుతూహలం కలిగి టార్చీతీసుకుని ఆ సందులోకి వెళ్లాను. అది మహాఇరుకు సందు! ప్రపంచంలోని చెత్తాచెదారమూ, కుళ్ళుకంపు యావత్తు అక్కడే పోగుచేయిబడివుంది. టార్చీ వేశాను. ఒక కాగితపువుండ పెంటకుప్పమీద పడివుండడం కనిపించింది. ప్రాణకృష్ణబాబు గబగబావెళ్ళి వొంగి, ఆ కాగితాన్ని తీసుకుని విప్పిచూశాడు. అందులో కొన్ని వెంట్రుకలు వున్నయ్.

ఆ అమ్మాయి తలదువ్వుకొని వూడిపోయిన వెంట్రుకల్ని పొట్లంగా కాగితంలోచుట్టి పారవేసి వుంటుంది.

"చూస్తున్నారుకదూ ? ఏమిటంటారు ?"

"కనబడుతూనేవుంది. ఏమంటాను ? సరేగాని ముందు ఆ వెంట్రుకల్ని పారవేసి, అందులో ఏమన్నా రాసుందేమో చూడండి."

"మిమ్మల్నేమో అనుకున్నాను. కాని, మీకు రసికత్వం అనేదే తెలీదు. ప్రేమించినవారికి తమ ప్రేయసిలు వెంట్రుకల్ని బహుమానంగా పంపిస్తారని మీరు ఇంగ్లీషు నవలల్లో చదవలేదా? అటువంటి బహుమాన రూపంలో ఇదికూడా ఒకటండీ!"

నాకు కోపంవచ్చింది. ప్రాణకృష్ణబాబు మొహంలోకి చూశాను. అతని చూపులు పిచ్చివాడి చూపుల్లా వున్నాయ్.

నిజంగా అతను పిచ్చివాడే! లేకపోతే ఆయన ఈ రాత్రిపూట ఇంతవయసులోకూడా, తన బావమరది ప్రాణాపాయంలో వున్నపుడు – ప్రేమలేఖ అంటూ వెదికేందుకు బయలుదేరాడు.

అతణ్ని ఇక ఏమనుకోవాలి ?

మమతలు గుర్రాల్లాగా, అడ్డూ అదుపూ లేకండా, పరువెత్తుతూ, మనుషుల్ని ఎక్కడెక్కడికోలాక్కుపోతాయి. ఈ రకమైన వ్యామోహంలో పడి, ప్రాణాల్ని పోగొట్టుకోవడంలో వింతేమీలేదు.

ప్రాణకృష్ణబాబుకూడా, పాపం, అలాంటి మమతకి లోబడిపోయి, ఆడపిల్లలు తనను చూడడంతోనే ప్రేమిస్తున్నారని భ్రమపడుతున్నాడేమో !

"మీ బావమరదికి ఎలావుంది ?" అని అడిగాను.

వెంట్రుకల పొట్లాన్ని జేబులో పెట్టుకుని "ఏం చెప్పమంటారు? వూపిరి పీల్చుకునేందుకే నాకిప్పుడు వీలుచిక్కడంలేదండి. ఈ అప్పరసకోసం ఇరవైనాలుగ్గంటలూ తిరగడంతోనే నాకు సరిపోతూవుంది. వాడి మంచి చెడులు చూసేంత టైంకూడా నాకుండడంలేదంటే మీరు నమ్మరు. నాలుగైదుసార్లు ఆ అమ్మాయి డాబామీదికి వస్తుంది. ఇంకేం చెప్పమంటారు ? దాంతో నా అవయవాలన్నీ..." ఆయన ఇంకా ఏదో చెప్పబోయాడు.

ఆ మాట పూర్తికానీకండా, "సరే! ఇక ఇంటికివెళ్ళండి," అన్నాను.

మాట్లాడకండా నావేపు తమాషాగా చూసి వెళ్ళిపోయాడు.

మెల్లిగా ఇంటికివచ్చి ప్రాణకృష్ణబాబు పిచ్చివాడేమోనని, మంచంమీదపడుకుని ఆలోచిస్తున్నాను. అతడి వాలకం ఆ చూపులు, ఆ ప్రవర్తనా ఇవేవీ నాకు అంతుపట్టలేదు...

ఏమిటో ఒకర్నిగురించి, వాళ్ళ తెలివితక్కువతనాన్ని గురించి లోకం తెలివితక్కువగా మాట్లాడుతుంది. చాలా తక్కువ అంచనా కడుతుంది. నేనుకూడా ఆ దారిలోనే నడుస్తున్నాను.

ఆయనకంటె నే నేమంతగొప్పవాణ్ని !

ఎవరినవ్వునూ, సిగ్గునూ ఆధారంచేసుకుని ఇప్పటిదాకా నేను ఎటువంటి కలలుకన్నానో, ఎలాంటి సుందరమైన గాలిమేడలు కడుతూవున్నానో. ఎవరిని నేను నా హృదయంలో భద్రంగా దాచుకున్నానో, ఆమె నన్నుగడ్డిపోచంతగాకూడ కోరడంలేదు. ఆ డాబామీది అమ్మాయిలానే 'ఆమె' కూడా నా మీద ఉదాశీనంగా వుందేమో. నేనుకూడ చీకటితోకూడిన భయంకరమైన మురికివీధుల్లో తిరుగుతూ వున్నానేమో ?

వర్షంకురిసింది. చీకటితో తెల్లవారుఝామునే లేచి చూసేప్పటికి ఆకాశంమీద మేఘాలు తిరుగుతూవున్నయ్. ఎడతెరిపి లేకండా వర్షం కురుస్తూనే వుంది. తోడుగా మేఘాలు గర్జిస్తూనే వున్నయ్. అటువేపు పొగడచెట్టువుంది. చెట్టునిండా అసంఖ్యాకమైనపూలు వికసించి వున్నయ్,

ఇవాళ ఏమీ పనిలేదు ! మంచంమీద పడుకునే వర్షపు చినుకుల్ని చూస్తున్నాను.

'ఆషాఢస్య ప్రధమదివసే' అనేది గుర్తుకువస్తోంది. కాని ఇవాళ పాడ్యమికాదు, తదియ.

"డాక్టరుగారూ—"

"లోపలికిరా"

టెలిగ్రాం ప్యూను లోపలికివచ్చాడు. సంతకంచేసి పంపించి, టెలిగ్రాం సన్నగాచించి చదివాను.

"తొందరగారావాలి. నాగేంద్రుడికి జబ్బుగాఉంది—" ఇదీ అందులోని సారాంశం.

నాకవిత్వం ఆగిపోయింది. నాగేంద్రుణ్ని గురించి ఆలోచిస్తున్నాను. ఆయన బిహారి బ్రాహ్మణుడు. నాకుముఖ్య స్నేహితుల్లో ఒకడు. ఫీజుకూడా ఇస్తుంటాడు. స్నేహానికి స్నేహమే, వృత్తికి వృత్తే అంటాడు. మొదట్లో వొద్దనేవాణ్ని. చిన్నబుచ్చుకుని, "ఇది నీకు వ్యాపారం లాంటిది. మనస్నేహం స్నేహమే—వ్యాపారం వ్యాపారమే. స్నేహితుణ్నని నీకుంటే, నా దగ్గర పెద్దగా లాభం గుంజినట్లుకాక ఒకమోస్తరుగా తీసుకో. ఫీజుఇచ్చే స్తోమత నాదగ్గరున్నపుడు నీవు తీసుకోననడం బావుండలేదు. ఒకవేళ నాకు ఏనాడన్నా ఫీజు ఇవ్వగల శక్తిలేకండా పోయేట్లయితే, ఆనాడు వూరికేనే మందును ఇద్దువులే. ఇప్పుడు తప్పకుండా ఫీజు తీసుకు తీరాలి..." అని అంటూంటాడు.

నాగేంద్రుడు వుండేది 'మోతీపూర్'లో. అక్కడికి రైల్లో వెళ్ళాలి. మూడుచోట్ల బండిమారాలి. నామీద ఆయనకి పెద్ద నమ్మకం—నా ప్రయాణానికి పెద్ద ఆటంకంగా ఎడతెరిపి లేకండా వర్షం కురుస్తూవుంది. ఆయనకెలా వుంటుందోమరి—వెళ్ళక తప్పదు.

ఆ వర్షంలోనే స్టేషనుకి బయలుదేరాను. జట్కా ముందుకు వెళ్ళలేకపోతూవుంది. దారంతా బురద బురదగావుంది. బండిమనిషి గుర్రాన్ని కొరడాతో కొడుతున్నాడు. జోరుగా కురుస్తున్న వర్షానికి అది ముందుకు పోలేకపోతోంది.

ఛళ్ళుమని నాలుగైదు దెబ్బలు వినిపించాయ్.

"ఎందుకలా కొడతావోయ్ ?"

"మరి మీకు బండి దొరకాలికదా !"

"ఔను—"

గడియారం చూసుకుంటే బండికి ఇంకా ఇరవైదు నిమిషాలు మాత్రమే టైముంది. మైలున్నరవెళ్ళి స్టేషన్లో టిక్కెట్ కొనుక్కోవాలి.

ఛల్-ఛల్‌మని కొరడాదెబ్బలు వినిపించాయి. కొంతదూరం వెళ్ళాక కొంచెం పైకి ఎక్కాల్సి వచ్చింది. బండి మెరక ఎక్కుతున్నప్పుడు ఎవరోమనిషి ఆదారి దాటుతూ బురదకి కాలుజారి బండి కిందకు దొర్లుకుంటూ వచ్చాడు.

"బండాపవోయ్. ఎవరో బండికిందపడ్డారు."

ఒక నిమిషంలో బండి ఆగడం – బురదతో నిండిపోయిన ఒక మనిషిని బండివాడు తీసుకురావడం జరిగింది. పైపెదిమ పగిలింది. పెదిమనుంచి రక్తం కారుతూవుంది.

"ఎవరూ? అరే ప్రాణకృష్ణబాబా! ఈ వర్షంలో ఎక్కడికి వెళ్తున్నారేం?"

ఆయాసపడుతూ, "ఇక్కడికే. కొంచెం స్టేషనుదాకా వెళ్దామని!" అన్నాడు.

"ఇంత వర్షంలోనా? ఏదన్నా పనివుంటే బండి మాట్లాడుకుని వెళ్ళలేకపోయారా?"

"నేను బైలేరినప్పుడు వర్షంలేదు. అకస్మాత్తుగా వర్షం ప్రారంభమైంది. దార్లో బండ్లు లేకపోయినయ్."

"ఏమిటి అంత అర్జంట్ పని?"

"ఆ అమ్మాయి ఈ బండికి అత్తవారింటికి వెళ్తోంది. వీడ్కోలు ఇద్దామని ఆశ! ప్రియురాలి ఆఖరిదర్శనం జీవితంలో మరిచిపోలేనిదిగా హృదయంలో హత్తుకుపోతుంది కదా!" అని నవ్వాడు.

పగిలిన పెదిమనించి రక్తం కారుతూనేవుంది. మేమంతా స్టేషన్‌కు చేరుకున్నాం. టికెట్ కొనుక్కొని బండిలో కూచుని, ఒక్కసారి బైటికి చూసాను. విడవకండా కురుస్తున్న ఆ వర్షంలో ప్రాణకృష్ణబాబు ప్లాట్‌ఫారంమీద ఆ వేపునించి ఈ వేపుకు పరుగెత్తుతూ ప్రతి బండిలోకి చూస్తున్నాడు. ఆయన వెదికే మనిషి — కళకళ నవ్వుతూ కనిపించే ఆ సౌమ్యముఖం కనబడలేదు, పాపం!

తిరిగితిరిగి ఆఖరికి ఆడవాళ్ళ పెట్టెదగ్గరకువచ్చి హాండిల్ పట్టుకున్నాడు. తలుపు తెరచి లోపలికి వెళ్ళేందుకు సిద్ధంగా వున్నట్లు ఆ వాలకం కనబడుతోంది. కురుస్తున్న ఆ వానలో మొహంలోనించి నీళ్ళు కారుతున్నా ఆయన వాటిని లక్ష్యపెట్టడంలేదు.

ఆడదానిమీద మగాడికి కలిగే ఈ ఆకర్షణని ఏమనుకోవాలి? వానలో తడుస్తూ, బురదలో పడి — బట్టల్ని పాడుచేసుకుని, పెదిమ పగిలి రక్తం కారుతున్నా ఆయన ఏ కోరికతో, ఏ ఆకర్షణతో, ఏ మమతని నింపుకుని ఇలా పిచ్చివాడుగా తిరుగుతున్నాడో — దాన్నిగురించి ఆలోచించడం శక్తికిమించిన పనే!

తనతో ఒకసారికూడా మాట్లాడకపోయినా, ఆమెకోసం ఇలా పాకులాడడం పిచ్చితనం కాక ఇంకేముంది?

మమతలు — మనుషుల్ని ఎంత అధోగతిలోకి లాక్కుపోతాయి!

ఎవరో రైల్వే ఉద్యోగి ఆడవాళ్ళపెట్టె తెరిచి ఎక్కబోతున్న ఆయన్ని వెనకనించి పట్టుకుని, ఒక్కతోపుతోసి, "ఇది ఆడవాళ్ళ పెట్టె అని కనబడంలేదూ? పెట్టెని వొదిలిపెట్టు – బండి కదులుతోంది," అన్నాడు.

బండి మెల్లిమెల్లిగా కదిలింది.

ప్రాణకృష్ణబాబు మూర్ఖుడిలా నిలుచుండిపోయాడు. ఆయన

*With the best compliments*

*from*

THE HYDERABAD ROLLER FLOUR MILLS CO., LTD.

*Manufacturers of*

**ROCKET BRAND**

MAIDA, RAVVA, ATTA, AND BRANFLAKES

*Regd. Office:*

'Annapurna Villa'
5-10-197, Hill Fort,
HYDERABAD-4. A. P.

*Factory:*

Moula Ali (S. C. Rly)

SECUNDERABAD-17.

Grams: 'ROLLFLOUR'

Telephones: Office : 35774, 36354
Factory: 71047, 71173

కళ్ళల్లో పిచ్చిమనిషి చూపులు స్పష్టంగా కనిపించాయి - అక్కడక్కడ బురదతో నిండిన బట్టలు - పగిలిన పెదిమనించి ఇంకా కారే రక్తం, తలలోంచి కారే వర్షపునీరు, అయోమయంగా చూసే పిచ్చిచూపులు. వెర్రిగా - పరువెత్తే రైలును అయోమయంగా చూస్తూ నిలబడిపోయిన అయన్ని చూస్తున్న కొద్దీ.

గాలిని తుచ్ఛంగా పరిగణించి రైలుబండి పట్టాలమీద పరుగెడుతూవుంది.

పొలాల్నీ, అడవుల్నీ, నదుల్నీ, పర్వతాల్నీ వెనక్కు నెట్టుకుంటూ బండి వాయువేగంతో పోతూవుంది. పెట్టెలో నేనొక్కణ్ణే! ఒంటరిగా కూచున్నానేమో నా మనసంతా ప్రాణకృష్ణబాబును గురించే ఆలోచిస్తూవుంది.

ఆడదానిమీద మగాడు చూపించే ఈ రకమైన మమతని ఏమనాలో? మమతలు-మనుషుల్ని ఎలా పెడదారి పట్టించి కిందుమీదు చేస్తాయో ప్రాణకృష్ణబాబే అందుకు నిదర్శనంగా కనబడుతున్నాడు. రానురాను మానవజాతి ఎంతకిందికి దిగజారిపోతోంది!

నాలుగువేపులా వర్షం కురుస్తూనేవుంది. వర్షాన్నీ, గాలినీ లెక్కచేయకుండానే రైలు పోతూవుంది. ఒంటరిగా కూచుని నేను ఆలోచిస్తున్నాను.

'ఆమె' నాతో ఏనాడూ, 'ఎక్కడికన్నా వెళ్ళిపోదాం పదండి,' అనిగాని, 'నా హృదయంనిండా మీరే నిండుకుని వున్నారు; మిమ్మల్ని చూడకుండా నేనుండలేను,' అనిగాని చెప్పనేలేదు. నేనెపుడన్నా దగ్గరికి వెళ్తే 'ఆమె'-"తొందర పడతారేమిటి?" అంటూ దూరంగా పోతుంటుంది. నన్నెప్పుడూ ఆమె ఉపేక్షిస్తూనే వుంది. భయంకరమైన దొంగవాణ్ణని అనుకుందేమో!

నిజంగా నేను దొంగనైతే ఎలాగైనా ఆమెను బలవంతంగా ఎత్తుకొని వచ్చేవాణ్ణేమో! కాని, నేను సభ్యతా ప్రపంచంలోని మనిషిని! బలవంతంగానూ, దొంగతనంగానూ తీసుక వెళ్లేంత సాహసం చేయగల స్తోమత నాకులేదు. ఇటువంటి విషయాలు, వేషాలు నా కసలు పనికిరావు.

సంయుక్తను ధైర్యంగా తీసుకువెళ్ళిన పృథ్వీరాజు సాహసం నాలో లేదు.

పృథ్వీరాజులాంటి సాహసికులు చేయగలపని అది.


ఐనా - 'ఆమె' నన్నుచూసి దూరదూరంగా తప్పుకుపోతోంది. నా ముందుకు రావడమేలేదు.

దూరదూరంగా తప్పుకపోతూ, దయలేకుండా మూసుకుంటున్న నీ తలుపులముందు నా తల పగులకొట్టుకోనా!

"ప్రాణాల్లో కొత్తబలం-ప్రణయంలో మధురకవిత
హృదయంలో జవసత్వం - ఉబికినాయి నా లోపల
తలుపు తెరువు నా రాణి
కలుపుకొనుము నీలోన


మీకు మీ కుటుంబానికీకూడా నిరవధికరము, సంతృప్తికరము అగు దీర్ఘకాలపు సంతోషాన్ని కల్గించుకోండి! శుభస్య శీఘ్రం—ఈ రోజే ప్రారంభించండి డబ్బు లేదనే కష్టంలేకుండా ముందు జీవితానికి ఆదాచేయటం మొదలుపెట్టండి.

ఈ పండుగ ఆనందాన్ని యావజ్జీవం అనుభవించండి!




I.O.B. మార్గమొకటుంది. I.O.B.లో మీరు ఆదాచేసుకోటానికి సహకరించేందుకు మాకు అనేక లాభకరమైన ప్రణాళికలున్నాయి. ఒక్కసారి దగ్గరి I.O.B. ఏజెంటు దగ్గరకు వెళ్లండి. అతడు మీ ఆదాలను పెంపొందిస్తాడు మీ కాతకు యావజ్జీవితపు మిత్రుడవుతాడు.

I.O.B. మీ పరిచయానికి చిన్నదైనా మీ సేవకు పెద్దది

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

సెంట్రల్ ఆఫీసు: 151 మౌంట్ రోడ్, మద్రాసు-2.

IOB/5415

ఆపలేను ఈ తపనను - ఆగలేను నే నింక
చెబితే లేదనిచెప్పు - లేదా నను చేరుమింక
తలుపు తెరువు నారాణి
కలుపుకొనుము నీ లోన."

ఒక క్రమంలేకుండా ఏమేమిటో అనాలనిపిస్తోంది. గట్టిగా అరుద్దామని బుద్ధిపుడుతున్నా. ఈ నాగరిక సమాజపు వాసనలు జీర్ణించుక పోయిన మనసు, గొంతును నొక్కిపెడుతోంది. ఈ నిగ్రహమే అన్నిటికంటే నా జీవితానికి పెద్ద ట్రాజెడి!

నాగేంద్రుడి ఇంటికి వెళ్ళేప్పటికి ఏడ్పులు, మొత్తుకోళ్ళతో అక్కడంతా నిండిపోయింది. చిన్న వసారాలో పెద్ద ఆవొకటి పడుకోనుంది. ఆవు వీపుమీద సన్నని తివాచి పరిచుంది. రోగి ఆవుతోక పట్టుకున్నట్లయితే—గోదానమంత పుణ్యం వస్తుందనీ, మృత్యువుతో ఆఖరిపోరాటం సాగిస్తూ చివరిశ్వాస పీలుస్తున్న రోగి ఈ పని చేయలేకపోయినప్పుడు ఆ రోగి వైతరణీనదిని దాటలేడనీ, ఇక్కడి ప్రజల్లో పెద్ద నమ్మక మొకటుంది.

ఐతే-నాగేంద్రుడు చివరిఘడియల్లో ఉన్నాడా? వసారాలో కట్టివేయబడి, పసుపు కుంకుమలు పూయబడివున్న ఆ ఆవును, ఎలాగో తప్పించుకుని లోపలికివెళ్ళి నాగేంద్రుని చూసాను. చాలా నీరసంతో వుండి, జ్వరంతో బాధపడుతూ ఉన్నాడు. రోగికి కావలసిన మందిచ్చి బైటికివచ్చి, కాళ్ళూ చేతులు కడుగుకొని పడుకునేందుకు తయారవుతూండగా—పెద్ద తలపాగాచుట్టుకొన్న ఒకాయన నా ముందుకువచ్చి కూర్చున్నాడు. ఒళ్ళంతా ఎర్రగావుంది. గడ్డం, మీసాలు, నున్నగా ఉన్నయ్. కళ్ళల్లో జ్యోతులు వెలుగుతున్నయ్. నొసట ఎర్రని బొట్టువుంది. మనిషి కొంచెం బుద్ధిమంతుడిలా కనిపించాడు.

ఆయన వీళ్ళ గురువుగారట! నాగేంద్రుడి జబ్బు సంగతి విని అతణ్ని చూసేందుకు వచ్చాడట. ఆ చుట్టుపక్కల జ్యోతిషంలో ఆయనకు మంచి పేరు ప్రతిష్ఠలున్నయ్. నాగేంద్రుడి జన్మనక్షత్రం తెప్పించి, గుణించి, "ఈ రాత్రి పన్నెండు గంటలవరకూ మీరు నాగేంద్రుణ్ని ఏదోవిధంగా వూపిరితో వుంచగలిగితే ఆ తరవాత అతడి కేమీ భయంలేదు. ఈ కొన్ని గంటలే అతడికి మహా భయంకరమైనవి, డాక్టర్‌గారూ! పన్నెండుగంటలరాత్రిదాకా అతణ్ణి ఎలానన్నా రక్షించేభారం మీమీద పెడుతున్నాను. ఆ తరవాత నేను కూడా చేయవలసిందేదో ఇప్పట్నించే మొదలుపెడతాను," అన్నాడు.

లోకంనిండా చీకటి బాగా కమ్ముకుపోయింది. ఎన్ని గంటలవుతుందో తెలీదు. ఆకాశంలో నాలుగువేపులా మేఘాలు విచ్చలవిడిగా తిరుగుతూవున్నయ్. ఎడతెరిపిలేని వర్షం. వుండుండి ఉరుములు వినబడుతూ వున్నయ్.

నాగేంద్రుడి మంచందగ్గర కూచుని అతనికి మెల్లి మెల్లిగ బ్రాందీని కొద్దికొద్దిగ ఇచ్చాను.

"పులేశ్వరీ, పులేశ్వరీ," అంటూ నాగేంద్రుడు గొణిగాడు.


దీపావళి శుభాకాంక్షలతో

# మద్రాస్ ఎనామిల్ వర్క్సు లిమిటెడ్

65, సైడెన్‌హామ్సు రోడ్డు,
మద్రాసు-3.

విట్రియస్ ఎనామిల్ సైన్‌బోర్డు, హాస్పిటల్‌వేర్సు మొదలైన
ఎనామిల్ వస్తువులు తయారుచేయువారు

వివరములకు వ్రాయండి.

గ్రామ్సు: "ఎనామిల్ సైన్"     ఫోన్: 32346

పులేశ్వరి నాగేంద్రుడి మొదటిభార్య. ఆమె చనిపోయి చాలా కాలమైంది. రెండోభార్య ఆ మంచందగ్గర కూచుని అతడి సేవలో నిమగ్నురాలై, మరచిపోయన్నా తన పేరును భర్త అంటాడో లేదో అని కనిపెట్టుకూర్చునివుంది.

మాటిమాటికీ అదే పిలుపు ''పులేశ్వరీ...పులేశ్వరీ" అని—

ఆ పక్కనున్న గదిలోనించి కులగురువుగారు తన శక్తి నంతట్నీ ఏకంచేసి-దుష్టగ్రహానికి శాంతిచేస్తున్నాడు. పవిత్రమైన హోమాగ్ని గుండంలోనించి వచ్చే పొగ ఇక్కడికి కూడా వస్తూవుంది. మధ్య మధ్య ఆ హోమగుండంలోనించి 'గప్' మంటూ వెలుతురువస్తోంది.

ఘడియఘడియకీ నేను నాగేంద్రుడికి బ్రాందీ ఇస్తూనేవున్నాను. అప్పుడప్పుడు అతను 'పులేశ్వరీ' అని కలవరిస్తూనే వున్నాడు. మాటిమాటికీ రెండోభార్య కన్నీళ్లు పైటకొంగుతో తుడుచుకొంటూనే వుంది.

బైట మేఘాలు, వురుములు, వర్షం.

అకస్మాత్తుగా అన్నీ ఆగిపోయాయి. మేఘాల్లోని మెరుపులు, పిడుగుల గర్జనలుకూడా తగ్గిపోయాయి. ప్రకృతి శాంతించింది. అప్పుడే నాగేంద్రుడు కళ్లు తెరిచి నా మొహంలోకి చూస్తూ మెల్లిగా ''ఎప్పుడొచ్చావ్ ?" అని అడిగి, ఆ తర్వాత భార్యవేపు చూసి, "కమలా కొంచెం నా తలగడదిండ్లు సర్దిపెట్టు," అన్నాడు.

ఎంతో పుణ్యం సంపాదించుకున్నట్లు ఆవిడ మొహంలో తృప్తి కనిపించింది.

కులగురువు శత్రువును నాశనంచేసిన వీరుడిలా నా వేపు చూసి, "ఎన్నిగంటలయిందో చూడండి," అన్నాడు.

నా చేతిగడియారాన్ని చూసి, 'పన్నెండు పదినిమిషాలు' అన్నాను.

గండం గడిచింది. నాగేంద్రుడు బతికాడు. నేను ఇంటికి తిరిగి వచ్చాను.

రోజులు గడిచిపోతున్నాయ్. నాగేంద్రుడు కోలుకుంటున్నట్లు ఉత్తరం వచ్చింది. ప్రాణకృష్ణబాబు బావమరది ఆరోగ్యవంతుడై, తన పిచ్చిమామని తీసుకుని ఎక్కడికో వెళ్ళిపోయాడు. నా చేతి చలవ మంచిదని, నేను జాగ్రత్తగా చూస్తానని నాలుగువేపులా బాగా ప్రచారమైంది. నా ప్రాక్టీసు మునపటికంటె ఎక్కువైంది. అడగ కండానే నోట్లకట్టలు నా డ్రాయరుమీద పెట్టబడుతున్నయ్. దాంతో పాటు నాలోని 'దాహం' కూడా ఎక్కువైంది.

భార్యా పిల్లలమీద, డబ్బుమీద, కీర్తిప్రతిష్ఠలమీద మమతలు మానవుడు పెంచుకుంటున్నకొద్దీ, రెండోవేపు మానవత్వంలోని 'అసలు' అడుగంటిపోవడం చూస్తూనే వున్నాను.

నేను కూడా బైటికి సభ్యతగల మానవుణ్నే ! నలుగురిముందూ లోకాన్ని గురించి, పేదవాళ్ళ దుర్భర జీవితాల్ని గురించి, బ్లాక్ మార్కెట్ గురించి, అవినీతి రొంపిలో కూరుకుపోయిన కాంగ్రెస్‌ని


దీపావళి శుభాకాంక్షలు

పొలికేక సచిత్ర వారపత్రిక

1/4 డెమ్మీసైజు 48 పేజీలు విడిప్రతి 0-35 - సాలు చందా రూ. 20-80

ప్రముఖ రచయితలు, రచయిత్రుల కథలు, సీరియల్ నవల, సినిమా, వ్యవసాయవిజ్ఞానం, మహిళాలోకం, బాలానందం శీర్షికలతో త్రివర్ణ ముఖచిత్రంతో ప్రారంభ సంచిక నవంబరులో వెలువడనున్నది. ఊరూరా ఏజెంట్లు కావలెను.

పొలికేక
కొండవీడు ప్రెస్, సోమాజిగూడ,
హైదరాబాద్ - 4.

(KUCHI)

గురించి చాలాచాలా చెబుతాను. కానీ, నా హృదయంలోకూడా బర్బరత్వం బాగా పాతుకునిపోయి వుంది. ఆదిమకాలంనాటి మానవుడు క్షణక్షణానికీ సంపూర్ణంగా ఎదిగి, నీతినిపాటించే ఈనాటి మానవుణ్ని లోబరుచుకుని, వ్యామోహాలు, మమతలు కల్పించి-బైటికినెట్టి, కాపాడుకుంటూవస్తున్న నీతికి తిలోదకాలిప్పించి, తన వాస్తవిక రూపాన్ని నా ద్వారాకూడా లోకానికి వెల్లడిచేసేందుకు ప్రయత్నిస్తున్నాడు.

నీతిశాస్త్రంలోని ఉపదేశాలు, దయా, జాలి, కరుణ ఇటువంటి వేవీ, నాలో గూడుకట్టుకుని కూచున్న 'వాడి' చెవి కెక్కడమే లేదు. ఏదో ఒకరూపంలో మమతలు రేపి - నన్ను పక్కదారి పట్టిస్తూనే వున్నాడు. చూస్తున్నకొద్దీ, ఎప్పుడో ఒకప్పుడు నన్నుకూడా ఈ సభ్యతా వేషాన్నించి దూరంగా లాక్కుపోయి, పశువులా బట్టల్ని విడిచేట్లుచేసి, నగ్నంగా-నన్నీ సమాజంచుట్టూ తిప్పేట్లుచేస్తాడో-ఏమో!

నా మనసులోని ఈ అశాంతినీ, ద్వంద్వాన్నీ, నన్నూ, ఎవరైనా చూస్తే తేలిగ్గానే అనుమానించేందుకు ఆస్కారముంటుంది.

"డాక్టరుగారూ!"

"రాండి, రాండి! నమస్కారం. కూచోండి."

"కూచునేంత టైం లేదండి. తమరిప్పుడే నాతోపాటు 'రాంగంజి'కి - బయల్దేరాలి. అక్కడ కలరా చుట్టుకుంది."

నేనిక కూచోలేకపోయాను. 'పదండి,' అని బయల్దేరాను.

## 3

పెద్దపెద్దకళ్ళు, అప్పుడే విచ్చుకుంటున్న గులాబి రేకుల్లాంటి పెదాలు, నున్నని చెక్కిళ్లు, విశాలమైన నుదురు, ఉంగరాలు తిరిగిన పొడుగాటి నల్లనిజుట్టు, వీనస్‌లా వశపరచుకునే ఆకర్షణా నా కళ్ళ ముందు కనబడుతున్నయ్. ఎదురుగా నిలుచుని 'ఆమె' ఆ కళ్ళతో పలకరిస్తోంది.

చాలా సేపు నేనుకూడా అలానే చూశాను.

"ఏమిటలా చూస్తావ్?" అంది.

"నిన్నే!"

"ఎందుకు?"

"ఎందుకేమిటి, నీకు తెలీదా?"

ఆమె మాటాడలేదు.

కొంచెంసేపు అలానేచూసి, "నీకు నామీద ప్రేమ వుందా, లేదా?" అని అడిగాను.

ఆమె మాటాడలేదు.

"చెప్పవేం?"

ఎర్రని ఆ లేత పెదాలు విచ్చుకోలేదు. అలానే నావేపు చూస్తోంది.

"చెప్పవా?"

"ఏమని చెప్పమంటావ్?"


గర్భిణీ స్త్రీలకు
అమృతసంజీవిని మాత్రలు
సుఖ ప్రసవమునకు ఆరోగ్యమైన సంతానమునకు
వేవిళ్లు నిస్త్రాణ తగ్గించుటకు గర్భవతులు
ప్రసవించువరకు సేవించదగినది



పిల్లల సమస్త అనాసలకు ఉదరాంతకి
చంటిబిడ్డల లివర్ స్ప్లీన్ వ్యాధులు అనాసలు నివారించును
కడుపుబ్బరము అజీర్ణము పాలుకక్కుట విరేచనబద్ధము
పొట్ట బలము చేకూర్చును



శ్రీ భుజంగరాయ వైద్యశాల
ప్రొప్రయిటర్స్: 'భిషక్ శిరోమణి' పొన్నాడ పేరయ్య అండ్ సన్స్
తాళ్లరేవు * తూర్పుగోదావరి జిల్లా
AKRUTI

“అడుగుతున్నాను కదా – నన్ను ప్రేమిస్తున్నావా, లేదా ?”

“నాకు తెలీదు,” అని ఆమె వెళ్ళిపోయింది.

మా అమ్మ చిన్నప్పుడు, ‘నువ్వు వట్టి తెలివితక్కువ వాడివిరా !’ అని అంటూండేది. కొడుకునుకాబట్టి ప్రేమతో అలా అంటుందేమో అనుకునేవాణ్ని. ఏ తల్లీ తనకొడుకు ప్రయోజకుడని చెప్పుకునేందుకు ఇష్టపడదు. లోకంలోని ‘దిష్టి’ అంతా తన కొడుకుమీదపడి, ఏదన్నా ‘ఆపద’ వస్తుందేమో అనేభయం హృదయంలో వుంచుకుని, ‘మావాడు వట్టి తెలివితక్కువవాడు,’ అని అంటుంది. నేనుకూడా, మా అమ్మ నన్నావిధంగానే అంటుంది అని అనుకున్నాను, కాని ‘తెలివితక్కువవాణ్ని’ అని అనుకోలేకపోయాను.

ప్రేమించిన ఆడది తన ప్రియుడితో, ‘నిన్ను ప్రేమిస్తున్నాను,’ అని చెబుతుందా ? ఆ చూపులూ, సిగ్గూ, పలకరింపులూ, మనముందు నడిచే నడకతీరూ, వీటినిబట్టి తెలుసుకోవడం చేత కానప్పుడు ‘తెలివితక్కువ’గా ప్రియురాలిని అడగడం ఎంత అవివేకం!

మూర్ఖుడిలా కూచుని ఏవేవో ఆలోచిస్తున్నాను. ‘ఆమె’ నన్ను ప్రేమించడంలేదని అనుకునేందుకు నా మనసెంతమాత్రం వొప్పుకోవడంలేదు.

“మదిలో మమతలు జోడించి
మధురాతి మధుర ప్రేమను కలిగించి
నా కోరికనెందుకు తోస్తావు
నా కెందుకు బాధని ఇస్తావు.”

మెల్లిగా ‘ఆమె’ తిరిగివచ్చి నా వెనక నిలుచున్నట్లు అడుగుల చప్పుడు వినిపించింది. వెనక్కితిరిగి ఆమెను చూడకండానే రాసుకుంటున్నాను. ఆమె కోకచెంగు నా వీపుకు తగుల్తూన్నట్లుంది. సిగ్గుతో ఆమె మొహం ఎరుపెక్కి ఉండొచ్చు. ఆవేశంతో ఆ పెదాలు వొణుకుతున్నట్లు, ఆ ఉచ్ఛ్వాస నిశ్వాసాలు చెబుతున్నయ్.

“చూపులు చేసే చిలిపితనం
మాపులలోని మధురతనం
వినలేదా నా ప్రియరాణి
తెలియద నీకూ పాషాణి.”

ఆమె ఇంకా దగ్గరికి వచ్చింది. నేను వెనక్కితిరిగి ఆమెను చూడకండానే రాసుకుంటున్నాను.

“రేగే మమతల యమ యాతన
నా హృదయంలో ఆవేదన
కలతపడి మతిని చెడి
ఇలను మరిచె దీనుణ్ని
మరిచావా నా రమణి
మరి రావా నా రాణి.”

నేను రాసుకుంటున్నాను. నా మెడమీదుగా వొంగి, రాస్తున్న కాగితాలు చూస్తోంది. వెచ్చగా పీల్చి వొదిలే ఆమె ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు నా చెంపకి తగులుతున్నాయ్. నేను చూడదలచుకో


Phone : 74386
Resi : 74383

Grams : 'FANCYPAPER'

*With best compliments*

*from*

# GOLI ESWARAIAH

**GENERAL BAZAR, SECUNDERABAD - A. P.**

*Distributors & Stockists :*

The Titagarh Paper Mills., Co., Ltd.
Straw Products Ltd., Bhopal.

Ballarpur Paper & Straw Board Mills Ltd.,
Seshasayee Paper & Straw Board Ltd.
Hoogly Ink Co., Ltd.

లేదు. నాలో ఆత్మాభిమానం లేదా ? కేవలం ఆ చూపులకి పరవశుణ్ణి కావడంతప్ప, నే నింకేమీ కోరకూడదా ? నా కవిత్వంలో హృదయాన్ని కదిలించే సన్నివేశాలు లేవా ?

'ఆమె' నా మెడమీదుగా వంగి రాసుకుంటున్న నా కవిత్వాన్ని చదువుతోంది. ఎంతసేపని చూడకుండా వుండగలను ? అందరిలానే కోరికలవెంట పరువెత్తే మానవుణ్ణి నేనుకూడా. మమతని ఆపుకోలేక వెనక్కి తలతిప్పాను. అంతే ! ఆమె కనబడలేదు.

ఎవరో గుమ్మంముందు నిలుచునుండడం కనిపించింది.

"ఏం కావాలి ?" అన్నాను.

నే నెప్పుడూ చూడనిమనిషి భయపడుతూ నా ముందుకు వచ్చి, చేతులెత్తి నమస్కరిస్తూ, "బాబుగారూ, చాలా ఆపదలో వున్నాను, బాబూ. మీరు దయగలవారని విని..." మిగిలిన మాటలు పైటికి రాలేకపోయినాయ్.

"పగలు రావడానికి నీకు తీరుబడి దొరకలేదా ?"

"పగటిపూట మీ కెన్నో పనులుంటాయని, తీరుబడి వుండదని..." గొణిగింది భయంగా.

"నీకు జబ్బేమిటేం ?"

ఆమె మాట్లాడలేదు. వంటినిండా పెద్దపెద్ద మచ్చలు వున్నయ్. ముక్కు కొంచెం వాచివుంది. పెదిమల అంచునకూడా మచ్చలు



కనిపిస్తున్నయ్. రెండుకళ్ళు ఎర్రగా వున్నయ్. చెవులు అదో విధంగా వాపుతో వున్నాయ్. కొంపతీసి ఈమెకు కుష్ఠువ్యాధి కాదుకదా !

"ఎంతకాలంనించి ఇలా నీ వంట్లో వుంటూవుంది ?"


*Your best Friend*

Savings are a man's best friend, keep your money safe, sound and earning good interest in a Savings Bank Account with the State Bank of India. Savings Accounts can be opened with as little as Rs. 5/-.

Today over 2400 offices of the State Bank and its subsidiaries serve the Nation by holding in trust the Savings of our people.

CHEQUE FACILITIES

and

**STATE BANK OF INDIA**

*India's Leading Bank*

"రెండు నెలలయిందండి..."

"ఇంజక్షన్లు తీసుకోవాలి. డబ్బు ఖర్చుపెడితేనేగాని..."

నా మాట పూర్తిగా బైటికి రానేలేదు. ఆమె, "నేను చాలా బీదదాన్నండి. తమవంటివారు నా మీద దయచూపించాలి, బాబూ! భగవంతుడు మీకు మేలుచేస్తాడు. మిమ్మల్ని ఈ జీవితంలో మరిచి పోను బాబూ," అన్నది ఏడుస్తున్న కంఠంతో.

పలకని భగవంతుణ్ణి మాత్రం అందరూ ఆపదల్లో అడ్డం పెట్టుకుంటారు. నాకు కోపంవచ్చి, "భగవంతుడు ఈ జబ్బు తెచ్చుకోమన్నాడా?" అన్నాను.

నా వుద్దేశం గ్రహించినట్లుంది, "నాకు...నాకు నయంచేయండి, బాబూ. మీరు దేవుళ్లాంటివారు. మిమ్మల్నే నమ్ముకున్నాను. రక్షించండి...రక్షించండి," అని అంటూ వంగి చేతులుచాచి నా రెండు కాళ్లూ పట్టుకుని ఏడ్చింది.

కళ్లు కనబడకుండా, ఇష్టంవచ్చినట్లు తిరగడం ఆ తర్వాత రోగాలతో బాధపడుతూ ఏడవడం; మానవ నైజమే అలాంటిది. కుక్కబుద్ధిలాంటి ఈ స్వభావాన్ని నిగ్రహించుకోవడం ఈనాటికీ మానవుడు అలవాటు చేసుకోలేకపోతున్నాడు.

ఏదోవిధంగా కాళ్ళు విడిపించుకుని, "సరే, ఫీజు ఇవ్వొద్దులే. మందు ఖరీదైనా ఇస్తావా?" అన్నాను.

"నా దగ్గరేమీ లేదు బాబూ. నేను బీదదాన్ని. తమ కాళ్లు నమ్ముకుని వచ్చాను. మీరే నాకు భగవంతుడు. నేను చాలా..."

ప్రతివాళ్ళూ చెప్పేమాట అదే. ఎన్నిసార్లు విన్నానో చెప్పలేను. అవసరంకోసం చెప్పే ఈ పొగడ్తలు కోపాన్ని తెప్పించాయ్. "నోరుముయ్——" అన్నాను.

ఆవిడ బిక్కుబిక్కుమంటూ దీనంగా చూసింది. తినవలసిన మందు కాగితంమీద రాసిచ్చి, దాంతోపాటు ఒక రూపాయికూడా ఇచ్చి, "మందుల షాపులో ఈ రూపాయికి ముప్ఫయిరెండు మాత్రలు ఇస్తారు. ఇక నా దగ్గరకు రావలసినపనిలేదు. ఈ మందుతో నీ జబ్బు నయమవుంది," అన్నాను.

"తమరు ఇంజక్షన్లు అవీ..."

ఏమీ లేకపోయినా అన్నీ కావాలనే మన స్తత్వం ఆవిడలోనూ బైటపడింది. బీదది, తనజబ్బు నయంచేసుకునేందుకు మొదటిసారిగా నా నోటినుంచి వచ్చిన ఇంజక్షన్ల మాటని మరిచిపోలేక, చెప్పుకోవడంలో, వేడుకోవడంలో తప్పేముంది?

"అవసరంలేదు. నయమవుతుందిలే వెళ్లు," అన్నాను.

ఆమె నమస్కరించి వెళ్ళిపోయింది,

కొద్దో గొప్పో ఏమాత్రమన్నా నాకు డబ్బును ఇచ్చివుంటే, ఆ జబ్బునుగురించి నేనింత అశ్రద్ధ చేసేవాణ్ణికాను. ఆలోచించకండా-

*With best compliments of*

MONARK PRINTING INKS (P) LTD.
MADRAS

Distributors
M. RAMAIAH & CO.
Wholesale Stationers & Paper Merchants
CENTRAL BANK BUILDINGS, HYDERABAD
PHONE: 51564

తాత్కాలికంగా వేడిని తగ్గించే మందుబిళ్ళలు రాసిచ్చిపంపాను.

ఆ తర్వాత నేను ఇలా ఏదో మందురాసి పంపడం నా వృత్తి ధర్మానికి మంచిదిలా కనిపించలేదు. మానవత్వాన్నికూడా నే నా సమయంలో మరిచిపోయాను. నాలాంటివాడు చేయవలసిన పని మాత్రంకాదు.

## 4

"తప్పదండి," అనాడు హరీన్ బాబు.

పదినిమిషాలుగా అతను చెబుతున్నాడు. నేనేమీ మెత్తబడలేదు. చివరికి "క్షమించాలి, హరీన్‌బాబూ! నా వల్ల ఈ పనికాదు. నేను చేయలేను," అన్నాను.

హరీన్‌బాబు మొహంనిండా దిగులు కమ్ముకుంది. చాలా దీనంగా నా మొహంలోకి చూశాడు.

హరీన్‌బాబు మా పొరుగింటి మనిషి. ఎక్కడో ఓ కమీషన్ కొట్లో గుమాస్తాగా పనిచేస్తూ, ఇన్సూరెన్సు కంపెనీకి ఏజంటుగా కూడా కాలాన్ని దొర్లిస్తున్నాడు. ఇన్సూరెన్స్ కంపెనీకి నేను డాక్టరుగా వ్యవహరిస్తున్నాను. ఆ కారణంతోనే ఒక మనిషిని భీమా చేయించేందుకు అతడ్ని నా దగ్గరికి తీసుకువచ్చాడు.


ఆ వచ్చిన మనిషి పైకి లావుగా కనిపిస్తున్నాడు. అతడికి మధుమేహంవుంది. గుండె చాలా బలహీనంగావుంది. అతణ్నిగురించి నాలుగు మంచిమాటలు రిపోర్టులో రాయమని హరీన్‌బాబు నన్ను బతిమాలుతున్నాడు. ఆరోగ్యం సరిగాలేనట్లయితే కంపెనీవాళ్ళు భీమాని ఒప్పుకోరు. అందుకనే నేను, "ఈపని నావల్లకాదు, నేను చేయలేను,"అని చెప్పాను. పగలును రాత్రిగాను, రాత్రిని పగలుగానూ చెప్పడం నావల్ల అయేపనికాదు.

"దాదాపు రెండు మూడు నెలలుగా ఆయనవెంటబడి నచ్చచెప్పి, బతిమిలాడి ఆయన్ను భీమా చేయించేందుకు ఒప్పించాను. నాకష్టాన్నీ, శ్రమనీ మీరు రెండునిమిషాల్లో తేల్చివేశారు. నాపరిస్థితి మీకు తెలియందికాదు. నెల రోజుల్నించి పిల్లవాడు మంచం పట్టాడు. మందులనీ, మాకులనీ, పథ్యాలనీ నా నడుములు విరిగిపోతున్నయ్! ఈయన్తో భీమా చేయిస్తే నాకు నాలుగుడబ్బులు గిట్టుబాటవుతాయ్. ఆలోచించండి," అని హరీన్‌బాబు మళ్ళీ అన్నాడు.

"ఐనప్పటికీ ఈ పని నావల్లకాదు, హరీన్‌బాబూ! క్షమించండి."

"క్షమాపణ నేను కోరుకోవాలిగాని, మీరలాఅనడం బావుండలేదు డాక్టర్‌గారూ! పోనీండి. అదృష్టమనేది నాకెప్పుడూ ఎదురు తిరుగుతూనేవుంటుంది. ఏం చేస్తాం! కనీసం మా అబ్బాయికి నయమవుతుందో, లేదో అదైనా చెప్పండి."

"ఎందుకు నయంకాదు? అది టైఫాయిడ్ జ్వరం."



"మా అబ్బాయి పరిస్థితి తెలిసుండికూడా మీరు ఈ సమయంలో నాకేమీ సహాయం చేయలేరా ?''

''క్షమించండి," అన్నాను.

హరీన్‌బాబు కొంచెంసేపు మెదలకండా వూరుకొని, ఆ తరువాత, "సరే ? ఏది ఎలా జరగాల్సివుంటుందో అలా జరుగుతుంది. ఎవరం ఏమీ చేయలేం. మా అదృష్టాదృష్టాలకి మీరు బాధ్యులెలా ఔతారు ? వస్తానండి. మా అబ్బాయికి మందు రాసివ్వండి." అని అడిగాడు.

"విటమిన్ డి—"

హరీన్‌బాబు నా చేతులు రెండూ పట్టుకుని. "డాక్టరుగారూ! నేను ప్రతి దమ్మిడీకి గడ్డికరవాలి. సంసారంగడవడం చాలా కష్టంగావుంది. తమరేవిధంగానైనా ఈ కేసుని—"

ఆయనమాట పూర్తికానీకండా ''ఐతే ఒకపనిచేయండి. ఈ పది రూపాయలు తీసుకువెళ్ళి..."

ఆయన నాచేతులు వొదిలిపెట్టి, "తమరిలా నన్నవమానపరుస్తారనుకోలేదు. ఏం చేయను ? కర్మ. కర్మదాటడం ఎవరికీ చేతకాదు. ఈనాడు నా అదృష్టం ఇలావుండి బికారినయాను. పూర్వం ఈ వూరికి చుట్టుపక్కల ఇరవైఅయిదు మైళ్ళ దూరంవరకూ మా గొప్పతనాన్నిగురించి పొగడుకునే వంశంలో పుట్టాను. 'రతన్ గంజ్' బ్రాహ్మణులపేరు అందరికీ తెలుసు ! ప్రతిరోజూ మా పెరట్లో రెండువందలమందికి తక్కువలేకండా భోజనం చేయడం నాకళ్ళతో చిన్నతనంలో చూశాను. అటువంటి వంశంలోని వాడికి ఈనాడు మీరు పదిరూపాయలు దానంచేయాలని చూస్తున్నారు— మీకు..." హరీన్‌బాబు చెప్పలేకపోయాడు. గొంతు బొంగురుపోయింది. కళ్ళు చెమ్మగిల్లినయ్.

నేను నిశ్చలంగా రాతిబొమ్మలా నిలుచున్నాను. ఏం చేయను ? తెలీకండా ఆయన్ని చిన్నబుచ్చానేమోనని చాలాసేపు బాధపడ్డాను.

హరీన్‌బాబు వెళ్ళిపోతూ, "నమస్కారమండి. వస్తా" అంటూ వెళ్ళిపోయాడు.

ఆ సాయంకాలం వాళ్ళ పిల్లవాణ్ని చూద్దామని వాళ్ళ ఇంటికి వెళ్లాను. హరీన్‌బాబు ఇంట్లోలేడు. ఆయన భార్య నన్నుచూసి, "ఇది టైఫాయిడ్ జ్వరమని మీరు ఆయనగారితో అన్నారట. ఎందుకనో ఏమో పిల్లాడు ఏదో కలవరిస్తూ మధ్య మధ్య ఉలికిపడుతున్నాడు," అన్నది.

"టైఫాయిడ్‌లో అలానే వుంటుంది."

"కావచ్చేమో కాని, నా కెందుకనో ఏమో—మీఇంటిదగ్గర ఒకనాడు పిచ్చిదెవతో పిల్లాణ్ని పట్టుకుందట. అదేమన్నా పిల్లాడికి మంత్రం గింత్రం ఏమన్నా పెట్టిందేమోనని నా కనుమానంగా వుంది,"

"లేదు లేదు, అటువంటిదేమీ జరగలేదు.''

Phone: 39431
5 Lines

*With best compliments*

**BIOCHEMICALS & SYNTHETIC PRODUCTS LTD.,**

**SANATHNAGAR, HYDERABAD-18**

ఆవిడ ఇంకేమీ మాటాడలేదు. క్షణంసేపు వూరుకుని, "ఈ మందును జాగ్రత్తగావాడండి. విటమిన్ డి; పది పన్నెండు చుక్కలు ప్రతిరోజూ పాలల్లో కలిపి ఇవ్వండి," అన్నాను.

"మరి—దీనిఖరీదు."

"నేను కొని తేలేదండి. అప్పుడప్పుడు నాకు శాంపిల్ రూపేణ కొన్నిమందులు వస్తూంటాయి. అందులోది ఇది."

అబద్ధంలోని ఆనందాన్ని నేనింతవరకూ అనుభవించలేదు. ఆవిడ తృప్తిపడినట్లు కనిపించింది.

హరీన్‌బాబు అప్పుడేవచ్చి నాతో, "మీరు రిపోర్టు రాసివ్వనన్నారు. నేనుకూడా మెదలకండా వూరుకున్నాను. ఆ వెంటనే ఆయన్ని ఆలిండియా ఇన్సూరెన్సు ఏజెంట్ 'జగదీశ్ ప్రసాద్' తీసుకెళ్ళి డాక్టర్ ఖగేంద్రనాథ్‌వద్ద—ఫస్టుక్లాస్ రిపోర్టు రాయించి తీసుకుని నలభైవేలకి ఇన్సూరెన్సు చేయించాడు. ఆరిపోర్టును నేను కళ్లారాచూశాను. మీరేమో..." అని గొణిగాడు.

ఆయనభార్య, "చూడండి. పిల్లాడి పక్కమీదికి ఆయిల్ క్లాత్ ఒకటి తీసుకునిరాండి. పక్కబట్టలు మాటిమాటికి తడుస్తున్నయ్" అన్నది.

"సరే—" అన్నాడు ఆయన.

"గ్లూకోజ్‌కూడా అఖరైంది. మరచిపోకండా అదికూడా తీసుకురాండి."

పాపం! లేని సంసారం. ఒక్కడి కష్టంమీద కుటుంబమంతా ఆధారపడివుంది. అతనుమాత్రం ఎన్నని తెస్తాడు? ఇంట్లో పిల్లాడికి జ్వరం. సరైన మందూ, మాకూ లేదు. పుష్టికరమైన పండ్లూ, పాలూ లేవు. ఆవిడ చెబుతున్న మాటల్ని వింటూన్నకొద్దీ నాలో అశాంతి లేచింది. వుండలేక, "ఇక వస్తానండి," అంటూ వచ్చేశాను.

సరిగా అర్ధరాత్రికి హరీన్‌బాబు కొడుకు చనిపోయాడు. ఆ నిశ్శబ్ద నిశీథంలో హృదయవిదారకంగా ఏడుస్తున్న ఆ తల్లి ఆక్రందన మెల్లిగా వినిపిస్తోంది. నిద్ర పట్టనేలేదు. లేచి—వసారాలోకి వచ్చాను. ప్రకాశవంతంగా కనిపిస్తోన్న ఆకాశంలోకి, ఆ దగ్గరలోనేవున్న కార్ఖానా ఫ్యాక్టరీ గొట్టంలోనించి, పిచ్చిదెవరో నవ్వుతున్నట్లుగా—గుప్‌గుప్‌మంటూ పొగ ఆకాశాన్నంటుకునేందుకు పోతోంది.

నేనేదో తప్పుచేసినట్లుగా మనసంతా బాధపడింది. ఆ పిల్లాడి పట్ల నేను చేయవలసిన శుశ్రూష, జాగ్రత్త—సరైన సమయంలో నేను చేయలేదేమో! తడిసిన బట్టలమీద పడుకోవడంచేతా—సరైన పథ్యంలేకా చనిపోయాడు. నిజానికి ఈ కుర్రాడికి టైఫాయిడ్ తగలనే లేదు. వేళకి తిండీతిప్పలూ—సరైన ఆహారం ఇటువంటివి లేక, పేదరికంవల్ల చనిపోయాడు. లోకంలోని అందరి పిల్లలకిమల్లే ఈ కుర్రాడికికూడా మంచి ఆహారం, సరైన చికిత్సా వుండివుంటే, ఈ అన్యాయం జరక్కపోయేది.


Telephone | Regd. Office: 82716
Factory: 45

Telegrams: "SARVARAYA"
RAMACHANDRAPURAM

*With best compliments and good wishes from*

## SRI SARVARAYA SUGARS LIMITED

Regd. Office:
38, Whites Road,
Royapettah,
MADRAS-14.

Factory:
CHELLURU,
Ramachandrapuram
Taluq,
East Godavari Dist.
Andhra Pradesh

Manufacturers of

THE BEST QUALITY CRYSTAL WHITE SUGAR
INDUSTRIAL ALCOHOL
GOLD SPOT SOFT DRINKS

హరీన్‌బాబు తెచ్చిన ఇన్సూరెన్సు కేసు విషయంలో అతను కోరినట్లుగ నేను రిపోర్టు రాసిచ్చివుంటే అందువల్ల నాకు వచ్చే కష్టంగాని, నష్టంగాని ఏమీలేదు. నేను రాసివ్వకపోయినా ఆఖరికి నాలాంటి డాక్టరు ఖగేంద్రుడు రిపోర్టు రాసిచ్చాడు. మరి, నేనా వ్యక్తిపట్ల వూహించిన విషయాలు, ఆలోచనలు, నా ఆశయాలు అన్నీ ఎందుకూ పనికిరానివేనా ?

మధుమేహంతో తీసుకుంటూనే లావుపాటి శరీరంతో, బలహీనమైన హృదయంతో అతనింకా చాలా సంవత్సరాలవరకు బతకొచ్చు ! నేను మంచివాడని భావించి, చూసి, మంచి రిపోర్టు రాసిచ్చినమనిషి రెండురోజులతర్వాత చనిపోకూడదా ? ఆయుష్షును కాపాడడం ఎవరిచేతుల్లో వుంది ? ఎవరి జీవితం ఎంతకాలమో ఎవరికి తెలుసు ? _ హరీన్‌బాబుకు వచ్చేడబ్బును అన్యాయంగా పాడుచేశాను. ఆ డబ్బు చేతిలో వుండివుంటే. కుర్రాడికి కావలసిన మంచి ఆహారం, విటమిన్ డి వగైరాలు ఇచ్చేశక్తి వీళ్ళకివుండేది. సరైన ఆహారం లేకపోవడంచేతనే ఆ కుర్రాడు పోయాడు. అన్యాయంగా ఒక కుర్రాడి ప్రాణం పోయేందుకు నేను బాధ్యుణ్నయ్యాను. ఇందులో నిజంగా నా బాధ్యతవుందా ? నేను చేసినపనిలో ఔచిత్యమనేది వుందా ? _ నిజమేమిటి ?

నా కెప్పుడు నిద్రపట్టిందో తెలీదు. ఏదో మాంచి కలగంటున్నాను. 'ఆమె' వచ్చింది. సన్నని లతల్లాంటి చేతులను నా మెడ చుట్టూవేసి, నన్ను ముద్దుపెట్టుకొని, "నువు చేసింది మంచిపనే ! ఇందులో నువు బాధపడాల్సిందేమీ లేదు. నీ మనసెందుకలా పాడుచేసుకుంటావ్ ?" అన్నది.

దబుక్కున కళ్ళు తెరిచి చూశాను. లోకంమీదికి వెలుగురేఖలు సాచుకుంటూ వస్తున్నయ్. హరీన్‌బా బింట్లోనించి సన్నగా ఇంకా ఏడుపు గొంతుకలు వినిపిస్తూనే వున్నయ్. ఎదురుగావున్న ఫ్యాక్టరీ గొట్టంలోనించి నల్లనిపొగ సుళ్లుతిరుగుతూవుంది.

## 5

నేనేదో రాసుకుంటున్నాను. ఉదయం పదిగంటలు దాటింది. ఆసుపత్రికి వెళ్లాలనే ధ్యాసలేకుండా మనసంతా కవిత్వంలో మునిగిపోయింది. మధురాతిమధురమైన ఆలోచనలు, వూహలు నా హృదయాన్ని ఎక్కడికో లాక్కుపోతున్నయ్.

"బాబూ."

ఆ పిలుపు నన్ను పట్టుకుని లాక్కువచ్చినట్టు చేసింది. తలెత్తి చూశాను. అప్పుడప్పుడు పాలు, పెరుగు తెచ్చి ఇస్తుండే గొల్లమనిషి ! నాకు వళ్లమండింది. "ఏమిటోయ్ ?" అన్నాను.

"మా అబ్బాయి చాలా బాధపడుతున్నాడండి. మా అందరికీ భయంగా వుంది." అన్నాడు వొణుకుతున్న గొంతుతో.

పదిమైళ్ళనించి నా కోసం వచ్చాడు. ఆ ఆదుర్దా, ఆవేదనా అర్థమైంది. జబ్బేమిటో, ఎన్నిరోజుల్నించో అన్నీ అడిగి తెలుసు




కున్నాను. 'రసూల్‌పురం' జమీందారుగారు వాళ్ళ ఇంటికి రమ్మనమని కారు పంపుతున్నట్లుగా టెలిగ్రాం ఇచ్చారు. ఆ కారుకోసం ఎదురుచూస్తూ కూచున్నాను.

"సరే వస్తాన్లే. అర్జంటుగా రసూల్‌పురం వెళ్ళాలి. జమీందారుగారు కారు పంపుతానన్నారు, అందులో వస్తాను నువ్వెళ్ళు," అన్నాను.

వాడు మెదలకుండా ఇంకా అలానే నిలుచున్నాడు. రసూల్‌పురం జమీందారుగారి సంగతి వాడికి తెలుసు. నా టేబిలుమీద టెలిగ్రాం ఇంకా అలానే పడివుంది. నేను ముందుగా అక్కడికి వెళ్లాలి. జమీందారుగారిలా వీడు నన్ను తనవెంట తీసుకువెళ్ళగలుగుతాడా? వాళ్ళలానే ప్రతిసారీ ఫీజు ఇవ్వగలుగుతాడా? బీదవాడు ఫీజు ప్రతిసారీ ఎక్కణ్నుంచి తెచ్చిస్తాడు?

"అక్కణ్నుంచి తిరిగివచ్చేప్పుడు మీ వూరికి తప్పక వచ్చి చూస్తాను. మరచిపోను. నువ్వు ఇంటిదగ్గరే వుండు."

వాడు వెళ్ళిపోయాడు. రాసుకునేందుకు కూచున్నాను.

"బావున్నారా, డాక్టరుగారూ?"

ఎవరబ్బా! తలెత్తిచూశాను. మహేంద్రుడు నిలుచునివున్నాడు.

"బావున్నారా?" ఆయన మళ్లీ అడిగాడు.

"ఆ! అలానే గడిచిపోతున్నాయ్ రోజులు. మీ ఒంట్లో ఎలా వుంటూందండి?"

"ఏం చెప్పమంటారు—? వొంటినిండా దురదలు ప్రారంభమైనయ్, చూడండి."

చూశాను. దురదలింకా ఎక్కువగా ముదరలేదు. కాగితంమీద ఔషధం రాసిచ్చి, "దీన్ని బాగా ఒంటికి రుద్దుతూ వుండండి. నయమవుతుంది. నేనింకా చాలామంది రోగుల్ని చూడాలి. మీరెక్కడదిగారు? భోజనంచేశారా, లేదా?" అని అడిగాను.

మహేంద్రబాబు నవ్వి వూరుకున్నాడు.

"అయితే ఇక్కడే నాతోపాటు కలో, గంజో తాగండి. భజువా అరే భజువా?"

నౌకరు పరుగెత్తుకునివచ్చాడు. వాడికి అన్ని సంగతులూ చెప్పి, "చూడు, బాబుగారికి పైట కుర్చీవెయ్యి. అరె—ఇంకా అలానే నిలబడ్డావేమిటి? వంటాయనతో బాబుగారు ఇక్కడే భోజనం చేస్తారని చెప్పు?" అన్నాను.

నేను రోగుల్ని చూసేందుకు ఎక్కడెక్కడోవున్న వాళ్ళ ఇండ్లకు వెళ్ళాను. ఒకడికి పంటినొప్పి, మరొకడికి టి. బి. ఇంకొకడికి మలేరియా-సన్నిపాతం; ఈ రోగాలకి అంతులేనట్లుంది. ఏరోగమూ లేకుండా ఎవడన్నావుంటే—వాడు తీరని మానసికమైన బాధతో చిక్కిపోతుంటాడు. ఒకాయన చూసేందుకు బాగా లావుగావుంటే, అన్నం అరగడంలేదని అతని అనుమానం. ఏది ఏమైనా నేను డాక్టర్ని గనుక అందరికీ ఏదో ఒక మందు రాసివ్వాలి.


FOR

KELVINATOR

REFRIGERATORS

and

BELAIRE

AIR-CONDITIONERS

CONSULT

**SPENCER & CO., LTD.,**

**Suppliers of Goods for Better Living**

**153, Mount Road, Madras-2**

***Branches Throughout India***

రోగుల్ని చూసి, తిరిగి తిరిగి ఇంటికి వచ్చేప్పటికి ఎండ బాగా నెత్తిమీదికి వచ్చింది. మహేంద్రుడు భోజనంచేసి ఎక్కడికో వెళ్ళాడని నౌకరు చెప్పాడు. నేనుకూడా ఇంత తిని 'రసూల్‌పురం' వెళ్ళేందుకు సిద్ధమయాను. జమీందారుగారి కారుకూడా వచ్చి ఇంటి ముందు ఆగివుంది !

బయల్దేరేముందు ఉన్నిశాలువా తీసుకువెళ్దామని, ఇంట్లోకివెళ్ళి ఎంత వెదకినా కనిపించలేదు. రాత్రికి అక్కడ వుండిపోవలసివస్తే? నౌకరుకూడా అన్నీ వెదికాడు, శాలువా కనిపించలేదు. మాయమైపోయింది. ఇంతకూ ఇంట్లో ఒక ఆడమనిషి వుండివుంటే—అని అనుకున్నాను.

అనుకున్నానో లేదో నా హృదయంలో గూడుకట్టుకుని వుంటున్న 'ఆమె' మొహం చాటుచేసుకుని నవ్వుతూ కనిపించింది...

* * * *

మోటారు బాణంలా దూసుకుపోతూవుంది. ఇది అణుయుగం. అందులో వేగానికీ, యంత్రాలకీ, సైన్సుకీ మానవుడి జీవితం ముడి పడిపోయింది. పూర్వంలా బలంమీద ఆధారపడేరోజులు పోయినయ్. యంత్రాలమీదా, సైన్సుమీదా మానవుడు బతకడం నేర్చుకున్నాడు.

సాయంకాలం కాబోతూండగా కారు 'రసూల్‌పురం' చేరింది.

రసూల్‌పురం జమీందార్ చనిపోయాడు. రెండేళ్ళయింది. సంతానంలేని విధవజమీందారిణి మాత్రం నవనవలాడే యవ్వనంతో ఏకాకిగా తరిగిపోని ఈ సంపదకంతకూ ఉత్తరాధికారిణియై కూచుంది.

జమీందారుగారి గుమాస్తా 'కుంజలాల్' నాకు ఎదురుగా వొచ్చి స్వాగతమిచ్చాడు. ప్రస్తుతం జమీందారీ అంతా ఈయనగారి అజమాయిషీ క్రిందే వుంది; తెలివితేటలవల్ల, బుద్ధిచాతుర్యంవల్ల జమీందారుగారికి ఎక్కువ రాబడి కలిగించగలిగాడనీ, వినయానికి ఆయన పెట్టిన పేరనీ విన్నాను. మోటారునించి దిగానోలేదో, కుంజలాల్ వచ్చి నా పాదాలు ముట్టుకున్నాడు.

"అరెరే," అంటూ వెనక్కుజరిగాను.

కుంజలాల్ నవ్వుతూ, "మీరు బ్రాహ్మణులు. మాకు పూజ్యులు," అన్నాడు.

రసూల్‌పురం రావడం నాకిదే మొదలు : కుంజలాల్‌ని నే నెరుగను. నే నాయనతో, "జబ్బెవరికి ?" అన్నాను.

"లోపలికి దయచేయండి. చాలా అలిసిపోయినట్లున్నారు. కొంచెంసేపు విశ్రాంతి పుచ్చుకోండి. ఆ తరవాత జబ్బుసంగతి మనం మాట్లాడుకుందాం !"

లోపలికి వెళ్ళాను. నాకోసం చాలా అట్టహాసంచేసారు. ఒక నౌకరు నాకోసం కుర్చీవేసాడు. కాళ్ళూ, చేతులూ కడుక్కునేందుకు నీళ్లూ, సబ్బూ, తుండుగుడ్డ, 'టీ', ఫలహారమూ, ఆకులూ, హుక్కా... అన్నీ ఇంకో నౌకరు తయారుగా వుంచాడు. ఇవన్నీ చూసేప్పటికి


**Superior Printing Inks For All Process Of Printing**

**COATES OF INDIA LIMITED**

**33, Sheik Maistry Street, Royapuram**

**MADRAS-13.**

***Also at: * CALCUTTA * BOMBAY * DELHI***

నే నీ యింటికి అల్లుణ్ణనుకుని పొరపాటునచేస్తున్నారేమో నను కున్నాను.

చివరికి కుంజలాల్‌తో, "ఇక రోగిని చూద్దాం పదండి," అన్నాను.

"పదండి, – పదండి," అన్నాడు కుంజలాల్.

"జబ్బెవరికి ?"

"రాణీగారికి."

జమీందారిణిని పరీక్షించాను. అయిదు నెలల గర్భిణిని తేలింది. అంతా బాగానే వున్నారు. భయపడవలసినంత పనేమీలేదు. మరి నన్నెందుకని పిలిచారో నా కేమీ తెలీలేదు. చాలా సేపు ఆలోచించిన తర్వాత నన్ను పిలిపించిన కారణమేమిటో చటుక్కున మనసులో మెరిసింది. రాణీగారు విధవ కదూ ?

"మీ రెంత కోరితే అంత. ఆ పిండం పోయేట్లు___"

ఆ మాట పూర్తిగాకండానే "క్షమించాలి," అన్నాను.

ఏవేవో ఆశలుపెట్టారు. ఇరవై వేల రూపాయలు ఇస్తామన్నారు. నే నేమాత్రం లొంగకపోవడంతో, "సరేలెండి. ఈ సంగతెవరికీ చెప్పకండా వుంటారని ఆశిస్తున్నాను," అన్నాడు.

"తప్పకండా."

ఫీజు పుచ్చుకుని బైటికి వచ్చాను. మోటారు నాకోసం తయారుగావుంది. నమస్కరించి, బండిలో కూచున్నాను. ఈసారి కుంజలాల్ పాదధూళి తీసుకోలేదు. బండి మహా వేగంతో పోతూవుంది.

మనసంతా చీకాకుగావుంది. అనవసరంగా కాలాన్ని వృధాగా గడిపాను.

''బండిని ఆపవోయ్.''

చెప్పడంతోనే ఆపాడు. మోటార్లోంచి దిగాను. ''తిరిగి వచ్చేప్పుడు మీ ఇంటికి వస్తాను'' అని పొద్దున గొల్లవాడికి చెప్పాను. ఇదే వాళ్ళవూరు !

కాలినడకన బయల్దేరానేగాని, మనసు మనసులో లేదు. ఒక కుక్క నను చూసి మొరిగింది. ఆ మొరుగుడు నన్ను మేలుకొలిపింది. గొల్లవాడి యిల్లెక్కడో అడిగి తెలుసుకున్నాను.

ఇంకా లోపలికి వెళ్ళనేలేదు. నా గుండెల్లో ఎవరో గట్టిగా పొడిచినట్లయింది. అంతా ఏడుస్తూవున్నారు. నేను రావడం తెలుసుకుని చనిపోయిన కుర్రవాడి తల్లి గట్టిగా ఏడుస్తూ ''ఇప్పుడా రావడం బాబూ ! మా నాయన వెళ్ళిపోయాడు'' అన్నది.

గుండెలు తరుక్కుపోయినయ్. ఎంత పొరపాటు పనిచేశాను ! సమయానికి వచ్చివుంటే ఈ అపవాదు నామీద వుండేదికాదు. భగవంతుడి దయ ఎలావుండేదో !

## 6

ఆ రాత్రి భోజనం చెయ్యలేకపోయాను. మనసెలానో వుంది.

''బాబుగారూ 'టీ' ఇవ్వమంటారా ?'' అని నౌకరు ఎంతో విన


**హిందీ-తెలుగుకోష్**

35000 Words, Idioms & Proverbs

ఈ డిక్షనరీ హిందీ భాష చదువుకొను విద్యార్థులకు కల్పతరువు. హిందీ భాషలో జ్ఞానము సంపాదించుకొనుటకు. ఉపయోగకరము. హిందీ కఠినపదములకు సులభముగా అర్థమగునట్లు బొమ్మలు చేర్చబడి యున్నవి. సుమారు 700 పుటలుగలది. జాకెట్‌తో రూ. 7-50.

అశోక

**ఆంగ్లేయబోధిని**

పిన్నలకు, పెద్దలకు ఉపయోగకరము. అక్షరాభ్యాసము రానివారు కూడా మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాలబాలికలకు చాలా సహాయపడును. మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు ఉచ్చారణ పలుకురీతి తెలుగులో వ్రాయబడినది. ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు, వ్యాసములు, ఉత్తరములు, సామెతలు, కథలు సులభశైలిలో యున్నవి. సుమారు 600 పేజీలు గలది వెల : రూ. 6.00 పోస్టేజి అదనం.

**హిందీ-తెలుగుస్వబోధిని**

హిందీ భాషను అతిసులభముగా 30 దినములలో నేర్చుకొనవచ్చును. ఇందులో హిందీ పదములకు తెలుగు అర్థములు, తెలుగు పదములకు హిందీ అర్థములు నేర్చుకొనుటకు సులభముగా వ్రాయబడినవి. ఇందులో కథలు, వ్యాసములు, వ్యాకరణము, ఉత్తరములు వ్రాయు పద్ధతులుకలవు వెల : రూ. 2-25 పోస్టేజి వేరు

టాగూర్ పబ్లిషింగ్ హౌస్,

కాచీగుడా చౌరాస్తా, హైదరాబాదు-27.

యంగా అడిగాడు. మంచంమీదకు వెళ్ళి పడుకుని "వద్దు-" అన్నాను.

నిద్రపట్టిన సంగతే నాకు తెలీదు.

మెలకువ రావడంతోనే లేచి చూసేప్పటికి చంద్రుడు అస్తమించబోతున్నాడు. క్షీణిస్తున్న వెలుతుర్లో లోకమంతా ఎవరికోసమో ఆదుర్దాతో ఎదురుచూస్తున్నట్లు వుంది. కొన్ని గంటలు గడిచేప్పటికి ప్రపంచమంతా కోలాహలంతో నిండిపోతుంది! కానీ నిర్జనమైన నిశీథంలోని ఆఖరి ఝామున మెదలకుండా పడుకుని నిద్రపోయే భూమిని చూసి, నా హృదయమంతా కరుణతో నిండిపోయింది. విడవని రోగంతో బాధపడుతున్నట్లుగా వసుంధరాదేవి నిద్రపోతూ వుంది. భూదేవి తాలూకు అభాగ్యమైన విషాదపు నవ్వులా మసక వెలుతురు కనిపిస్తూవుంది.

ఎదురుగావున్న తోటలో తిరిగేందుకు వెళ్ళాను. పారిజాతపుచెట్టు నించి పూలు, జలజలమంటూ రాలుతూవున్నయ్; భూమిమీదున్న గడ్డి మంచుతో తడిసిపోయింది. నిశ్శబ్దమైన ఈ ప్రదేశంలో రాత్రంతా కూచుని ఎవరేడ్చారు? ఎవరు...?

## 7

ఏమేమిటో చెబుతున్నాడు. ఆ మాటలు నాకు బావుండకపోయినా వింటున్నాను.

"మీరు నన్నెరుగరు కానీ నళినిబాబు మాకు బాగా తెలుసు! ఆయన నాకు బావమరది! అంటే మేనత్త కొడుకన్నమాట. పైగా 'పూర్ణియా జిల్లా'లోని జడ్జీలంతా నాకు బంధువులే! ఈ వూళ్ళోని మిల్లు మానేజరు సర్వేశ్వరబాబు మా చిన్నాయన మామగారవుతారు. ఒకసారి నేను మీ వూరికూడా వచ్చాను. పందొమ్మిదివందల పన్నెండునాటి మాట! అప్పుడు మీరు చాల చిన్నవారు. 'బ్రహ్మపురం'లో మంచి పేరు సంపాదించిన డాక్టరు మా చిన్నాయన తమ్ముడికి బావమరది. ఇంకా ఎంతోమంది నాకు తెలుసు! ఇక్కడి కమీషనర్‌గారి దగ్గరున్న 'కాళీశంకర్' బాబున్నాడే ఆయన్ని నేను పెదనాన్నగారని పిలుస్తుంటాను. 'హరిహరపురం' ఇనస్పెక్టరు మీకు తెలుసుననుకుంటాను; ఆయన మా మామగారికి మామగారవుతారు. మీ వీధిలోని జీవనబాబు..."

విసుక్కుంటూ "ఇంతకీ మీకు కావల్సిందేమిటో చెప్పారుకాదు" అన్నాను.

"ఆ...ఆ...చిన్న అవసరం వచ్చింది. డాక్టరు ఖగేంద్రుడు సామాన్య గృహస్తుకెవరూ ఇవ్వలేనంత డబ్బడిగాడు. మీరు చాలా దయామయులని..."

"మీ పనేమిటో చెప్పండి."

"ఒక సర్టిఫికెట్టు కావాలి. ఖగేంద్రుడు మా మేనత్త కొడుకు; ఈ ఆసరాతో ఆయన దగ్గరకు వెళ్ళాను. కానీ, బుద్ధివచ్చింది.


*For your requirements of*

**Book Face, Job Types, Lead & Lead Rules casted on "*KOIKE*" Automatic Type Casting & Automatic Strip caster Machines.**

**AND**

**Our Speciality in Sharpening Knives on Automatic Grinding Machine.**

*Contact:*

PHONE: 75970

***VIJAY TYPE FOUNDRY***

**8-3-277, Market Street, (Near Police Station)**

**SECUNDERABAD - A. P.**

ఏం చెప్పను? పదహారు రూపాయ లడిగాడు. పదహారు రూపాయలకుగాని ఆయన 'సర్టిఫికెట్' యివ్వడట! చూడండి. ఆయన డాక్టరా లేక దోపిడి మనిషా?''

అంతా విని, "క్షమించాలి. అబద్ధపు సర్టిఫికెట్ మాత్రం ఇవ్వలేను'' అన్నాను.

"అబద్ధమా? అబద్ధ మెలా అవుతుంది? నేను మీతో చెప్పేదంతా అబద్ధమనుకుంటున్నారా?''

"అబద్ధమనికాదు. నిజమైతే కావొచ్చు కాని, మీ మాటల్ని విని నేను సర్టిఫికెట్ ఇవ్వలేను. మన్నించండి."

కొంచెంసేపు మెదలకండా వూరుకున్నాడు. గుబురుగా వున్న అతని కనుబొమ్మలూ, చెవులమీది వెంట్రుకలూ నిక్కబొడుచుకుని వున్నయ్.

క్షణంసేపు ఆయన నవ్వి, "ఇటువంటి ఆపదసమయంలో మీరు నాకు సహాయం చేయకుంటే ఇక సహాయం చేసేదెవరు?'' అన్నాడు.

''ఏంచేయమంటారో మీరే చెప్పండి. అసమర్థుణ్ని!"

"సరే మీకు ఫీజు ఇస్తాన్లెండి. నా కేదోఒకటి మీరే చేసిపెట్టాలి. గుమాస్తాపని చేసుకుంటూ ఎలానో కాలం గడుపుకుంటున్నాను."

''క్షమించాలి. సర్టిఫికెట్ మాత్రం నేనివ్వలేను."

''పోనీండి. మీరడిగినంత డబ్బిస్తాను. ఎంత ఇవ్వమంటారో చెప్పండి?"

"డబ్బుసంగతి కాదు. నేనిటువంటి సర్టిఫికెట్లు రాయను.''

"అయితే మీకేం కావాలి? నా గుమాస్తాగిరి పోయినా ఫర్వాలేదన్నమాట.''

"మీ అభిప్రాయం నా కర్థంకాలేదు!"

"నేను మా కంపెనీకి ఒక అర్జీని పంపుకున్నాను. ఇక్కడికి వచ్చింతర్వాత నేను జబ్బులోపడ్డాను. ఒక నెలరోజులపాటు శలవు కావాలని రాసాను. అక్కణ్నించి 'అటువంటప్పుడు ఒక మెడికల్ సర్టిఫికెట్ పంపించు' అని జవాబు వచ్చింది. నేను సర్టిఫికెట్ పంపించకపోతే, నా గుమాస్తా నౌకరీ వూడిపోతుంది. ఇప్పుడు నేనేం చెయ్యాలో మీరే చెప్పండి. ఈ వూళ్ళో డాక్టర్లు ఇద్దరే వున్నారు. ఒకరు మీరూ, రెండోది ఖగేంద్రుడు గారు! ఖగేంద్రుడు నాకు అందేట్లు లేదు; మీరేమో వివేకమనీ, నీతనీ కొన్ని నియమాలు పాటిస్తారు. చాలా ఇబ్బందిలో పడిపోయాను,'' అని ఆయన నావేపు చూసాడు.

భజువావచ్చి, "మీకోసం ఎవరో ఇద్దరు వచ్చి బైటకూర్చున్నారు," అని చెప్పాడు.

"నా విషయం మీరింకొకసారి ఆలోచించండి" అని అతనన్నాడు.

"క్షమించాలి."



ఒక నిట్టూర్పు విడిచి, ఆయనలేచి కొంచెందూరం వెళ్ళి తిరిగి వచ్చి, "నేను జబ్బుమనిషిని కానని మీరనుకోకండి; నేను నిజంగా జబ్బుతో వున్నాను! ఆ కారణంతోనే విశ్రాంతి తీసుకోవాలని శలవు పెట్టాను. ఐనా ఇంగ్లీషు మందులు నేనెప్పుడూ తినలేదు. నా దగ్గర హోమియోపతి పెట్టెవుంది. నాకు నేనే చికిత్స చేసుకుంటాను. అటువంటప్పుడు 'సర్టిఫికెట్' నాకు నేనే రాసుకుంటే ఏమవుతుంది? చెప్పండి. ఖగేంద్రుని దగ్గరికే వెళ్ళమంటారా? ఆ మనిషి మహాలోభి. పని గడుపుతాడు గాని, రెట్టింపు లాగుతాడు. అదే నాకు కష్టం," అన్నాడు.

హఠాత్తుగా నా చూపులు అతని శాలువామీద పడినయ్. అది నా శాలువాలానేవుంది. చూస్తూవుండిపోయాను.

నా చూపుల్నిబట్టి అతను, ''ఏమిటిలా చూస్తున్నారు డాక్టరుగారూ? వులన్ శాలువానా? శాలువ మూలకంగానే డబ్బు నిన్ననే ఖర్చయింది, లేకపోతే ఖగేంద్రుడితోనే సర్టిఫికెట్ రాయించేవాణ్ని. పన్నెండు రూపాయలకు చాలా చవకగానే దొరికిందిలెండి, అరవై రూపాయలకు తక్కువవుండదు."

"కాదు డెబ్బై అయిదు-"

''అంత ఖరీదు చేస్తుంది..."

''అయితే మీరు దీన్ని ఎక్కడకొన్నా రేం?''

''ఆ నల్లమందుబాబు మహేంద్రుడు మీకు తెలుసుగదండీ. అతని దగ్గరే కొన్నాను. ఆయన నాదగ్గరకు వచ్చి 'చాలా ఇబ్బందిలో వున్నాను. ఈ శాలువా వుంచుకొని పన్నెండు రూపాయలు ఇవ్వు' అని అన్నాడు. నాకూ ఆశ కలిగింది; కొన్నాను. అయితే యిందులో ఏమన్నా మోసముందా ఏమిటి?"

''లేదు. లేదు.''

వులన్ శాలువా కప్పుకొని అతను వెళ్ళిపోయాడు. చలిలో వణుకుతూ నే నుండిపోయాను. పోలీసుస్టేషనుకి రిపోర్టు చేద్దామని నాకులేదు.

నా మనసులో ఎవరో, "పోలీసుస్టేషనుకు కబురు చేయకండా వుండడం న్యాయాన్ని అతిక్రమించినంత తప్పు. న్యాయానికి విరుద్ధంగా నువు ఒక ప్రక్క ప్రవర్తిస్తూనే వున్నావ్‌కదా! అటువంటప్పుడు ఆ మనిషికి ఒక సర్టిఫికెట్టు ఇవ్వలేవూ? ఆలోచించు, అతడుకూడా ఎంతో సంతోషిస్తాడు. నీకూ కొంత డబ్బు గిట్టుబాటవుతుంది. నిజానికి అతను జబ్బుతోనే బాధపడుతున్నాడు. ఈ ఇంగ్లీషుమందులు అతనికి పడవేమో!" అన్నాడు.

అయినా నే నా మాటలకి లొంగిపోలేదు.

భజువా వచ్చి, "మీకోసం బైట ఇద్దరు కూచుని వున్నారండి," అన్నాడు.

# 8

గదిలోనించి బైటకు రావడంతోనే కాబూలీతో మాట్లాడటం తటస్థపడింది. అతను సలాంచేసి తనకు 'సిఫిలిస్' (వేడి) జబ్బని ఏమేమో చెప్పి నాదగ్గర మందు తినేందుకు వచ్చానని అన్నాడు. అతనికి చీటి రాసిచ్చి పంపాను.

ఆ తరవాత ఒక బెంగాలీ మహాశయుడు ముందుకు వచ్చి, "తమతో కొంచెం రహస్యంగా మాట్లాడాలి," అన్నాడు.

"సరే_"

ఆయన తన రహస్యమంతా చెప్పి, "మీ అభిప్రాయ మేమిటి?" అని అడిగాడు.

"మీకు 'సిఫిలిస్' తగిలిందనుకుంటాను."

"ఎలా తగిలిందంటారు?"

"అది మీకే తెలియాలి," అన్నాను.

మళ్లీ కొంచెంసేపు ఆలోచించి, "మీకు ఇతరత్రా ఆడవాళ్ళతో తిరిగే అలవాటేమన్నా వుందా?" అని అడిగాను.

ఆయన నాలుక కరుచుకొని, "రామ రామ," అన్నాడు.

"అయితే మీ రక్తాన్ని పరీక్షించాలి."

"అలానే చేయిద్దాం...ఐతే, ఇతర్ల అంగవస్త్రాలు కట్టుకున్నా, గోచిపాతలు పెట్టుకున్నా ఈ జబ్బు వస్తుందాండి?"

"ఎందుకు రాకూడదు?"

"మరి నన్నేం చేయమంటారు?"

"చెప్పాను కదా, రక్తంపరీక్ష చేయించండి. అంతవరకు నేనొకమందు రాసిస్తాను. దాన్ని తింటూ వుండండి."

చరిత్ర ప్రసిద్ధిపొందిన ఆ బెంగాలి మహాశయుడు శలవు తీసుకొని వెళ్తూ, "మీ ఫీజును మా గుమాస్తాతో పంపిస్తాను," అని చెప్పి వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత ఒక మార్వాడీ సేటు వచ్చాడు. చికిత్స పేరుతో చాలాకాలం ఈ రకాన్ని పిండవచ్చు. కానీ, నాకేం దుర్బుద్ధి పుట్టిందో సాధారణమైన మందును రాసిచ్చి పంపించాను.

ఆ వీధిలోనేవున్న హారాన్‌బాబు హఠాత్తుగా వూడిపడినట్లు లోనికి వస్తూనే, "డాక్టరుగారూ! కొంచెం ఏదైనా ఏర్పాటు చేయండయ్యా! నా శక్తికి మించినపనైపోతూంది. రానురాను నా పరిస్థితి మరీ భయంకరంగా మారుతూవుంది," అన్నాడు.

"ఏం జరిగిం దేమిటి?"

"నిన్నరాత్రి నా భార్యారత్నం మళ్లీ ఇంకో కన్యారత్నాన్ని ప్రసవించింది. దీనితో ఇప్పటికి అయిదు! ఏదైనా ఉపాయం చూడండి, బాబూ! మీ రేమీ ఆలోచించకపోతే నేను పాతాళలోకానికి పోవాల్సిందే! ప్రస్తుతం గర్భనిరోధకాలు చాలామంది వైద్యులు వాడుతున్నారు. అటువంటి మందును మీరుకూడా నాకు రాసిచ్చి పుణ్యం కట్టుకోండి."

"అంత గ్యారంటీగా యిచ్చే మం దేమీలేదు."

"మీరు నన్నొక మూర్ఖుడికింద జమకడుతున్నా రన్నమాట?"

"భలేమా టన్నారు. మిమ్మల్ని మూర్ఖులని ఎవ రంటారు? ముప్ఫైరూపాయలు సంపాయించే కుర్రాడికిచ్చి, అమ్మాయిని పెండ్లి చేస్తేసరి. మీ కాతర్వాత బాధేమీ వుండదు?" అన్నాను.

"చేసుకునేవాళ్ళు దొరకవద్దండి?"

"అలా అనుకుంటే పిల్లలు పుట్టడంతోనే ఎవరికన్నా ఇవ్వండి, లేదా _ పారవేయండి."

"అంటే?"

"అంటే ఏముంది? ఎక్కడో, ఎందులోనో పారవేయడమే!"

"మీ మాటలు చాలా బావున్నాయండి. ఇలా అయితే ప్రపంచంలోనించి మానవజాతే నాశనమైపోతుందండి."

"పోనీయండి. ఇందువల్ల వచ్చేనష్ట మేమీలేదు. అలా జరిగిననాడు మనదేశంలో అడుక్కుతినే వాళ్ళసంఖ్య కొద్దిలో కొద్దిగానన్నా తగ్గుతుంది. ప్రజలకి కరువు వస్తుందనే భయంగాని, దేశంలో ఆహారం చాలదనే ప్రశ్నగాని వుండదు."

హారాన్ నవ్వి, "అందుకనే మీ రింతవరకూ పెండ్లి చేసుకోకండా వున్నా రన్నమాట! అవున్లే, మీపని చాలా జోరుగావుంది. కుప్పకుప్పలుగా సంపాయిస్తున్నారు. ఎలా మాట్లాడినా చెల్లుబడవుతుంది...ఇక ఈ సంవత్సరమన్నా పెండ్లి చేసుకోండి. మీకు పుట్టే పిల్లాడు అడుక్కు తినవలసిన గతివుండదు," అన్నాడు.

అతని మనసుకు నొప్పి తగిలినట్లు గ్రహించి, "మనందరి పరిస్థితీ ఒక్కటేనోయ్," అన్నాను.

"డాక్టరుగారూ, ఇవాళ మీ రక్తం ఎందుకనో మహా ఆవేశంతో పొంగుతూవుంది. ఏదైనా అంటారు. భవిష్యతుని గురించి మీరు

ఆలోచించడంలేదు. దూరంగా ఆలోచించండి. పిల్లలులేని మనిషి బతుకు ఇసుక ఎడారివంటిదని తెలుసుకునేరోజు మీకు రాకపోదు."

పోస్టుజవాన్ ఉత్తరాలు ఇచ్చి వెళ్లాడు. మూలల్లో పసుపు రాసున్న ఉత్తరం పుచ్చుకుని చూశాను. ''పెండ్లి పిలుపు,'' ఎర్రని కవరుమీద బంగారు అక్షరాలు కనిపించినవ్.

వివాహం చేసుకుంటూవుంది ఎవరు? – నన్నాహ్వానించే దెవరు?

ఉత్తరం విప్పి చూశాను.

''శ్రీమాన్ జయరాందాసుగారి పుత్రుడు 'శ్రీ గోపాల్‌దాసుకు' శ్రీ హరిదాస్‌గారి సుపుత్రి 'చంచలాదేవి' నిచ్చి, వివాహం జరప డానికి సుముహూర్తం నిశ్చయమైంది. ఈ వివాహమహోత్సవానికి తమరు సకుటుంబ పరివారంగా విచ్చేయాలని ప్రార్థన."

ఈ గోపాల్‌దా సెవరు?

కవరు విప్పి చూశాను. అందులో ఇంకొక ఉత్తరం వుంది.

''డాక్టరుగారూ! నన్ను మీరు మరిచిపోలేదనుకుంటాను. నేను, నా భార్యను చికిత్సకోసం మీ దగ్గరికి తీసుకవచ్చాను. నా భార్య ఎవ రంటారా? 'నందగోపాలా, నందకిశోరా!' అని పాట పాడుతూ పిచ్చిదైపోయింది. మీ కిప్పుడు జ్ఞాపకం వచ్చిం దను కుంటాను. నెలరోజుల క్రితం ఆమె ఆత్మహత్య చేసుకుంది. నేను రెండోపెళ్ళి చేసుకుంటున్నాను. మీ ఆశీర్వాదాలు కావాలి. వీలుంటే తప్పక దయచేయండి,'' అని వుంది.

అయితే ఆ సంతానహీనురాలు ఆత్మహత్య చేసుకుందా? పీడ వొదిలింది. లోపలికి వెళ్దామని లేచాను.

''అయితే మీరు వెళ్తున్నారా?" అని హారాన్ అడిగాడు.

నా మన సేమీ బావుండలేదు. పిల్లలు పుట్టకండా గర్భనిరోధకా నికి మందివ్వమని ఇతడి బాధ–పిల్లలకోసం పిచ్చిదైపోయిన భార్య ఆత్మహత్య చేసుకుంటే, గోపాల్‌దాస్ రెండో పెళ్ళిప్రయత్నం ఆలోచిస్తోన్నకొద్దీ మనసు బాగా పాడైపోయింది. ఆయనవేపు చూస్తూ, "నా కధికారం వుంటే ఏం చేస్తానో తెలుసా?'' అన్నాను.

"ఏం చేస్తారేం?"

''అందర్నీ తుపాకీ గుండుకు ఎరచేస్తాను. నిలుచోపెట్టి కాల్చి చంపేస్తాను,'' అని లోపలికి వెళ్ళిపోయాను.

నా మన సేమీ బావుండలేదు. ఎన్నెన్నో ఆలోచనలు తిరిగి నవ్. ఆఖరికి చంచల తండ్రి హరిదాసుపేర గోపాల్‌దాసుకు ఆయన కూతుర్నిచ్చి పెళ్ళి చేయవద్దనీ, అతనికి మహాభయంకరమైన గనేరియా రోగం వుందనీ, టెలిగ్రాం ఇద్దామనుకున్నాను.

కానీ, ఏమీ చేయలేకపోయాను. నా ఉలన్ శాలువాని గురించి పోలీసులకు ఏ విధంగా రిపోర్టు చేయలేకపోయానో ఆ విధంగానే ఆయనకికూడా ఉత్తరం రాయలేకపోయాను.

నా వివేకంమీదా, నా నైతికశక్తిమీదా నా కెంతో గర్వంవుంది. కాని, ఏం లాభం?

## 9

'సర్ –ర్రు' మంటూ ఓ కారువచ్చి ఇంటిముందు ఆగింది.

అరే! ఇది రసూల్‌పురం కారేనే! అప్పటి డ్రైవరే అతను; కారులోంచి దిగుతూ 'సలాం' చేసి అతను నాకు ఉత్తరం ఇచ్చాడు.

కవరుచించి చదివాను, "...ప్రమాదకరమైన స్థితిలోవుంది. పరిస్థితులేమీ బావుండలేదు. ముఖ్యంగా మీరు రావడం చాలా అవ సరం. ఈ ఉత్తరం అందడంతోనే బయలుదేరి రండి–కుంజలాల్.''

అక్కడికి వెళ్ళడంతోనే తెలిసిన సంగతు లేమిటంటే – నేను నీతికీ, గౌరవానికి సిద్ధాంతరీత్యా చేయని పనిని, సాధారణమైన ఒక నర్సు చేసిందట కానీ దాని ప్రతిఫలంమాత్రం చెప్పేందుకు వీలు లేని విధంగా మారింది. రాణీగారు మృత్యుముఖంలో వున్నారు.

"మీ రీమెను ఏ విధంగానన్నా బ్రతికించాలి, డాక్టరుగారూ," అని కుంజలాల్ వినయంగా ప్రాధేయపడ్డాడు.

రాణీగా రిప్పుడు ఒకరోగి! నా నీతికి బాధేమీవుండదు. రోగిని బ్రతికించడం ప్రతివైద్యుడికీ పరమధర్మం!

''సరే. యధాశక్తితో పనిచేస్తాను. కొన్నిమందులు రాసిస్తాను. ఈ మందుల్ని పట్టణంనించి వెంటనే తెప్పించండి,''

''ఇప్పుడే తెప్పించమంటారా?''

''ఆఁ''

వెంటనే కారు పట్టణంవేపుగా బయల్దేరింది!

ఇంకో కొత్త ఉపద్రవ మేమీలేకండానే రాణీగారిప్రాణాలు రక్షించ బడినవ్! నాకున్న వైద్యంలోని నైపుణ్యమూ సార్థకమైంది. కానీ, ఈ కేసును మొదట్నించీ నా చేతుల్లోకి ఎందుకని తీసుకోలేక పోయాను? ఆ పసిగుడ్డు బ్రతకలేదు. సమాజానికి పనికిరాని దా న్నెవరు రక్షిస్తారు?

మొదట్నించీ ఆమెకు నేను మందు ఇస్తునట్లయితే రాణీగారికి ఈ స్థితి వచ్చేదేకాదు. శిశువు పోవడమేగాక, తల్లికూడా ఎగిరిపో యేదే! ఏమేమిటో అనవసరమైన ఆలోచనలు.

కారులో ఇంటికితిరిగి వస్తూన్నపుడు, మా వైద్యుల మనస్తత్వం ఎందుకిలా ఆశ్చర్యకరంగా మారిపోతుంటుంది, అని ఆలోచించాను. తెలిసీ, తెలీని మిడిమిడిజ్ఞానంతో బరువును తలపై పెట్టుకొని, మేమీ రోగుల సంతచుట్టూ తిరుగుతూ వుంటాము. పైగా, దేన్ని వివేకమూ, సిద్ధాంతమూ అని మే మనుకుంటామో అది ఒక మోస మనీ, అబద్ధమనీ తెలుసుకోలేము. ఎందుకంటే, ఒకరకమైన వివే కాన్నీ, సిద్ధాంతాన్నీ ప్రజలమీద ప్రయోగించేందుకు తయారవుతూ వుంటాంకదా! ఏది అన్యాయమో దాన్ని సిద్ధాంతంతో ముడిపెట్టి ప్రజల మీద రుద్దేందుకు ప్రయత్నిస్తాం.

మానవజాతి మొట్టమొదట్నించీ, అర్థయుక్తి సంబంధమైన ఆలోచనలతో స్త్రీజాతిని, చనిపోయిన భర్తశవాలతో పాటు అగ్నిలో దుమికించింది. గంగానదిలో తమ సంతానాన్ని తోయించింది. పసి గుడ్డుల్ని పెట్టెలోపెట్టి గంగానదికి అర్పించింది. ఈనాడుకూడా అటువంటి వివేకంతోనే నరబలిని మానవజాతి చేయిస్తుంది. విధవల్ని ఉపవాసముంచి, శరీరాన్ని కుష్కించజేయడమేకాక, జబ్బుతో బాధ పడుతున్నప్పుడు కూడా మందూ, మాకును ఇప్పించేందుకు ఇష్ట పడడంలేదు. ఎప్పుడూ భగవంతుడి సేవ జేయమనీ, ఆయన్ని వేడుకోమనీ అంటుంటుంది. ఇటువంటి వివేకమే మా డాక్టర్లను కూడా పశువుల్నిగా మార్చింది.

ఐనా మేమేం చేయగలుగుతాం? నిజానికి మా సమర్థత ఎంత? ఏ రోగిమీద మా శక్తి నంతటినీ ఉపయోగించి మందుమీద మందు మారుస్తూ, మలమూత్ర రక్తాదులు పరీక్షించినా ఆ రోగితాలూకు రోగచిహ్నమేమీ బయటపడకపోవచ్చు! కర్మంకాలి జబ్బుతాలూకు రోగం నిర్ధారణయి నప్పుడు, ఆ జబ్బును నయం చేయలేకపోవచ్చు! అప్పుడప్పుడు రోగం తెలియకపోయినా జబ్బు నయంకావచ్చు!

ఇందువల్ల మేమంతా నిస్సహాయులమని ఒకవేపు రుజువు అవుతూనేవుంది. అటు రోగి, 'డాక్టరుగారు నా ప్రాణాల్ని జేబులో పెట్టుకుని తిరుగుతూ వున్నాడు,' అని అనుకుంటాడు.

ఇంటికి వచ్చేప్పటికి రాత్రి తొమ్మిదిగంట లయింది. మోటారు దిగి గుమ్మంలో కాలుపెట్టేప్పటికి ఒకామె ముందుకు వచ్చి నమస్కరించింది.

ఆశ్చర్యంతో "ఎవరూ?" అన్నాను.

తలవొంచుకుని, "నేను ఆస్మానీనండీ," అన్నది.

"ఏం కావాలి!"

"ఏమీవొద్దు. తమ దర్శనం కోసం వచ్చాను."

"లోపలికి రండి."

ఆమె నా వెంటే లోపలికి వచ్చింది. ఆమెను గుర్తుపట్ట లేక పోయి చివరికి, "మిమ్మల్ని గుర్తుపట్టలేక పోతున్నాను,'' అన్నాను.

"మీరు నన్ను గుర్తుపట్టలేదా? రెండునెలలక్రింద ఒక సాయంకాలం మీ దగ్గరికివచ్చాను. నా వొంటినిండా మచ్చలున్నయ్! ఒక రూపాయిస్తూ, మీరు నా కొక చీటీ రాసిచ్చారు. గుర్తుకు వచ్చిందనుకుంటాను.! ఆ మందుతోనే నా జబ్బంతా పోయింది. భగవంతుడు మీకు నూరేళ్ళాయు విచ్చాలి. ఇప్పుడింకా న న్నామందును తినమంటారా; వద్దంటారా?"

నా కాశ్చర్యం కలిగింది. నేనా చీటీముక్కను ఆలోచించకండానే రాసిచ్చాను. దానికి జరిగిన ప్రతిక్రియను చూసేప్పటికి నా నోటినించి మాట పెగిలి రాలేకపోయింది. మాటలకక్కడా అందని ఇంత అపరూపమూ, విస్మయమైన ఇంత సౌందర్యమూ ఆరోగం లోపల దాక్కునివుండడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

"సరే! ఇంకొక సీసాని కొనుక్కుని ఆ మాత్రల్ని తిను. నీదగ్గర డబ్బుందికదూ!...నువ్వెక్కడుంటున్నావ్?"

"రంగబజారులో వుంటున్నానండి! నా దగ్గరిప్పుడు డబ్బుంది. కొనుక్కొని తింటాను."

ఆమె వేశ్యావృత్తిలో బతుకుతుందని స్పష్టమైంది. ఇప్పుడామెకు యవ్వనం, రూపం-సౌందర్యం అన్నీ ఉన్నాయి. జీవితంలో ఇక బాధపడవలసిన పనిలేదు.

ఆస్మానీ వెళ్ళిపోయింది.

నేను నా వివేకాన్ని వ్యంగ్యంగా "ఈ పని మంచిదేనా? మానవ రూపంతో కూడుకునివున్న అగ్నిజ్వాలని సమాజం మధ్యలో వొదిలి పెట్టి, మంచి సత్కార్యమే చేసావు కదూ? ఆరిపోయేందుకు సిద్ధమైన అగ్నిశిఖకు ప్రాణంపోసి బ్రహ్మాండమైన అగ్నికణాన్ని సమాజంమీదకు వొదిలివేసావు. మంచిపనే చేసావుకదూ?" అని అడిగాను.

ఎక్కణ్ణుంచో హారాన్ వచ్చాడు. ఆయన కూర్చుంటూనే, "హరీన్‌బాబుతో మీకు పోట్లాట వచ్చిందా ఏమిటి?'' అని అడిగాడు.

"లేదే? ఏం? ఏంజరిగిందేమిటి?''

''ఆయన మీ విషయంలో చాలా చెడ్డగా ప్రచారం చేస్తున్నాడు. వాళ్ళబ్బాయి జబ్బులో వున్నప్పుడు, మెడవంచి దమ్మిడీలతో సహా డబ్బు గుంజుకున్నారట! డబ్బు ఇవ్వలేని స్థితికతను వచ్చేప్పటికి బిడ్డను చూడ్డానికి వెళ్ళడమే మానివేసారట! వాళ్ళబ్బాయి మీ చేతుల్లో ఇరుక్కుని సరైన చికిత్సలేక చనిపోయాడట!''

"హరీన్‌బాబు ఇలా అంటున్నాడా?"

"ఔనండి. ఔను! ఒకనాడు ఖగేంద్రుడి దగ్గర కూర్చుని, ఒకటో నెంబరు మోసగాడని, డాక్టరుపేరుతో ప్రజల ప్రాణాల్ని తీసే యముడనీ, దగాకోరనీ ఏమేమో వాగుతున్నాడు."

నేను నవ్వి వూరుకున్నాను.

హారాన్ మాత్రం ఆగకండా "మీ ప్రవర్తన ప్రస్తుతం ఏమీ బావుండలేదట. నీతిలేని మనిషిలా ప్రవర్తిస్తున్నారట. మర్యాదస్తుల ఇండ్లకు మిమ్మల్ని పిలవడం మంచిది కాదట!..."

నా వంట్లో నిప్పుశగలు భగ్గుమని లేచాయి. ఆ మాటలు పూర్తి కానీకండానే, "ఐతే నీతిలేని మనిషినైనందుకు ఆయన్ను నే నేం చేసాను?" అన్నాను.

"రంగబజారులోని వేశ్య ఎవరో ప్రతిరోజూ సాయంకాలం పూట మీ దగ్గరకు వస్తూండడం హరీన్‌బాబు తన కళ్ళతో చూసాట్ట! వయసులోవున్న మంచి ఆడదాన్ని పని మనిషిగా మీరు కుదుర్చుకున్నారట! అంతకుముందు మీ దగ్గర మగవాడొకడు పని చేసేవాడట. నిజమేనా?"

"అవును, ఈ పనిమనిషి అతని పెళ్ళామే! వాడేదో పనిమీద

వూరికివెళ్తూ శలవు పుచ్చుకుని పెళ్ళాన్ని తన పనికి పురమాయించాడు. నే నామెను కుదుర్చుకోలేదే."

"మరి మీకు వంటెవరు చేస్తున్నారు?"

"ఇప్పుడదే వంట చేస్తూవుంది."

"మీరు చెప్పేది నిజమేనా ఏమిటి? ఆమె చేతికూడు మీకు పనికి వస్తుందా?"

"ఆమె భర్త చేతికూడు పనికివచ్చినప్పుడు, ఆమె చేతి కూడులో దోషమేముంది?"

కొంచెంసేపు హారాన్ మెదలకుండావూరుకుని, "డాక్టరుగారూ, మీరు చెప్పే కారణం బావుండలేదు. మగవాడి మనసు చాలా తేలికది! ఎటుపడితే అటు వూరికనే తిరుగుతుంది. మనసు మారడానికి ఎంతకాలం కావాలి?" అని అన్నాడు.

"మీ రన్నది నిజం, మగవాడిమనసు వూరికనే మారుతుంది!"

"ఏమిటంటారు?" నా మాటలు అర్థంకానట్లు విచిత్రంగా నా మొహంలోకి చూసాడు.

"మారుతుందంటాను. మగాడిమనసు వెన్నలా కరిగిపోతుందంటాను. మీ రేమీ గాభరాపడాల్సిన పనిలేదు. నిజమే! ఈ క్షణంలో నా మనసు మారుతూనేవుంది. మారిపోయి ఏం చేయాలనుకుంటుందో తెలుసునా? మీ మొహంమీద గట్టిగా నాలుగు గుద్దాలనిపిస్తుంది. ఐనా నేను బలవంతంగా ఆపుకుంటున్నాను. ఈ విధంగానే నే నెన్నోసార్లు ఆపుకుంటున్నాను. తెలిసిందా?"

"మీ మనసులో అప్పు డప్పుడు నా మొహంమీద గుద్దాలనిపిస్తుంటుందా? నే నేం తప్పుచేసాను?" అన్నాడు తెల్లబోతూ.

"ఈ శుభసందేశాన్ని అంతదూరంనించి మోసుకువచ్చి నాతో చెప్పేంత అవసరం మీ కెందుకు కల్గింది? అక్కడి సంగతులు ఇక్కడ చెప్పలేకండా వుండలేరా? పనికిమాలిన విషయాలు చెబుతూ నా టైమును అనవసరంగా పాడుచేయడానికి నేను మీ కేం అపకారం చేసాను? పిలవక పోయినా మీ ఇంటికివచ్చి మందూ, మాకూ డబ్బు తీసుకోకండా ఇస్తున్నందుకా? మీతో స్నేహం చేస్తున్నందుకా?

"మీరిలా కోప్పడతారనుకోలేదు. మీమీద నా కెంతో ప్రేమా, గౌరవం వున్నాయి గనుక చెప్పాను. లేకపోతే, నా కేం పని?"

"అయితే ఇక శలవిప్పించండి," అని అక్కణ్నించి లోపలి గదిలోకి వెళ్ళిపోయాను.

ఇల్లంతా నిర్మానుష్యంగావుంది. పక్క చిందర వందరగా పడుంది. తలగడదిండ్లవద్ద ఒక పుస్తకం సగం తెరిచుంది! గాలికి పేజీలు టెపటెపమని కొట్టుకుంటున్నాయ్. కిందున్న పళ్ళెంలో టీ గ్లాసు దొర్లిపోయింది. గ్లాసులోని టీని ప్రొద్దున్నే త్రాగి గదికి తాళంవేసి రసూల్పురం వెళ్ళాను. పనిమనిషిదేమీ తప్పులేదు. ఎదురుగా స్వామీ వివేకానందుడి పటంమీద ఒక బల్లి తన తోకను ఆడిస్తూవుంది. మహాత్మాగాంధీ పటంమీదకూడా ఒక బల్లికూచుని వుంది. అదికూడా తోక ఆడిస్తూవుంది.

ఆ పుస్తకం తీసుకుని మడతకుర్చీలో కూచున్నాను. పుస్తకం విప్పేటప్పటికి ఓ పదిరూపాయల కాగితం నా వొడిలోపడింది. అందులో పెట్టి ఎప్పుడు మరిచిపోయానో ఏమో! పుస్తకం మీదకు మనసు పోవడంలేదు. ఆకాశంమీద చంద్రుడు మేఘాలతో దాగుడు మూత లాడుకుంటున్నాడు.

"డాక్టరుగారూ?"

"ఎవరూ? లోపలికిరాండి!"

"అరే! హరీన్ బాబే! ఏమిటండీ ఇలా వచ్చారు?" అన్నాను.

"మా ఇంటికి మీరు ఒకసారి రావాలండి. ఎందువల్లో, ఏమో, మా ఆడాళ్ళు కడుపునొప్పితో బాధపడుతున్నారు."

హారాన్ చెప్పినమాటలు గుర్తుకు వచ్చినయ్; మీ ఇంటికి రానని చెబుదామనుకున్నాను. కానీ, నా బుద్ధి మాత్రం "హరీన్‌బాబు భార్య నీ కేమపకారంచేసింది?" అని సముదాయించింది. ఒక్కమాట కూడామాట్లాడకండా బ్యాగ్‌తీసుకొని హరీన్‌బాబువెంట వెళ్ళాను...

* * *

ఉదయమే ఒక పెద్దమనిషి నా నిద్రకు భంగం కలిగించాడు. హరీన్‌బాబు మాటలకు రాత్రంతా నా మనసు బాధపడుతూనేవుంది. విసుక్కుంటూలేచి బైటికివచ్చి చూసేప్పటికి పాతస్నేహితుడైన ఒక వకీలుగారు నిలుచునివున్నారు.

ఆయన నిలుచుని కళ్ళజోడు తుడుచుకుంటూ నన్నుచూసి, "క్షమించాలి. మీ నిద్రకు భంగం కలిగించాను," అన్నాడు.

"లేదు లేదు. నా నిద్రకేమీ భంగం కలగలేదులెండి. కూర్చోండి. ఇంతకూ విశేషాలేమిటి?"

"డాక్టర్ల దగ్గరకు శుభసందేశాన్ని తీసికొని ఎవరన్నావస్తారా? ఏదో కొంత పనుండబట్టే మీదగ్గరకు వచ్చాను. ఇంకోవిధంగా అనుకోకండి. చిన్న విజ్ఞాపన ఒకటుంది."

"అసలు సంగతేమిటో చెప్పరేం?"

వకీలుగారు జోడుతుడుచుకుని, "పూల్‌బాగ్‌లోవుంటున్న నందగోపాలుడు మీకు తెలుసుననుకుంటాను. ఇప్పుడు వాడు జబ్బుతో వున్నాడు. పైగా చాలా ఇబ్బందిలోవున్నాడు. జబ్బుకూడా చాలా పెద్దదే! చిల్లరవైద్యాలు శక్తికొద్దీ చేయించుకుంటూనేవున్నాడు. కానీ రోగం ఒకదారికిరాలేదు. గాలిమార్పుకోసం ఇక్కడికి వచ్చాడు. వాడిబాధ, ఆ పరిస్థితి చూస్తే ఎవరిమనసన్నా కరిగిపోతుంది. ఆ కేసును మీరు తీసుకొని జాగ్రత్తగా చూడాలని నా కోరిక."

"ఫీజులేకుండా ఎటువంటివ్యాధిక్కూడా నేను మందివ్వను. క్షమించాలి. నా దగ్గర మందు తినాలనుకుంటే డబ్బు ఇవ్వాల్సుంటుంది," అని కోపంగా చెప్పాను.

"మంచిదే కాని, అతను చాలా పేదవాడండి."

"నిజమే : అతడి బీదతనంమీద మీకు జాలిగావుంటే, ఆ ఫీజు మీరివ్వండి. మీరంత బీదవాళ్ళు కారుగా : దయ అనేది చెడ్డవస్తు వేమీ కాదు, అది వుండవలసిందే. మీ మనసులో దయకలిగింది. అందువల్ల మీకు దయకలిగిందని నేను ఆ నష్టాన్ని అనుభవించాలా? మీ రిలా చెప్పడం నాకేమీ బావుండలేదు."

కళ్ళజోడు తుడుచుకుంటూ వకీలుగారు కోపంగా "డాక్టర్ల మనసును భగవంతుడు పాషాణంతో సృష్టిస్తాడో ఏమిటో ? అందరి లానే మీరుకూడా మాట్లాడారు. అందరూ మీరెంతో దయగలవారని చెబుతుంటే విన్నాను. సరేలెండి. మీ కలానే మీఫీజు ముట్ట చెబుతాను," అన్నాడు.

నేను నవ్వి, "నా మనసులోని కరుణతో, దయతో ఆర్థికంగా నష్టపడుతూ, రాత్రింబగళ్ళు విసువూ విరామం లేకుండా తిరుగుతూ ఇప్పటికే ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నాను. ఇటువంటి పరిస్థితిలో ప్రపంచంలోని ప్రజల బరువును నా తలమీదికి తీసుకోలేను. ఆ సామర్థ్యం నాలో లేదు," అన్నాను.

"సరేలెండి. మీ రెప్పుడొస్తారు ?"

"సాయంకాలం షుమారు అయిదుగంటలకు వస్తాను."

"సరే వస్తానండి," అంటూ లేచాడు. ఆయన్ని నేను వారిస్తూ "కూర్చోండి, అప్పుడే వెళ్తారేమిటి ? కొంచెం టీ త్రాగి వెళ్ళండి," అన్నాను.

వకీలుగారు కూర్చున్నారు.

"వకీలుగారూ! ప్రపంచాన్నింతకాలంనించీ చూసాక దయతలచి, కరుణపుట్టి, ఎవరికీ ఉపకారం చేయకూడదనే దృఢసంకల్పానికి వచ్చాను. ఎంతకాదన్నా ఈ దేశంలో మాత్రం నేనలా చేయలేను. విశ్వాసహీనులతో నిండిపోయిన దేశం మనది. యూరప్ విషయం నాకు తెలీదు. ఈ సిగరెట్టు ముట్టించండి."

సిగరెట్ ముట్టించి, "దయతలచి ఎవరికీ ఉపకారం చేయ ననడంలో మీ ఉద్దేశం తెలుసుకోవచ్చా ?" అని అడిగాడు.

"ఏముంది, ఫీజులేకండా నేను మందు ఇవ్వడం మొదలుపెట్టా నంటే, ఎవరూ నన్ను పిలవరు. ఎవరైనా ఒకవేళ పిలుస్తా రను కోండి, నేను చెప్పినట్లు వాళ్ళెప్పటికీ చేయరు. ఆఖరికి నా మందు చీటీ కూడా ఎవరికీ అర్థంకాదు."

ఆయన నా మొహంలోకిచూసి, "కాదు – అది కాదులెండి," అని గొణిగాడు.

"అంతేనండి – అంతే ! మీకు అబద్ధం చెప్పడంలేదు. నేను నాకళ్ళతో చూసిన సంగతినే మీకు చెబుతున్నాను. పదిరోజులకింద జరిగినసంగతి. ఒక మనిషిముఖంచూసి దయతోకరిగిపోయి, దగ్గరికి వెళ్ళి, 'నీకు జబ్బేమిటయ్యా ?' అని అడిగాను, మూడునెలల్నుంచీ జ్వరం వదలడం లేదట. పరీక్షచేసి చూశాను. గుండెజబ్బు, ప్లీహం, పొట్టకింద నీరుచూపడం మొదలైనవన్నీ వున్నాయ్. ఆ దీనుడు, దరిద్రుడు, ఆ రోగిష్టిప్రాణి నిజంగా నా హృదయాన్ని దయాసముద్రంలో ముంచివేశాడు. వాణ్నిగురించి నా మనసెంతో బాధపడింది. ఆఖరికి వాడి రక్తంకూడా పరీక్షించాను. అందులో విషక్రిములున్నాయ్ : ఇంజక్షనులు ఇవ్వకుంటే చనిపోయేవాడే ! మరి ఏం చేయను చెప్పండి. దయ, కరుణ, మమత మొదలైన వాటిల్లో చిక్కుకుని నా స్వంత డబ్బుతో చికిత్స మొదలుపెట్టాను. చివరికి దాని ఫలితం ఏమైందో తెలుసా ?"

"వాడికి నయమైం దనుకుంటాను."

"లేదండీ లేదు. రెండు ఇంజక్షనులు చేసేప్పటికి వాడు మళ్లీ ఇటు తొంగిచూడలేదు. ఆతర్వాత వాడు రామ్‌జీ అనే నాటు వైద్యుడి దగ్గర మందుతింటున్నాడనీ, వాడితల్లి తన చేతి మురుగులు అమ్మి ఆ వైద్యుడికి డబ్బు ఇచ్చిందనీ తెలిసింది. ఎంత అవమానకరమైన పనో చూసారా ? ఇప్పుడిక మీ రేమంటారు ?"

"లోకంలోని దీనులూ, దరిద్రులూ, అంతా అలానే కృతఘ్నులూ, ద్రోహులూ అవుతారని మీరెలా చెప్పగలుగుతారు?"

"ఓ...హో...మీరు ఇంకా గ్రహించనే లేదన్నమాట ! ఇది కృతఘ్నతకాని, ద్రోహంగాని కాదు. దీన్నే మానవస్వభావ మంటారు. ఇదే మానవస్వభావం : ఏది సహజంగా దొరుకుతుందో, ఏది చాలా సులభమో దానికి మనం విలువకట్టలేము. అటువంటి వాటికి మనం విలువను ఇవ్వంకూడా! దొరకనిదానికోసం మనమంతా ఆకర్షించబడడం స్వాభావికం. దానికోసమే మీరూ, నేనూ, అందరమూ పరుగులు పెడతాం !"

"అంటే ?"

"అంటే ఏముంది ? ఇవాళ మీకు టైఫాయిడ్ వచ్చిందనుకోండి; మీరు నన్ను పిలిచారనుకోండి : నేను మీదగ్గర ఫీజుడబ్బు పుచ్చుకోకుండా చికిత్సచేస్తున్నట్లయితే, మీరు మహాఅంటే నాదగ్గర రెండు మూడు రోజులకంటే ఎక్కువకాలం తినరు. ఒకవేళ అంతగా తినే పెద్దమనిషైతే, 'చూడండి, మీరు చెప్పినట్లయితే ఫలానా డాక్టరుగారి సలహాకూడా తీసుకుంటాను,' అని అడుగుతాడు. ఆ తర్వాత ఫలాని డాక్టరుకు ఫీజు ఇచ్చి, అతనికి నాడి చూపించి సంతోషిస్తాడు. ఖర్మంకాలి గొప్ప ధనవంతుడైతే అక్కడితో ఆగక ఏ రైల్వే డి. యం. ఓ. నో చాలా డబ్బుఖర్చుపెట్టి మద్రాసునించో కలకత్తానించో పేరుగల డాక్టరు నౌకర్ని పిలుస్తాడు. పిలిచి ఆయన ముందు నన్ను రకరకాల మాట లంటాడు. నెలల పర్యంతం ఆయన వద్ద మందు తింటాడు. ఐనా ఆ టైఫాయిడ్ అనుకున్న గడువుకు తగ్గదు. ఏదేమైనా డబ్బుతోకాని ఈ శని విరగడకాదు. 'ఫలానా డాక్టరు దయాస్వభావుడు. బీదవాళ్ళదగ్గర డబ్బు పుచ్చుకోడు,' అని అనడం వొట్టి నోటిమాటలు మాత్రమే : ఎవరికన్నా బాగా జబ్బుగావున్నప్పుడు ఫీజు పుచ్చుకునే డాక్టర్ను పిలవకుండా, తెల్లదొరల్ని పిలవాలనుకుంటారు. అదీ మానవ స్వభావం –"

"ఇదంతా నాకు తెలీదండి, డాక్టరుగారూ !'' అని మెల్లగా గొణిగాడు వకీలు.

''తెలిసీ, తెలీకండావుండే సంగతి కాదిది. నూటికి నూరుపాళ్లు నిజం. ఇంతెందుకు ! మీరు ఈ నందగోపాలుణ్నే తీసుకోండి. ఎంతోమంది వైద్యులవద్ద ఇతను మందు తిన్నాడు. సరిగ్గా డబ్బెవరికీ ఇచ్చివుండడు. డాక్టర్లూ వైద్యులూ అతన్ని పీల్చి పిప్పిచేసి వదిలినప్పటికీ, దేహారోగ్యాన్నిమాత్రం పొందలేక పోయాడు.''

"అవును. మీరన్నది నిజం. వాడిని అంతా దయగానేచూశారు."

''ఇప్పటికన్నా తెలుసుకున్నారా? అందుకనే నే నెవర్నీ నమ్మను.''

''అయితే మరి మీరు సాయంకాలం."

''ఆ ! షుమారు అయిదుగంటలకు. "

వకీలుగారు వెళ్ళిపోయారు. నేను కుర్చీలోంచి లేద్దా మనుకుంటూండగా తోలుసంచి తీసుకొని ఒక ఏజంటు ముందుకు వచ్చి "నమస్తే డాక్టరుగారూ ! మీ కోసం మూడురోజుల్నుంచీ తిరుగుతున్నాను. కానీ, తమ దర్శనం కాలేదు. నేను ఫలానా కంపెనీకి ఏజంటుగా పనిచేస్తున్నాను,'' అంటూ ఆయన తనపరిచయాన్ని వెల్లడిచేసే కార్డును నాకిచ్చి, సంచి తెరుస్తూ, ''ఇదిగో చూడండి, మా కంపెనీ కేటలాగు, మీకిచ్చే కమీషన్ వివరాలుగూడా అందులోనే వున్నాయ్. తమకు ఈ డైరీ ఉచితం. మా మందుల నమూనా చూడండి," అన్నాడు.

"ధన్యవాదాలు.''

ఒక ప్యాకెట్ తీసి, "మీరు దీన్ని వాడి, చూసేవున్నారనుకుంటాను," అన్నాడు.

"లేదు, లేదు. ఒక్కరోగికికూడా వాడి చూడలేదు. నేను దీని పేరుకూడా మర్చిపోయాను."

ఆయన నవ్వి ''ఒకసారి ట్రై చేసి చూడండి. థైసీస్‌కు (క్షయ రోగానికి) ఈమందు చక్కగా పనిచేస్తుంది. కలకత్తాలో 'ఏ' 'బీ' 'సీ' డాక్టర్లు ఎక్కువగా ఈ మందునే వాడుతూవుంటారు," అని సంచిలోంచి కొన్ని కాగితాలు నాకిస్తూ ''డాక్టర్ల ప్రశంసా పత్రాలుకూడా చూడండి," అన్నాడు.

డాక్టర్లు సర్టిఫైచేసిన కాగితాలు చదివాక నాబళ్లు మండిపోయి, "చూడండి ! వీళ్ళసంగతి నాముందు ఎత్తకండి. ఇలానే మాట్లాడుతూంటే మీమీద నాకున్న కొద్దిపాటి విశ్వాసం కూడా పోతుంది. ఈ డాక్టర్ల విషయంలో నా అభిప్రాయం ఏమిటో తెలుసా ?"

''ఏమిటంటారు "

"వీళ్ళంతా డాక్టర్ల బిరుదు తగిలించుకున్న మానవ ద్రోహులు. డాక్టర్ సర్టిఫికెట్‌తో పేటెంటుమందులు అమ్ముకుని వ్యాపారం చేసుకుంటుంటారు. వీళ్ళకు దేశంలోని విచారం, రోగులబాధ ఏవీ అవసరంలేదు. ఏమందు ఎక్కువగా పత్రికల్లో ప్రచురింపబడుతూ వుంటుందో, ఏమందుకు ఎక్కువగ పబ్లిసిటీ యిస్తుంటారో, ఏ మందుకు కంపెనీవాళ్ళు ఎక్కువగా కమీషన్ ఇస్తుంటారో, ఆ మందులే రోగులకు రాసిస్తుంటారు. ఇంతకూ అసలు తమాషా ఎక్కడుందో తెలుసా ? ఏ డాక్టరు ఎక్కువ ఖరీదుగల చీటి రాసిస్తాడో, వాడే గొప్పవాడని అమాయకపు ప్రజలు నమ్ముతారు. నిజమైన డాక్టర్లెవ్వరూ దేశద్రోహులైన ఇటువంటి డాక్టర్ల సర్టిఫికెట్లకు విలువ ఇవ్వరు. ఐనప్పటికీ ఒకొక్కప్పుడు రోగుల కోరిక ప్రకారం, వాళ్ళ ప్రార్థనలవల్ల మానవ రాక్షసులైన ఈ డాక్టర్ల గుమ్మంలోకి మేముకూడా వెళ్లాల్సొస్తుంటుంది."

"రోగుల కోరికతోనా ? ఎందుకని ?"

"అంతకు ముందు ఎక్కడో పత్రికలోని ప్రకటన్నో, గోడ మీది పబ్లిసిటీనో చూసుండి, ఆ డాక్టరుకు చూపించనిదే జబ్బు పోదనీ, ఖరీదుగల ఆ మందును తిననిదే జబ్బు నయంకాదనీ ఒక విధమైన నమ్మకాన్ని మనసులో ఏర్పరచుకుంటారు. రోగులకు ఏం తెలుసు ? విజ్ఞానం గలవాళ్ళు కాకపోవడంతో, వాళ్ళేదో మనసులో ఒక మందుమీదనో, డాక్టరుమీదనో గురిపెట్టుకుని మన దగ్గరకు వచ్చి, మనతో చికిత్స చేయించుకుంటూ మాటల సందర్భంలో బైటపెడతారు. దూరంగావున్న వస్తువుమీదకే మానవస్వభావం పరిగెత్తుతుందనే నగ్నసత్యం తెలుసు కాబట్టి, అతడి నమ్మకాన్ని మే మెందుకని కాదనాలి ? మావల్ల జబ్బు నయం కానప్పుడు, రోగి డబ్బుగలవాడైనప్పుడు, మే మతని అభిప్రాయానికి విరుద్ధంగా ఎందుకు నడవాలి ? అటువంటి డాక్టరుకు మెల్లగా రోగిని వొప్పగించి జారుకుంటాము. సరే పోనీండి, ఆ గొడవంతా దేనికి ? ఇంతకీ మీరు ఏకరువుపెట్టిన డాక్టర్లలిస్టుమీద నా కేమీ విశ్వాసం లేదు. వీళ్ళంతా వ్యాపారస్థులూ, బుద్ధిమంతులూ, ధనవంతులూ అయితే అవొచ్చుగాని, విజ్ఞానవేత్తలు మాత్రం కారు."

ఆ ఏజంటు కొంచెంసేపు మెదలకండా వూరుకుని, "మీరు చెప్పినమాటలు నిజం కావచ్చు. కానీ, మే మేం చేయమండి ? కడుపుకక్కుర్తికోసం ఏదో ఒకటి చేయాలి కదండి? మా తిప్పలు మావి! ఏమందు చెడ్డదో, ఏమందు మంచిదో ఆ సంగతి మీకు తెలియాలి. నేను గనుక ఈ మందు మంచిదని చెప్పకపోతే ఈ మందును యిక్కడెవరూ కొనరు. ఈ ప్రాంతంలో ఎక్కువ అమ్మకం చూపించలేకపోతే వెంటనే న న్నిక్కణ్నుంచి ఏ అస్సాంకో, ఇం కెక్కడికో పంపించివేస్తారు. లేదా నా నౌకరీకి నీళ్ళు వొదులుకోవాల్సి వొస్తుంది," అన్నాడు.

తళతళలాడుతున్న సూటు లోపల్నించి ఒక దీన, దరిద్ర, నికృష్టజీవి ప్రత్యక్షమై, నన్ను ద్రవీభూతుణ్ని చేసాడు.

అతనితో నే నింకేం చెప్పను ? పాలిపోయిన మొహాన్ని బైటపెట్టుకుంటూ, పిరికితనంగా నాముందు కూచుని నన్ను చూస్తున్నాడు. కొంచెంసేపు ఆలోచించి "సరే, ప్రయత్నించి చూస్తాను.

ఐనా ఈ మందు ఏ మందులో కలిపియివ్వాలో అవేవీ నాకు తెలియవే!" అన్నాను.

"కలకత్తా డాక్టర్లు వూరికే రాసిస్తారు."

"అవును, మరి నేను కలకత్తా డాక్టరును కాను. ఆఖరికి అప్-టు-డేట్ మనిషినికూడా కాను. ఈ మందును గురించి నేను ప్రశంసాపత్రం మీ కంపెనీకి రాసిస్తే, నేను అవమానింపబడతానేమో! ఈ కారణంతో నా దగ్గరికి వచ్చేరోగులుకూడా మెల్లిగా ఇక్కణ్నుంచి జారిపోతారేమో! సరే మీరు ఆ మందును వుంచి వెళ్ళండి. ఆ సాహిత్యంకూడా వుంచండి! చదివిచూస్తాను."

ఏజంటు మందుబుడ్డీ, మందుతాలూకు సాహిత్యమూ బల్లమీద పెట్టి, నమస్కరించి వెళ్ళిపోయాడు.

పదినిమిషాలు గడిచాయోలేదో, హారాన్, ఆయన పక్కింటి కుముదబాబూ వచ్చారు. కుముదబాబు బాగా వున్నవాడు; రావడంతోనే, "డాక్టరుగారూ, ఇంకెంతకాలం క్వినైను వాడమంటారు?" అని అడిగాడు.

"ఇంకా రెండురోజులు వాడండి."

"ఇంకా క్వినైనే వాడమంటారా? అంతా ఇదొక విధమైన విషమని అంటుంటారే? పైత్యం చేస్తుందని, చెవుడు వస్తుందని-?"

వెంటనేలేచి అతని చెంపమీద కొడదామనిపించింది. కానీ కొట్టలేకపోయాను. నవ్వుతూ, "కాదండీ, క్వినైను విషం కాదు," అన్నాను.

వాళ్ళు వెళ్ళిపోయాక రాంచరన్‌సింగ్ వచ్చాడు. పౌరుషంగల క్షత్రియుడు. ఎందుకని కోపంవచ్చిందో, ఆ మనిషి తల ఎందుకని పగులకొట్టాడో తెలీదు కాని, ఆ పగిలిన తలకు చికిత్సమాత్రం నేను చేస్తున్నాను. ఆ ఠాకూరుగారు ఒక నివేదన తీసుకువచ్చాడు. దాని సారాంశం, కోర్టులో నేను సాక్ష్యమివ్వాలిట! ఆసామీ తల కర్ర దెబ్బకు పగులలేదనీ, క్రిందపడడంవల్ల పగిలిందనీ చెప్పాలట! ఈ మాటమాత్రం చెబితే ఠాకూరుబాబు నాకు చాలా పైకం ఇస్తాట్ట!

నేను చెప్పనన్నాను. ఆయన ముఖం మాడ్చుకుని వెళ్ళిపోయాడు.

గడ్డిపోచలు గాలికి కొట్టుకుపోతున్నాయ్!

సాయంత్రం అయిదు గంటలకు నందగోపాలుణ్ణి చూసేందుకు వెళ్లాను. బైట ఎవరూలేరు. తలుపు సందులోంచి తొంగిచూసాను. లోపల ఐదారు మేకలు కట్టివేసి వున్నయ్. పక్కన చూసేప్పటికి అక్కడకూడా మేకలు వున్నాయ్. ఎదురుగా వున్న వసారా తడికిలోంచి రెండుమూడు మేకలు తలలు బైటికిపెట్టి దర్శనమిచ్చినయ్. వరండా అంతా మేకలతోనే నిండిపోయింది. ఏమిటీ మేకలు? ఇది మేకల రాజ్యమా?

గదిలోకి వెళ్ళి, ఎలాగో లోపలికి కబురుచేశాను. ఆ గదినికూడా నాలుగువేపులా పరికించి చూశాను. అక్కడకూడా మేకలే! చాలా సంతోషంగా అవి అటూఇటూ పచార్లు చేస్తున్నయ్. అయితే వీళ్లు మేకలవ్యాపారం చేస్తున్నారా ఏమిటి?

నా కేమీ పాలుపోలేదు. ఆ సమయంలోనే వకీలుగారు వచ్చారు. వకీలుగారికీ వీళ్ళకూ దగ్గరి చుట్టరికమేమో! ఆయన నమస్కరించి, "లోపలికి వెళ్దాం పదండి," అని అన్నాడు.

రోగి గదిలోకి వెళ్ళాం. అక్కడకూడా మేకలు నిలబడి వున్నయ్. వీళ్ళబుద్ధి పెడదారి పట్టిందా యేం? చివరకు విసుగుతో, "ఇక్కడ ఎక్కడ చూసినా మేకలే వున్నాయ్. వీళ్ళు మేకల్ని అమ్ముతారా ఏమిటి? ఎటుచూసినా అవే కనిపిస్తున్నాయ్?" అని అడిగాను.

"ఇతనికి శ్వాసకోశాల్లో జబ్బు వుందనీ, ఆ కారణంతో ఇంట్లో రోగి మంచం చుట్టూ మేకల్ని వుంచాలని వైద్యుడు చెప్పాడు. అందుకని..."

ఆశ్చర్యమే! మేకలసేనలు యిందుకనా యిక్కడ పోషించబడడం?

రోగి స్థితి చూశాను.

బాగా చిక్కిపోయి రోగి మంచంమీద పడివున్నాడు. ముఖం నిండా తెల్లని గడ్డం, మీసాలూ వున్నయ్. ప్రతి అయిదు నిమిషాలకు దగ్గుతెరలు వస్తూవున్నయ్. ఎప్పుడూ జ్వరం వుంటూనే వుంది. అతడికి క్షయ రోగమని తెలుసుకునేందుకు అట్టే ఆలస్యం కాలేదు. వైద్యుడు రోగాన్ని కనిపెట్టాడు కామోలు. జబ్బు సంగతి బైటపెట్టలేదు. "ఈ మేకలు యిక్కడ ఎంత కాలంనించి వుంటున్నయ్?" అని అడిగాను.

ఆ దగ్గర్లోవున్న గదిలోంచి ఒక ఆడగొంతుక, "నా పెళ్ళయినప్పట్నించీ ఆ మేకల్ని చూస్తూనే వున్నాను," అని అనడం వినిపించింది.

వెనక్కు తిరిగి చూసాను. పరదా చాటున నిలుచుని ఎవరో నా మాటలు వింటున్నట్లుంది. "సరే. ఈ మేకలుండడం ఈ జబ్బుకు కొంత నయమే" అన్నాను.

పరదా చాటునుంచి ఈసారి జవాబు రాలేదు.

"మనం బైట కూర్చుందాం పదండి! రోగిని పరీక్షించారు కదూ?" అని వకీలుగారు అడిగారు.

"ఆ. పదండి."

బైటకు వచ్చేప్పటికి నేను కూర్చున్న కుర్చీలో ఒక గడ్డాలపోతు కూర్చుని వుండడం చూశాను. "ఈ యింట్లో ఈ మేకలు చాలా అడ్డంకిగా వుంటూన్నయ్?" అన్నాను.

"అడ్డంకా? ఇప్పుడు ఏ మేకనన్నా మీరు కొట్టిచూడండి. నందగోపాలుడి తల్లి మిమ్మల్నేం చేస్తుందో చూద్దురుగాని."

"అయితే నందగోపాలుడి తల్లి బ్రతికే వుందా ?"

"ఆఁ. బ్రతికేవుంది... సరేగాని, మీరు జబ్బేమిటో చెప్పారు కారు."

"ఈ జబ్బును గురించి చెప్పకుండా వుండడమే మంచిదను కుంటాను."

"అంటే ?"

"ఏముంది ? ఇతను బ్రతకడం చాలా కష్టం ! ఇతనికి క్షయ."

తొందర తొందరగా తన కళ్ళజోడు తుడుచుకుంటూ, "మీరు చెప్పింది నిజమేనా ? అయితే టి.బి. అంటే, అంటురోగం కదూ?" అని అడిగాడు.

"అవును."

"ఇది టి.బి. అని మీకు స్పష్టంగా తెలుస్తుందికదూ ?"

"నా కింకా అనుమానంగా వుంది. ఏ రోగాన్నైనా నేను నిశ్చయంగా చెప్పడానికి తొందరగా సాహసించను. ఇతనికి టి.బి. అని నాకు అనుమానం. ఉమ్మి పరీక్షించాక నిర్ధారణగా చెబుతాను."

"అదికూడా పరీక్ష చేయండి."

"రేపు ఉదయమే రోగి తాలూకు ఉమ్మి నా దగ్గరకు పంపించండి. ఈ విషయం రోగికి ఎంతమాత్రం చెప్పకండి. రోగికి చెబితేమాత్రం నేను మందివ్వను. ఇప్పుడు వాడుతున్న డాక్టరు దగ్గరే మందు తినాలి. నన్నీ విషయంలోకి మాత్రం లాగకండి."

"కాదు, కాదు. అలా ఎప్పటికీ కాదు. ఈ కేసును మీరు మీ చేతుల్లోకి తీసుకోవాలి. అందరికంటె మాకు మీ మీదనే నమ్మక ముంది."

ఏమీ మాట్లాడకుండా ఉదయం నా వద్దకు వచ్చిన ఏజంటు తాలూకు మందురాసి యిచ్చి, యింటికి వచ్చేశాను. నేను వస్తూన్న పుడు వకీలుగారు ఫీజంతా యిచ్చారు.

ఆ మరునాడు రోగి తాలూకు ఉమ్మి పరీక్షించాను. టి. బి. అని స్పష్టమైంది.

తప్పనిసరిగా ప్రతిరోజూ సాయంకాలం మృత్యుముఖంలో పడివున్న నందగోపాలుడి ఇంటికి వెళ్తున్నాను. అతను బతకడని తెలిసున్నా వెళ్ళడం మాత్రం తప్పడంలేదు. ఎన్నో విషయాలు చెప్పాల్సివస్తుంది. టి. బి. అని తెలిశాక వకీలుగారు అటువేపు రావడమే తగ్గించాడు. ఆయన బుద్ధిమంతుడు !

ఒక నెలరోజులు గడిచిపోయినవ్ ! ఆనాడుకూడా యథాప్రకారం అతనింటికి వెళ్ళాను. ఆ ఇంట్లో మూడేమూడు ప్రాణులు : రోగి – అతనితల్లీ – భార్య !

నందగోపాలుడి తల్లి నన్ను 'నాయనా' అని పిలుస్తుంటుంది. అతడి భార్యకూడా నా ముందుకువస్తూ, మాట్లాడుతూనేవుంది. ఆ అమ్మాయి వయసు చాలాతక్కువ ; ఇరవై, ఇరవై ఒక్కటి వుంటాయేమో !


**స్త్రీలు, పురుషులు, బిడ్డలు—శరీరములో ఏ భాగములోనైనా, ఎన్నాళ్ల నుండి బాధపడుతున్నా, మొండి వ్యాధుల చికిత్సకు, నాడీప్రవీణులు**

## డా. ఎన్. ఎస్. రావును సంప్రదించండి.

*డియర్ డాక్టర్ !*

మద్రాసు, వెల్లూరు, హైదరాబాదు నగరాలలో ఎంతో మంది వైద్యనిపుణులచే బాగుపడని గతమూడు సంవత్సరాల దీర్ఘకాలిక వ్యాధిని, మీరు రెండునెలల వ్యవధిలోనే బాగుచేసి, మా చిరంజీవి బాధను, మా వ్యాకులతను రూపుమాపినారు. మీకు మా ధన్యవాదాలు.

వి. ఆర్. జయవేలు,
హైదరాబాద్–22 — అకౌంట్స్ ఆఫీసర్,
27–8–1966. — ఇండియా గవర్నమెంట్ మింటు.

*డియర్ డాక్టర్,*

ఎంతోమంది న్యూరోసర్జన్స్, ఫిజిషియన్స్ బాగుచేయలేని వ్యాధిని మీరు సరిగ్గా రోగనిర్ణయాన్నిచేసి, మా అబ్బాయికి తగిన మందులనిచ్చి, వ్యాధిని నయంచేయడం మా భాగ్యం. మా అబ్బాయి ఇప్పుడు స్కూలుకు వెళ్ళుతూ బాగా చదువుకుంటున్నాడు.

పి. గోపాలగుప్త,
సికింద్రాబాద్–3 — అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్.
26–2–1968

## రావూస్ ప్రోడక్ట్సు

6-2-961, ఖైరతాబాద్, హైదరాబాదు-4.

*Phone :* **38498**



ఆనాడు వెళ్ళేప్పటికి అతనిభార్య అద్దంముందు నిలుచుని తల దువ్వుకుంటూవుంది. అద్దంలో నా ప్రతిబింబంచూసి తలమీదకు గుడ్డను లాక్కుని, ''రాండి,'' అని అన్నది.

''అమ్మెక్కడికి వెళ్ళింది ?''

''గుళ్ళోకి.''

''నందగోపాలుడి కెలావుందో చూసి వస్తాను. ఇవాళ టెంప రేచరు ఎంతవుంది ?''

"మాటఒకటి వుంది. కాని, మీరిప్పుడే వెళ్ళడానికి వీల్లేదు. అమ్మగారు వచ్చేంతవరకూ మిమ్మల్ని వుండమని చెప్పి వెళ్లారు. తల దువ్వుకొని, ఈ మేకల్ని ఒకపక్కన కట్టివేయాలి. ఇదే నాకు మంచిపనిగా కనిపిస్తుంది."

నేను రోగిదగ్గరికి వెళ్ళి, కూర్చుని అతణ్ణి చూశాను. అతడికి రోజులు దగ్గరికొచ్చినట్లున్నయ్.

"నా కింకెంత కాలంలో నయమవుతుందండీ?" అని నందగోపాలుడు అడిగాడు.

ఆయన్ని మాటలతో సంతోషపరచాను.

ఎదురుగావున్న గోడమీద గడియారం టిక్ టిక్ మంటూవుంది. నాలుగువేపులా మేకలు తిరుగుతూవున్నయ్.

నందగోపాలుడు దగ్గుతూనే వున్నాడు.

ఈ దారుణ పరిస్థితుల్లో పదిహేను నిమిషాలు అలానే కూర్చున్నాను. ఆఖరికి బాగా చిక్కిపోయిన కుర్రవాణ్నెత్తుకొని రోగిభార్య వచ్చి "మీరు ఆ గదిలోకివెళ్ళి కూర్చోండి!" అని పిల్లవాణ్ని చూసి, "నువు మీ నాన్నదగ్గర కూర్చో బాబు," అని అన్నది.

నేను ఆశ్చర్యంగా చూస్తుండిపోయాను. తనభర్త మృత్యుముఖాన పడున్నప్పటికీ ఆమె అలంకరించుకోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది! జుట్టు ముడిని ఆమె ఎంత అందంగా కట్టుకుంది! ఆ ముఖం ఎంత అందంగావుంది! మెరిసిపోయే ఆ ముఖంమీద బొట్టెంతో అందంగావుంది!... ఆ కుర్రవాణ్ని తండ్రి దగ్గర ఒంటరిగా కూర్చోపెట్టి, ఆమె నాతో సరాగాలాడాలని చూస్తూ వుంది.

నేను బైటికివచ్చి, "మనం నందగోపాలుడిదగ్గరే వుండడం మంచిది," అన్నాను.

"మీరు ఆశ్చర్యంగా మాట్లాడుతున్నారు. అమ్మగారువచ్చి నేనక్కడ కూర్చుని వుండడం చూస్తే, మహాభారతం చేసి తీరుతుంది."


"ఎందుకని?"

ఆమె కళ్ళల్లో ఒక మెరుపు మెరిసినట్లయింది. నాకు పెళ్ళయి ఎంతకాలమైందో మీకు తెలుసా? నాలుగు సంవత్సరాలే! మా నాయన అన్నిసంగతులు తెలుసుకునికూడా నన్నీ శవానికిచ్చి పెండ్లి చేశాడు. అంతా నా అదృష్టం! ఈయనగారు తన జీవితాంతం వరకూ పెళ్ళిచేసుకోగూడదని, జీవితంలో యాభై సంవత్సరాలు నెట్టివేశారు. ఆ తర్వాత ఈరోగం ఆయన్ను లోబరచుకుంది. తల్లి ప్రోద్బలంమీద వంశం పోకండా నన్ను పెండ్లి చేసుకున్నాడు... ఈ వంశోద్ధారకుణ్ణి చూడండి," అంటూ నిద్రపోతున్న ఆ పిల్లవాడి వీపుమీద ఒక్క చరుపు చరిచింది.

నిద్రపోతున్న పిల్లవాడు దెబ్బకులేచి ఏడ్చాడు.


పాఠకులకు, మా శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు

అత్యున్నతమైన




డ్రై-క్లీనింగ్
డయింగ్
మరియు
డార్నింగ్
కొరకు

Branches at:
AMEERPET,
Phone: 34216
MARREDPALLI
Super Bazar, (Hyd.)

**A-1 Dyers & Dry-Cleaners**

**H. O. & Works: Kingsway, Secunderabad - Phone: 74840**

**Dist Branches: Hanumakonda — Warangal.**

ఏమని చెప్పాలో ఆలోచించలేకపోయాను. నన్నెవరో వెనక నించి నెడుతున్నట్లనిపించింది. తుళ్ళిపడి తల తిప్పాను. అదే, ఆ గడ్డం మేకపోతు ఠీవిగా నిలుచునివుంది!

దాన్ని చూస్తూ "నాకు పనేమిటో తెలుసా? కంపు కొట్టే ఈ మేకల్ని చూస్తుండడం, ఈ వంశోద్ధారకుణ్ణి పోషించి, పెంచడం–ఇదే నా పని!" అని ఆమె అన్నది.

ఈ సమయంలోనే బైటి తలుపుదగ్గర ఎవరిదో గొంతుక వినిపించింది. ముసలితల్లి తెల్లపట్టుచీర కట్టుకొని వస్తూండడం చూశాను. దేవాలయంలో భగవంతుడి ముందు, తన కొడుకును చిరంజీవిగా చేయమని, కాపాడమని, ప్రార్థించివచ్చింది.

నేను ఇంటికి తిరిగి రావడంతోనే నౌకరు ఒక ఉత్తరం ఇచ్చాడు. వెలుతుర్లో దాన్ని చదవడంతోనే నాకు వున్న మతిపోయింది. అది ప్రేమలేఖ! ఎవరో కమలట! ఆమె తన ప్రాణేశ్వరుడికి తన ప్రేమలేఖ రాసుకుంది! కవరుమీద ఒకటికి రెండుసార్లు చూశాను. దానిమీద నా పేరే వుంది!—కేవలం 'డాక్టరు' అని రాయకండా 'శ్రీయుత'..." అని రాసుంది. నా కేమీ పాలుపోలేదు. ఈకొత్త ప్రాణేశ్వరి నా కెక్కణ్ణుంచి వూడిపడిందో!

ఆ ఉత్తరంమాత్రం నిజంగా నాదికాదు. ఎవరిదో ఏమో!—వంకరటింకర పంక్తులు! మధ్యమధ్య తప్పులూ, దిద్దుళ్ళూ వున్నయ్! అక్కడక్కడ వేడుకోవడాలు, ప్రణయం తాలూకు దాహం, ఆ ఉత్తరంలో వుబుకుతూవుంది. చదివేందుకు చాలా బావుంది! ఎంతో సరళత్వమూ, కోరికా, ఆవేశమూ అన్నీ ఆ ఉత్తరంలో కనబడుతూ వున్నయ్. మెల్లి మెల్లిగా చదివి, అందులోని మధువును ఆస్వాదిస్తున్నప్పుడు నౌకరువచ్చి "ఒకాయన బైటనిలుచుని మిమ్మల్ని చూడాలంటున్నాడండి," అన్నాడు.

ఆ ఉత్తరం అలానే వొదిలిపెట్టి బైటకు వచ్చాను. ముక్కూ–మొహం తెలీని అపరిచిత యువకుడొకడు నిలుచుని వున్నవాడల్లా, నన్ను చూడడంతోనే చేతులెత్తి నమస్కరించాడు. ఏదో ఒక వ్యాపారంమీద ఉదయం మెయిల్లో అతను ఇక్కడికి వచ్చాట్ట! అతడిపేరుతో ఓ అర్జంటు ఉత్తరం రావాల్సిందట! పోష్టాఫీసులో కనుక్కొని అతను ఇక్కడికి వచ్చాట్ట! అతనిపేరూ, నాపేరూ ఒకటేనని పోష్టుప్యూను చెప్పాట్ట. ఆ కారణంతో పొరబాటున తన ఉత్తరం ఇక్కడికి వచ్చిందేమోనని కనుక్కొనేందుకు వచ్చాడట...

అంతా విని, "అవునవును. మీ ఉత్తరం వచ్చింది. పొరబాటున దాన్ని విప్పాను, క్షమించాలి," అన్నాను.

తన ప్రేమలేఖ తీసుకొని ఆ యువకుడు వెళ్ళిపోయాడు. నా మనసులో తరంగాలు లేచినయ్. నిద్ర రాలేదు. అటువంటి ఉత్తరం నాకెప్పుడైనా రాదా? ఈ నిర్భాగ్యుడికి రాసేవాళ్ళు లేరు!


ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

✲

గర్భ పోషణకు,
సుఖ ప్రసవమునకు

గర్భ రక్షక

✲

వేవిళ్ళకు, మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

✲

ప్రసవానంతరం బలమునకు
క్షీర వృద్ధికి

సౌభాగ్య శొంఠి

✲

68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధినొందిన ఔషధములు.

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-14

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ

(SWASTIK)

రాత్రి ఎంతగడిచిందో కాని, ఒక నక్షత్రంమాత్రం ఉజ్వలంగా ప్రకాశిస్తూ, కిటికీలోంచి తొంగిచూస్తూవుంది. ఒకవేళ కలకత్తా వెళ్ళినట్లయితే 'ఆమె'ను కలుసుకోగలనేమో ! 'ఆమె' నన్ను చూసి పెడమొహం పెట్టదుకదా !

*    *    *    *

ఇవాళ ఏమైనా గేయాలు రాద్దామని వుంది కాని, రాయడానికి నాకు ఉత్సాహంగా లేదు. పద్యంమీద పద్యం గేయంమీద గేయం ఐతే – ఈ అక్షరాల్లోని ఉద్వేగం నా హృదయంలోని వ్యాకుల పాటును వ్యక్తీకరిస్తుందా ? అలా ఐతే, సముద్రంలోని నీటిని గిన్నెలో పట్టినట్లే అవుతుంది. ఉదయపు ఆకాశం. వర్షాకాలంలోని దట్టమైన మేఘాలు. మెరుపులు, వురుములు, ఎంతో మధురంగా స్వచ్ఛమైన కోమలత్వంతో, శబ్దాలు వుచ్చరించలేని భాషలో నిండి పోయివున్నాయి. ఎంతో స్వచ్ఛంగా, ఎంతోస్పష్టంగా — వూహించలేని గొప్పతనంతో ప్రకృతంతా తొణికిసలాడుతూ వుంది.

"డాక్టరుగారూ !"

తొట్రుపాటుతో బైటికి పరుగెత్తుకుని వచ్చాను. నందగోపాలుడి ఇంటిపక్కన వుండే కన్నయ్య నిలుచునివున్నాడు.

"ఏం ? ఎందుకని వచ్చావు ?"

"తొందరగా రావాలి. నందగోపాలుడికి చాలా గాబరాగావుంది."

పరుగెత్తుకుంటూ వెళ్ళాను. నందగోపాలుడు చనిపోయాడు. అంతేకాదు; ఇంకొక ఆపదకూడా వచ్చిపడింది. అతని పడుచుభార్య ఆ దగ్గర్లోవున్న నదిలో దూకింది.

"పట్టుకోండి, పట్టుకోండి."

"పరుగెత్తు, పరుగెత్తు."

"రక్షించండి, రక్షించండి."

ఆ వీధిలో ఉత్సాహవంతులైన నలుగురైదుగురు యువకులు వెంటనే నదిలో దూకి ఆమెను ఒడ్డుకు తీసుకొని వచ్చారు. ఉపచారాలు చేసింతర్వాత కడుపులోని నీరంతా బైటికి వచ్చింది.

చాలా సేపు గడిచింతర్వాత ఆమెకు స్పృహ వచ్చింది. కళ్లు విప్పి నాలుగువేపులా చూసి. "మీ రంతా నన్నెందుకని బైటికి తీశారు ? మృత్యుముఖంలోంచి ఎందుకని బైటికి లాగారు ? నాకోసం ప్రపంచంలో ఏముంది ? ఆయనగారి జబ్బుకు ఉన్నదంతా ఆఖరైంది. దాంతోపాటు ఆఖరికి ఆయనగారుకూడా పోయారు. సహాయం చేసేందుకుగాని, ఓదార్చేందుకుగాని అన్నదమ్ములు, తలిదండ్రులు ఎవరూలేని నిర్భాగ్యురాలిని. కొన్నిరోజులు గడిచిన తర్వాత నా కొడుకు నా కళ్ళముందే అన్నంలేక ఆకలితో గిలగిల కొట్టుకొని చనిపోతాడు. నా అనేవాళ్ళు లేని ప్రపంచంలో నే నెందుకు పనికివస్తానని మీరు బతికించారు ? ఎందుకు బతికించారు ? ఎందుకు రక్షించారు ?" అని వాపోయింది.


Phone: 42849

*Happy Diwali Greetings to All our Customers*

Get your Tyres Retreaded with our Latest machine for
Longer wear new tyre mileage in new designs.

★

**SUPER TYRES**

**(Full Circle Tyre Retreaders)**

**GANDHI BHAVAN, HYDERABAD-1**

ఎంత కఠోరమైన సత్యం. నిజం ఎంత భయంకరంగా ఉంటుందో నే నిప్పుడు చూసాను. ఎవరూ ఏమీ జవాబు చెప్పలేదు.

## 10

కాల ప్రవాహంలో ఇంకో రెండు నెలలు గడిచిపోయినయ్.

చెప్పుకోదగ్గ సంగతులేమీ లేవు. మామూలుగా రాసుకునే డాక్టరు జీవితంలోని డైరీ రాయడంలేదు. 'టైఫాయిడ్'తో బాధ పడుతూన్న యిద్దరు రోగులకి చికిత్స చేస్తున్నాను. ఆ జబ్బు మాటిమాటికీ తగ్గుతూ హెచ్చుతూ వుంది. నేనుమాత్రం ఉదయం సాయంకాలం, రెండుపూటలూ అక్కడికి వెళ్ళి చూసి, నా ఫీజును వసూలు చేసుకుని వస్తూనే వున్నాను.

హారాన్ భార్యకు 'క్షయ' వచ్చింది. ఆమెకు బ్రతకాలని వుంది. కాని, బ్రతికే మాట అబద్ధం! రోజూ ఆమెను ఊరడిస్తూ, "నీ కేమమ్మా! చాలా తొందరగా నయమవుతుంది. విచారంతో భయపడడం మంచిదికాదు," అని ధైర్యం చెప్పి వస్తూనేవున్నాను.

హారాన్ ప్రస్తుతం ఎందుకనో నా మీద నిగ్రహం పూనాడు.

ఆ విషజ్వరపు రోగికి నయమైంది. కాని, హఠాత్తుగా అతడికి పొట్ట పెరిగింది.

మలేరియా, క్షయ మొదలయిన జబ్బులకు అంతం లేనట్లే మా అజ్ఞానానికికూడా అంతం అనేదిలేదు. అయినప్పటికీ, మునిగి పోయే మనిషి నీటిలో కొట్టుకుపోయే గడ్డిపోచను చూసి, దాన్ని పట్టుకున్నా బతికేందుకు ఏ విధంగా ప్రయత్నిస్తాడో, ఆ విధంగానే మా పనులు తయారైనయ్. ప్రవాహానికి కొట్టుకుపోయే గడ్డిపోచ లాంటి డాక్టర్లను చూసి, మునిగిపోయే మానవులు మా వేపు చేతులు చాపుతారు...మానవుల్లోని శాశ్వత దుర్బలత్వం ఇక్కడే బైట పెట్టుకుంటారు.

రసూల్‌పురం జమీందారిణి ఆరోగ్యం కొంచెం కుదుట పడింది. ఆమె నన్ను 'బాబూ' అని పిలుస్తుంటుంది. నేనంటే ఆమె కెంతో శ్రద్ధాసక్తులు! మేనేజరు 'కుంజలాల్' నన్నొక దేవుడిగా భావిస్తు న్నాడు. రాణిగారి జమీందారిలోని వారంతా నా ప్రాక్టీసు కే వస్తున్నారు.

"డాక్టరుగారూ..."

"ఎవరు? లోపలికి రావచ్చు."

రంగబజారులో ఉండే 'ఆస్మానీ' లోపలకు వచ్చింది. కానీ, ఇదేమిటి? ఆస్మాని ముఖం ఇలా వుందేమిటి? ఖంగు ఖంగున దగ్గుతూవుంది. లోపలకు వస్తూనే ఆస్మాని గబాలున కూలబడింది.

"వొంట్లో బావుండడంలేదా?"

"అవునండి; నెలరోజుల్నుంచి జ్వరం వదల్లేదు. మీ దగ్గరకు కబురు చేదామంటే ఇంట్లో ఎవరూలేరు. ఫీజిచ్చి పిలిపిద్దామనుకుంటే నా దగ్గర దమ్మిడీకూడా లేదు. ఎలానో, లేస్తూ పడుతూ, ఇక్కడికి వచ్చాను," అని ఆస్మాని ఆయాసపడింది.


ఫోన్: 42626

అందరికి దీపావళి శుభాకాంక్షలు!

✲ ఆంధ్ర రాజధానిలో

✲ ఆంధ్ర ప్రజల ఆదరాభిమానములతో

ప్రఖ్యాతి గాంచిన

రవీంద్ర హోటల్

(బోర్డింగ్ & లాడ్జింగ్)

ఆబిద్‌రోడ్, హైదరాబాద్

రుచికరమైన మాంసాహార, శాకాహార భోజనం; విశ్రాంతికి పరిశుభ్రమైన గాలివచ్చు గదులు; అన్ని ఆఫీసులకు, వ్యాపారసంస్థలకు అతి దగ్గర

మర్యాద మన్ననలకు ప్రసిద్ధిగాంచిన

మీ రవీంద్ర హోటల్

ఆమె నాడీ, కంఠం, హృదయం అన్నీ పరీక్షించాను. ఇప్పుడు కూడా జ్వరంవుంది. వదల్లేదు. "నోట్లోంచి ఎప్పుడన్నా రక్తం పడిందా ?" అని అడిగాను.

"నాలుగైదు రోజులనాడు కఫంతోపాటు కొంచెం రక్తంకూడా పడింది. దగ్గుతూ ఉంటే నా గొంతుక బాధతో పగిలిపోతున్నట్లుగా వుంటుంది, డాక్టరుగారూ !"

"రాత్రులు చెమట పడుతుందా ?"

"ఆఁ, పడుతూనే ఉంది. దిండ్లూ, పరుపూ అన్నీ తడిసి పోతున్నయ్."

భయంకరమైన రోగంతాలూకు పంజాలో ఆస్మాని ఇరుక్కుందని గ్రహించాను. క్షయరోగం పట్టుకుంది. ఆస్మాని జీవితరంగంలో ఆఖరి తెర పడిపోయేందుకు సిద్ధంగావుంది.

ఆమెకు మందు రాసిచ్చాను. ఆమె వెళ్తూవెళ్తూ, "మళ్లీ ఎప్పుడు రమ్మంటారు ?" అని అడిగింది.

"నువు రానవసరంలేదు. నేనెప్పుడు అటువేపునుంచి వెళ్తుంటానో, అప్పుడు మీ యింటికి తప్పకుండా వచ్చి చూస్తాను. ఫీజు అవసరం లేదు. మీ యిల్లెక్కడ ?"

"అదేనండి! శివాలయాని కెదురుగా చిన్న వీధి వుంది చూశారూ, ఆ వీధిలోనే" అని నమస్కరించి వెళ్ళిపోయింది.

హరీన్‌బాబు వచ్చాడు. అతడి భార్య కడుపుజబ్బు నా మందుల వల్ల నయమవుతూవుందట! పైగా నేను గొప్ప మర్యాద కలవాణ్ణట! అంతేకాక ఖగేంద్రుని నిందిస్తూ వుంటే నేను విననందువల్ల మరీ గొప్పవాణ్ణట! బహుశా హరీన్‌బాబు కోరికకూడా ఇదే కావచ్చు! అయినా ఆయనగారి కోరిక పూర్తికాలేదు. ఆ రోజున అతనితో నిస్సంకోచంగా, "చూడండి, ఒకరిని నిందించేందుకూ, మరొకరిని స్తుతించేందుకు యిది స్థలంకాదు. ఇదంతా మీరు క్లబ్బులో వినిపించండి. ఇక్కడ ఒక్క రోగంసంగతీ, మందు సంగతే మాట్లాడాలి," అని హెచ్చరించాను.

"దీన్ని మీరు నిందంటారా ? ఖగేంద్రుడు హంతకుడు కాడంటారా ? బీదవాళ్ళగొంతులు కోయడంలేదంటారా? ఈ సంగతి అతని ముఖంమీదే అడుగుతాను. నాకేం భయమా ? నేనతని సొమ్మేమైనా తింటున్నానా ?" అని హరీన్ అంటున్నాడు.

"అతనెటువంటివాడైనా, ఇటువంటి మాటలు నా దగ్గర అనడం బావుండలేదు."

"సరేలెండి"

ఆనాటినించీ హరీన్‌బాబు డాక్టర్ ఖగేంద్రుని గురించి నా దగ్గర మాట్లాడడం మానాడు.

* * *


పాఠకులకు మా దీపావళి శుభాకాంక్షలు

ప్రతిదినము స్పెషల్ ఫార్ములా డయమండ్ అప్పడములను సేవించండి. జంట నగరములలో ప్రఖ్యాతిగాంచినవి.

అమోఘ రుచి కరమైనవి.

ఖారము, మిరియం, నువ్వులు, డైజెస్టివ్ సాదా.

DIAMOND
Special Formula PAPADS
DIAMOND డయమండ్
Even better than Home made!
* Many 'SUPERB-TASTING varieties.
** VITAMINISED
*** HYGIENICALLY made.
**** QUALITY CONTROLLED.
DIAMOND BUSINESS CORP., BOMBAY-54 & HYDERABAD-20

200 గ్రాములు 400 గ్రాముల ఇకానమీ సైజు ప్యాకెట్లు.

నేను బైటకు వెళ్ళడానికి సిద్ధంగావున్నాను. హరీన్‌బాబు గబగబా నా దగ్గరకువచ్చి "డాక్టరుగారూ, ఒక మందు కొనుక్కుని వచ్చాను. చూడండి, మంచి మందనుకుంటాను. మీకు తెలియకండా ఉంటుందా?" అన్నాడు.

నే నా మందుబుడ్డి తీసుకుని చూసాను. నపుంసకులువాడే మందది! "ఈ మందుసంగతి నాకు బాగా తెలీదండి! ఐనా ఈ వయసులో మీ రీ మందులన్నీ ఎందుకని తినాలనుకుంటున్నారు?"

"కాదు కాదు. నాకోసం కాదండి. మా స్నేహితుడికోసం."

హరీన్‌బాబు ఎన్నో రకాలుగా చెప్పడానికి ప్రయత్నించాడుగాని, ఆ మందు అతనికేననే సంగతి చాలా సులభంగా గ్రహించగలిగాను. నా హృదయంనిండా తెలియని విరక్తి ఒక్కసారిగా నిండిపోయింది. అతనితో మాట్లాడకండా బైటికి బయల్దేరాను...

* * *

మల్లిక్ ఇంటికి వచ్చేప్పటికి సూర్యోదయం కాబోతూవుంది. మల్లిక్ ఆ వూరివాడే. చాలా పిసినిగొట్టు మనిషి, ధనవంతుడుకూడా! నిమోనియావల్ల అతని కొడుకుపోయాడు. అక్కడే నల్లమందు భాయి మహేంద్రుడితో నాకు పరిచయం కలిగింది.

ముసలివాడైన మల్లిక్, విరిగిపోయిన పేముబెత్తాల కుర్చీలో కూర్చునివున్నవాడల్లా నన్ను చూసి, లేచివచ్చి నమస్కరించి, "రాండి! డాక్టరుగారూ, దయచేయండి," అన్నాడు.

కొంచెంసేపు ఆగి, "ఇంతకూ జబ్బెవరికి?" అని అడిగాను.

"నా భార్యకు వేలువిడిచిన అన్నగారికి. అతని ఆరోగ్యమేమీ బావుండడంలేదు. అప్పుడప్పుడు ఇక్కడికి వస్తూపోతూ వుంటాడు. పాపం, ఈసారి రావడంతోనే జబ్బునపడ్డాడు."

"మహేంద్రబాబు ఎక్కడికి వెళ్ళాడేం?"

"ఆ వెధవసంగ తెవరిక్కావాలండి?" అంటూ వృద్ధుడు లోపలికి వెళ్ళాడు.

మల్లిక్‌కు నా అనేవాళ్ళెవరూ లేరు. ఆ పడుచుపెళ్ళానికి ఎప్పుడు చూసినా తలనొప్పి! మల్లిక్ లక్షాధికారని అందరూ అనుకుంటుంటే ఎన్నోసార్లు విన్నాను. కాని, వొంటిమీది గుడ్డలూ, ఇల్లూ, అతని వాలకమూ చూస్తే, అతని దగ్గర ఇంత డబ్బుంటుందని ఎవరూ అనుకోరు. మహేంద్రుని మాటలు నాకు గుర్తుకువచ్చినవి!

మల్లిక్ తిరిగివచ్చి, "పదండి, ముందు శ్యామ్‌లాల్‌ను చూడండి. ఆ తర్వాత 'టీ' పుచ్చుకుందాం," అన్నాడు.

శ్యామ్‌లాల్ నాడిచూసాను. జ్వరం వున్నమాట నిజమే కాని, విచారించవలసినంతగాని గాబరాపడవలసినంతగాని లేదు. వున్న కొద్దిపాటి జ్వరంలోకూడా అతని ముఖం కళకళలాడుతూ వుంది. మంచి బలంతోనూ, ఆరోగ్యంతోనూవున్న యువకుడేమో అత నా జ్వరాన్ని లక్ష్యపెట్టడమే లేదు. సాధారణమైన మలేరియా తప్ప, ఇంకేమీ లేదు. అటువంటప్పుడు తెల్లవారకముందే పిసినిగొట్ట

దైవపూజ, వివాహాది శుభ కార్యాలలో శ్రేష్ఠమైన, సువాసన భరితమైన

నంది

మార్కు అగర బత్తులనే వాడండి.

B. V. ASWATHIAH & BROTHERS, POST BOX No. 586, NANDI, BANGALORE-2

స్టాకిష్టులు:

మైసూర్ ప్రొడక్ట్స్

3121, రాష్ట్రపతి రోడ్డు,

సికింద్రాబాద్-3, ఆంధ్రప్రదేశ్

యిన మల్లిక్ గాబరాపడుతూ నన్నెందుకని పిలిచాడు? ఎందుకు? దేనికోసమని?

నాకేమీ అర్థంకాలేదు.

వృద్ధుడి పడుచుపెళ్ళాం అతడి చెవిలో "మీరు వెళ్ళి స్నానంచేసి రాండి! అప్పటివరకూ డాక్టరుగారు శ్యామ్‌లాల్‌ను చూస్తుంటారు," అని సన్నగా గుసగుసలాడింది.

"ఆ, ఆ. వెళుతున్నాను," అంటూ మల్లిక్ తొందరగా బైటికి వెళ్ళిపోయాడు.

మెల్లిమెల్లిగా విషయం అర్థమైంది. శ్యామ్‌లాల్ విషయంలో మల్లిక్ ధర్మపత్ని ఎంతగా వ్యాకులపడుతూందో గ్రహించాను. రకరకాలైన సంగతులు అడుగుతూ, "దానిమ్మపండ్లు రోజుకు ఎప్పుడెప్పుడు ఇవ్వాలి? పట్టణంలోంచి ఇంకా ఏయే మందులు కొనుక్కురావాలి? జ్వరం తగ్గింతర్వాత గాలి మార్పుకోసం ఆబూ, సిమ్లా, ముసోరి, షిల్లాంగ్, లేక పూరీ, మీ యిష్టం ఎక్కడికి పంపించమంటారు!" అని చివరకు "ఆయనగారు ఈ ఖర్చు భరించలేకపోతే నా డబ్బులోంచి నే నిస్తాను. మీరు ఏ మందులు వాడాలనుకుంటే ఆ మందులన్నీ ఒక లిష్టు వ్రాసి నాకివ్వండి. మీరు దయచేసి శ్యామ్‌ని పాలు తప్పక త్రాగుతూవుండమని చెప్పి వెళ్ళండి. పాలంటే ఎంత బలంగల వస్తువో ఇతనికి తెలియదు," అన్నది.

నేను శ్యామ్‌లాల్‌తో, "ఏం, పాలు తాగడానికి నీ కెందుకంత కష్టం? పాలు తప్పకుండా తాగవయ్యా," అన్నాను.

సగం తెరిచినకళ్ళతో ఆమెవేపు శ్యామ్‌లాల్ నవ్వుతూ చూస్తూ వుండడం గమనించాను. స్నానంచేసి వృద్ధమల్లిక్ వచ్చి, నాతో, "పదండి. బైటికివెళ్ళి కూర్చుందాం," అన్నాడు.

బైటికివెళ్ళి కూర్చున్నతర్వాత టీ తెప్పించాడు. ఆ టీ రుచిని ఏమని రాయను? వేడినీళ్ళు తాగుతూన్నట్లుగా వుంది. టీ కాదు. పాలులేవు. పంచదార అసలేలేదు. వొట్టి వేడినీళ్ళు!

నాముందు మల్లిక్ ఉదయపు ఫలహారం పుచ్చుకుంటున్నాడు. ఫలహారంలో కలకండ వుంది. ఆ కలకండ తినేవిధంచూసి ఆశ్చర్యపడ్డాను. ముక్కను నమలడంలేదు. నాలుకను ముందుకు చాపి దానిమీద రాస్తున్నాడు. అన్నీ ఇంతేకామోలు!

నేను చూస్తున్నానని గమనించి నవ్వుతూ, "డాక్టరుగారూ! నాలుకను మోసం చేస్తున్నానండి!" అన్నాడు. నేను మాట్లాడలేదు.

"శ్యామ్‌లాల్ స్థితి ఎలావుందండి?" అంతా అయాక మళ్ళీ అడిగాడు మల్లిక్.

"భయపడవలసిన పనిలేదండి. తొందరగానే నయమవుతుంది."

"ఐతే — జ్వరంలో ఎక్కువగా దానిమ్మపళ్ళు ఇవ్వచ్చు నంటారా?"

"కావాలని అడిగితే ఇవ్వండి. ఫరవాలేదు."


అభిమానులకు, శ్రేయోభిలాషులకు

## శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్సు, సికింద్రాబాద్ వారి

*దీపావళి శుభాకాంక్షలు!*

**త్వరలో విడుదల కానున్న చిత్రాలు**

రామకృష్ణ — యన్. ఎ. టి. అండ్ కంపెనీవారి

**తల్లా? — పెళ్ళామా?**

యన్. టి. రామారావు, హరికృష్ణ, చంద్రకళ, రేలంగి, నాగభూషణం, దేవిక, ప్రభాకరరెడ్డి, శాంతకుమారి, జ్యోతిలక్ష్మి, విజయలలిత

దర్శకత్వం: *యన్. టి. రామారావు*

శ్రీ గౌతమ్ పిక్చర్స్‌వారి

**"అలిబాబా 40 దొంగలు"**

యన్. టి. రామారావు, జయలలిత, నాగభూషణం, మిక్కిలినేని, సూర్యకాంతం, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, రమాప్రభ మొ॥

దర్శకత్వం: *విఠలాచార్య* రచన: *డి. వి. నరసరాజు*

వృద్ధుడు కొంచెంసేపు మెదలకండా వూరుకుని, "కానీ, డాక్టరుగారూ! ఈదఫాకు మీరు మీ ఫీజును కొంచెం తగ్గించాలండి. నేను బీదవాణ్నని మీకు తెలుసు! మాబోటి బీదవాళ్ళని మీరు కనిపెడుతూవుండాలి," అన్నాడు.

"ఇలానే అందరిదగ్గరా మా ఫీజును తగ్గించుకుంటే మేమింక తినేదేమిటి? అందరమూ బీదవాళ్ళమే."

"పూర్తిగా తగ్గించొద్దులెండి. సగం ధర్మంగా వొదిలిపెట్టండి, డాక్టరుగారూ! నేను చాలా బీదవాణ్ని."

ఆఖరికి ఏదో ఒకవిధంగా నా ఫీజులో కొంత తగ్గించి పైకం తెచ్చుకున్నాను!

## 11

ఇంకొక పదిహేను రోజులు గడిచినవ్. పనీ పాటా ఏమీలేదు. మంచంమీద పడుకుని నిద్రపోతున్నాను.

ఆ నిద్రలో కలవచ్చింది. 'ఆమె' వచ్చినట్లయింది. తోటలో, వెండిలాంటి వెన్నెల్లో యెవరూలేని స్థలంలో ఇద్దరం కూర్చున్నాం.

"మీరు కవిత్వంతో రాసిన ఉత్తరం నాకు చేరి చాలా రోజులైంది. అప్పట్నించి ఇప్పటివరకూ మళ్ళీ నాకు చిన్న కాగితం ముక్కకూడా రాయనేలేదు. ఐతే నన్ను మరచిపోయారన్నమాట?" అని 'ఆమె' అడిగింది.

"లేదు. మరచిపోలేదు. నిన్ను మరచిపోవటమనేది ఈ జీవితంలో కలుగుతుందా? అమ్మో!"

"ఐతే మీ జీవితంలో భాగం పంచుకునేందుకు ఇంకెవరన్నా దొరికారా?"

"అవును. ఒక నర్సు దొరికింది."

"ఏమిటీ!"

"ఏమీలేదు. నిన్ను చూసాక మళ్ళీ అందర్నీ మరచిపోయాను."

"ఐతే నామీద ఇప్పుడు కవిత్వం రాయడం లేదెందుకని?"

"ఇప్పుడు రాసి, చదవమంటావా?"

"రాసి, చదువు; చక్కగా పాడు."

కవితాసృష్టితోపాటు కలలో చదవడం, పాడడం జరుగుతూ వుంది. 'ఆమె' నా భుజంమీద తల ఆనించి కవిత్వంలోని రసాస్వాదనం చేస్తూందని నాకు బాగా గుర్తు.

"...అర్ధరాత్రి గుర్తుందా?
ప్రపంచమంతా నిశ్శబ్దంలో
మునిగిన ఆ రాత్రి నీకు—అర్ధరాత్రి గుర్తుందా?
నా మనసంతా నీ కోసమే
నా కళ్ళన్నీ నీ కోసమే
పరువెత్తీ, పరువెత్తీ
కలుసుకున్న మధుర క్షణం


**Quality of Printing improves by better Inks**

# "PLANITA"

**Printing Inks are Used for Best Prinitng**

**CONTACT:**

**Sole Distributors for Andhra Pradesh**

# G. JAMNADAS

**3-4-376/8, LINGAMPALLY, HYDERABAD-27, A. P.**

Phone: 52071

Enquiries solicited for Dealerships

మరచితివా ప్రియసఖియా !

బూటకమా ఇది సఖియా !

నీ హృదయంలో నేను లేన ?

నాకోసం నువు రావా ?

ఆ రాత్రిని మరచితివా ?

అర్ధరాత్రి గుర్తుందా...?"

"—డాక్టరుగారూ ?"

ఆ కంఠధ్వనికి నా నిద్ర ఎగిరిపోయింది. కల తెగిపోయింది.

ఖంగ్...ఖంగ్...ఖంగ్ మని ఎవరో బైట దగ్గుతున్న సవ్వడి వినిపించింది.

లేచి తలుపు తీశాను. 'ఆస్మానీ' నిలుచునివుంది. చేతిలో ఏదో పొట్లముంది...

"ఏం ఆస్మానీ, ఎలావుంది ?"

"తమరు నన్ను చూడడానికే రాలేదు. నాడిని చూపించుకుందామని నేనే వచ్చాను."

"ఇప్పు డెలావుందో చెప్పు - సరే. లోపలకు రా."

"నాకేమీ బావుండడంలేదు, బాబుగారూ ! ఈమారు నాజబ్బు ఏమీ తగ్గలేదేమండి ?"

"తగ్గుతుందిలే. తొందరపడితే ఎలా ? ఇంకా కొన్నిరోజులు మందు తినాలి."

"ఏమాత్రం తగ్గలేదండి. ఇంకా ఎక్కువవుతున్నట్లుగా వుంది. రాత్రి తెల్లార్లూ నిద్రలేదు. దగ్గుతూనే వున్నాను." అని గట్టిగా దగ్గడం మొదలుపెట్టింది. దగ్గుతాలూకు ఉధృతం తగ్గాక, "ఇంకొక విధంగా అనుకోనట్లయితే మీకొక సంగతి చెబుతానండి, డాక్టరు గారూ !" అన్నది.

"ఏమిటోచెప్పు !"

"ఈ జీవితంలో మిగిల్చి దాచుకున్న ఈ కొద్దిపాటి నగల్ని తీసుకుని వచ్చాను. నా జీవిత సర్వస్వమూ అవే ! తమరు దయుంచి పుచ్చుకుని..."

"నీ నగల్నా ? నా కెందుకు ?"

"ఎంతకాలమని మీ దగ్గర నేను వూరికినే మందుతింటూ, చికిత్స చేయించుకుంటాను ? అప్పుడు ఒక్క సీసామందు తింటేనే నయమైంది. ఈనాడు ఎన్నిమందులుతిన్నా రోగం ఏమాత్రం తిరుగు ముఖం పట్టలేదు. మీకు సాష్టాంగ ప్రణామం చేస్తా, బాబూ ! బాగా పరీక్షచేసి మందివ్వండి."

ఆస్మానీ మాటలు నా హృదయాన్ని పిండిచేసినయ్. ఆమె మనసులోని ఆవేదననీ, అనుమానాన్నీ గ్రహించాను. డబ్బు తీసుకోకుండా చికిత్స చేస్తూ, ఏదో ఒక మందు రాసిస్తున్నాననీ, నిర్లక్ష్యంగా చూస్తున్నాననీ, ఆమె తన మనసులో ఒక రకమైన సంశయాన్ని పెట్టుకుని బాధపడుతూవుంది. శరీరంలోని రోగం

Always depend on Lustercoat Art Paper, Chromo Art Paper, Art Card, and Rohit Mills Map Litho, Manifold White & Colour Manifold, Ledger Paper, Creamwove Paper

AND ALL OTHER REQUIREMENTS.

MYSORE PAPER CORPORATION

General Bazar

SECUNDERABAD-3

Grams: CHEAPRATE

Offi.: 72749

Res: 74997

*Distributors*:

SUN COATED PAPER CO., BOMBAY

ROHIT PULP AND PAPER MILLS LTD., PARDI

కంటె యీ అనుమానమే ఆమెను ఎక్కువగా క్రుంగదీస్తోంది. చాలా సేపు ఆలోచించి, "నీకు మంచి మందే ఇస్తున్నాను ఆస్మానీ ఆనాడు మాత్రం నాకు నువ్వేం యిచ్చావు? అప్పుడు నీ కేమన్నా నేను చెడ్డమందు ఇచ్చానా?" అని అడిగాను.

"అదికాదు బాబూ, నేననేది అదికాదు. మా పొరుగింటి 'రంగసాని' డబ్బు తీసుకోకుండా యిచ్చే మందు పనిచేయదని అంటూ వుంది; అందుకని."

"నీ కలా అనుమానం వుంటే ముందు నయం కానియ్. ఆ తర్వాత అంతా ఇద్దువుగాని. నీ కివ్వాలని వుంటే అప్పుడైనా యివ్వొచ్చుగా!"

"అలా అయితే బాగా పరీక్షించి, తొందరగా నయమయే మందివ్వండి. ఎంతకాలమని ఈ బాధ పడను బాబూ?"

దాని కళ్ళల్లో నీళ్ళు తిరగడం కనిపించింది. ఈనాడు దానికి ఆ రోజుల్లోని తళతళ లేదు. అందంలేదు. ఆ కళ లేదు. నున్నని పలచని బుగ్గలు మాయమై, ఎముకలు బైటపడినయ్. రక్తంలేని ముఖం! జీవితంలోని దీపం ఆరిపోతున్నట్లుగా వెలిగే కాంతి. కళ్ళు లోపలికి పీక్కుపోయినయ్. ఎదురుగా కూచుని దగ్గుతూవుంది.

"సరే, ఈసారి ఖరీదుగల మందు రాసిస్తాను. వేళ ప్రకారం ఆ మందు తిను. తొందరగా నయమవుతుంది," అన్నాను.

ఆస్మాని కళ్ళనీళ్ళతో నా వేపు చూస్తూ మాట్లాడకుండా ఉండిపోయింది. ఎన్నోవిధాల నచ్చచెప్పి ఆమెను యింటికి పంపించాను.

## 12

అక్కడ ఎంత సేపు కూర్చున్నానో నేనే చెప్పలేను. కాలం గడిచిపోతున్నకొద్దీ, నా అసమర్థత నాకు స్పష్టంగా కనిపిస్తూనే వుంది. ఎంతకాలమని ఈ బూటకపు వేషంతో నా వాస్తవిక రూపాన్ని దాయగలుగుతాను?

జ్ఞానానికి అహంకారమనేది వుంది. ఆ మిడిమిడి జ్ఞానాన్నాధారంగా చేసుకొని చాలామంది చదువుకున్నవాళ్ళు, రెపరెప లాడుతున్న దీపం తీసుకొని, ప్రపంచంలో అలుముకున్న అంధకారాన్ని తరిమేందుకు ప్రయత్నించడం యీ కళ్ళతో చూస్తూనే వున్నాను. ఇంకొంతమంది వట్టి దీపాన్ని పుచ్చుకునే తిరుగుతున్నారు. వాళ్ళ దగ్గర రెపరెపలాడేందుకు దోహదమైన 'వత్తి'కూడా వుండదు.

ఇక వివేకమా? వివేకమనేది పుస్తకాల్లోని న్యాయశాస్త్రంలాంటిది. సమాజపు శృంఖలాల్ని తెగిపోకండా వుంచేందుకే ఈనాడు వివేకం బాగా ఉపయోగపడుతుంది. దయా, మాయ, మమత, స్నేహం, కరుణ మొదలైనవన్నీ ఒక్కదెబ్బతో వివేకంముందు ఎగిరిపోతయ్! కాలంతోబాటు, వీలునుబట్టి వివేకం కూడా తన రూపాన్ని మారుస్తూ వుంటుంది.

నేను బైటికి వెళ్తూన్నప్పుడు వేసుకుంటూండే సూటుకు, వివేకానికి తేడా అనేది ఏమీ కనిపించనేలేదు. ఆ సూటును నేను బైటికి వెళ్తూ

FOR YOUR REQUIREMENTS IN PAPER BAGS, PLASTIC CARRIER BAGS
AND PLASTIC BAGS

*ALWAYS DEPEND ON*

Grams: C/o CHEAPRATE

Phone: 72749 Nearest.

ANDHRA PAPER BAG COMPANY,
GENERAL BAZAR
SECUNDERABAD-3.

న్నప్పుడు మాత్రమే వేసుకుంటాను. నా జీవిత తత్వానికీ, దానికీ ఆకాశానికీ భూమికీ వున్నంత తేడా వుంది!

బైట ఏదో గలభా జరుగుతూవుంది. ఎవరో ఎవరినో కొడుతూన్నట్లుగా వుంది.

రెప్పపాటుకాలంలో హరీన్‌బాబు లోపలికి ఏడుస్తూవచ్చాడు. తల పగిలిపోయి రక్తం కారుతూవుంది. రక్తంతో చొక్కా తడిసిపోయింది.

"ఏమిటి? ఏమిటిదంతా?"

భజువ అతణ్ని కర్రతో కొట్టాడని తెలిసింది.

భజువ? నా నౌకరు భజువ!

"ఎందుక్కొట్టాడు? ఎందుకని కొట్టాడు? అసలువిషయం ఏమిటి?"

హరీన్‌బాబు వాడి పెళ్ళాన్ని...

బైటినించి భజువ, "ఈ వెధవను చంపేస్తాను వొదిలిపెట్టండి," అని అరుస్తున్నాడు.

ఎంతో కష్టంమీద వాణ్ని బ్రతిమలాడి పంపించాను.

నా చేతులతో కట్టిన కట్టుతో హరీన్‌బాబు ఆ మరునాడు ఊరంతా తిరిగి, "ఈ డాక్టరే భజువాకు చెప్పి కొట్టించాడు. లేకపోతే ఆ అణా కాని వెధవకు నన్ను కొట్టేందుకు గుండెలు ఎక్కణ్నుంచి వస్తయ్? ఈ డాక్టరుపని పట్టితీరుతాను," అన్నట్లు విన్నాను.

ఏంలాభం? అన్ని సంగతులూ వినికూడా మెదలకండా వూరుకున్నాను. నేను మాత్రం భజువాను కాను. వాడు చేసినట్లు చేయలేను. లేనట్లయితే నేనుకూడా మానవుల్లానే వుండేవాణ్ణి! మనసులోనే హరీన్‌బాబును క్షమించి, ప్రతిరోజూ తలకు కట్టు కడుతూనేవున్నాను.

* * *

ఆనాడు హరీన్‌బాబు నౌకరు 'రాందన్' ఒక గిన్నెనిండా ఆకు కూరలు తీసుకొనివచ్చి, "అమ్మగారు స్వయంగా వండి పంపించారండీ," అని చెప్పాడు!

మాట్లాడకండా ఆ కూర తీసుకున్నాను.

ఆమె హృదయంలో నామీద ఎంత అపారమైన ప్రేమ వుంది!

ఇవాళే ఆ పిసినిగొట్టు మల్లిక్ దగ్గర్నుంచి నాకు ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం చదివి స్థంభించిపోయాను. ప్రస్తుతం మహేంద్రుడు జైల్లో వున్నాడుట! తన మూడో భార్య శ్యామ్ లాల్‌తో ఎక్కడికో ఎగిరిపోయిందట! చివరికి, "ప్రపంచంలో సుఖమనేది నాకింక లేదు. మనసంతా వైరాగ్యంతో నిండిపోయింది. నాదగ్గర లక్షన్నర రొఖ్ఖంవుంది. ఒక జమీందారీ గ్రామానికి నేను అధికారిని. వీటిని ఏదైనా సత్కార్యం కోసం దానంచేయాలను కుంటున్నాను. నాభార్య ఎక్కడ ఎవరితోవున్నా, ఆమె జీవితాంతం, ఆమె ఖర్చులకీ, పోషణకీ సరిపోయినంత డబ్బు పంపాలి. నా వీలునామా ఉద్దేశం ఇదే! నేనామెను చాలా 'ఇది'గా ప్రేమించాను. ఆమె నాపట్ల నిజంగా తప్పే చేసింది. అంతమాత్రాన ఈ అపరాధ కారణంతో ఆమె కడుపుమాడ్చుకుని బతకడం నాకేమాత్రం ఇష్టం


# SHRIPADA NARASIMHAM BROS.,

**(Estd. 1908)**

**Sole Selling Agents in the State of Andhra Pradesh**

**for**

SHALIMAR PAINTS LIMITED

&

INDIA PAPER PULP COMPANY LIMITED

*Please Contact:*

**for all your PAINT & PAPER requirements**

| | | | |
|---|---|---|---|
| Jawahar Street, | 95, Park Lane, | Kandulavari Street, | Town Hall Road |
| KAKINADA-1. A.P. | SECUNDERABAD-3.A.P. | VIJAYAWADA-2.A.P. | VISAKHAPATNAN-1. A.P. |
| Phone No. 555 | Phone No: 75477 | Phone No: 4422 | Phone: No: 2617 |
| Grams:"MATCHLESS" | Grams:"MATCHLESS" | Grams:"MATCHLESS" | Grams: "MATCHLESS" |

లేదు. నేనుకూడా ఆమెకు చాలా అన్యాయం చేసాను. వయసులో వున్న ప్రతివారికీ కోరికలు వుంటాయనీ, శరీరానికికూడా 'కామ' మనే ఆకలి వుంటుందనీ తెలుసుకోలేకపోయాను. ఈముసలితనంలో, యవ్వనంలోవున్న పిల్లని డబ్బు బలంతో వివాహం చేసుకున్నాను. నా పాపానికి తగిన ప్రాయశ్చిత్తం చేసుకోవాలనే సంకల్పంతో మిగిలిన నా సంపదంతా మహిళాభ్యుదయానికి ఖర్చు పెట్టాలని అనుకుంటున్నాను. ఇదే నా కోరిక! ఇదే నా అభిప్రాయం! నా ఆశయానికి పునాదిగా మిమ్మల్ని ట్రస్టీగా ఇందుకు నియమించాలని వుంది. నా కోరిక మన్నించి మీ అభిప్రాయం వెంటనే తెలియపరచండి," అని రాసాడు.

మమతలు మనుషుల్ని ఎలా పట్టుకుని లాక్కుపోతాయో ఎవరికన్నా అర్థమవుతాయా?

ఇంతెందుకూ? 'ఆమె' హృదయాన్ని మాత్రం నేను సరిగా అర్థం చేసుకోగలిగానా? అయితే 'ఆమె' నేననుకున్నట్లుగానే వుంటుందా? ఆమె నా ప్రేమని తృణీకరించి ఎవరినో ప్రేమించేందుకు తయారయింది. ఏనాడన్నా నాకు రెండు పంక్తుల ఉత్తరం రాసిన పాపానపోయిందా?

## 13

రోజులు అలానే గడిచిపోతున్నయ్.

రోగుల్లో కొంతమందికి నయమవుతూవుంది. కొంతమంది చనిపోతూ వున్నారు. నేనుమాత్రం డబ్బు పుచ్చుకుంటూ, ప్రాక్టీసు చేసుకుంటూనే వున్నాను. కాని, రోజుకీ రోజు ప్రాక్టీసుమీద విరక్తి, అసహ్యం కలుగుతూవుంది.

పని తక్కువగావున్న రోజుల్లోకూడా మనసుకు శాంతనేది లేకండా పోయింది. నా మనసుకేది కావాలో దాన్నే నేను తెలుసుకోలేకండా పోయాను. అందుకనే కామోలు మానవులంతా వృద్ధాప్యంలో భగవద్భజన చేస్తూండడటం?

నేనుకూడా అప్పుడప్పుడు కళ్ళుమూసుకుని ధ్యానిస్తుంటాను. కాని – నా మానసపటలంమీద భగవంతుడికి బదులు, 'ఆమె' నీడ పడుతూంటుంది. ఆమెని ఎన్నివిధాల మరచిపోదామనుకున్నా మరచిపోలేక పోతున్నాను.

ఇలానే జీవితపురోజులు గడచిపోతాయ్ కామోలు. ఆతర్వాత ఎప్పుడో ఒకనాడు కన్నుమూస్తాను. వచ్చే జన్మనేదివుంటే ఆ జన్మలోనైనా ఆమెని పొందగలనా? అసలు పునర్జన్మనేది వుందా? ఎందుకనో నమ్మ బుద్ధిపుడుతూవుంది! ఈ జన్మలో కాకపోతేమానె, వచ్చే జన్మలోనన్నా ఆమెను కలుసుకొని తీరుతాను. మేము తప్పక కలుసుకుంటాము. అప్పుడు ఇంకెవర్నీ ప్రేమించదు. ఆమె నాతోనే వుంటుంది. ఆమె నాదే అవుతుంది.

"డాక్టరుగారూ?"

"ఎవరూ? లోపలికి రాండి."

దట్టమైన కనుబొమ్మలున్న వ్యక్తి లోపలికి వస్తూనే, "డాక్టరుగారూ! అస్మానీకి మీరేనా మందిస్తూవుంది?" అని అడిగాడు.

"అవును. ఏమిటి? ఎలా వుంది?"

"త్వరగా రండిబాబూ? ఎక్కువయింది."

"అయితే, అస్మానీ మీ కెలా తెలుసు?"

"అస్మాని నా కూతురే బాబూ!"

"నీ కూతురా?"

"అవునండీ, నా కూతురే! ఒక కుర్రాడితో ఇంట్లోంచి లేచిపోయి వచ్చింది. వూళ్ళోవాళ్ళకి తెలియనీకండా, జబ్బు నెపంతో నౌకరీకి శలవుపెట్టి ఎన్నెన్నో వూళ్ళు వెదికాను."

పాపం అతని కళ్ళనించి జలజలమంటూ నీళ్ళు కారినయ్.

"ఈ మధ్యనే ఈ వూళ్ళో వుందని ఒక మనిషివల్ల విన్నాను. కాళ్ళు అరిగేట్టు తిరిగి, తిరిగి, ఎంతో ప్రయత్నంచేసి, చివరికి ఈ స్థితిలో చూశాను. ఏం చేయను? ఎన్నిరోజుల్నుంచి జబ్బుతో బాధపడుతూంది, బాబూ? మీ రెంతో శ్రద్ధగా మందిచ్చారనికూడా చెప్పిందండీ, బాబూ! ఇంతకూ నా అస్మానీకి జబ్బేమిటండీ? నాకు నా కూతురు దక్కుతుందా, డాక్టరుగారూ! బతుకుతుందా?"

నేనేమీ మాట్లాడకండా, "పదండి, వెళ్దాం," అన్నాను.

అస్మానీ చనిపోయింది.

అస్మా నేమిటి? పుట్టిన ప్రతివాళ్ళూ ఒకరోజు వెనకా ముందుగా అంతా చనిపోతారు! నేనూ చనిపోతాను. కానీ నే నిపుడు 'ఆమె' సంగతినిగురించే ఆలోచిస్తున్నాను. 'ఆమె' అంటే – అస్మానీని గురించికాదు. 'ఆమెని' గురించి!

మమతలు మనుషుల్ని ఆడిస్తూ ఎంతగా వెర్రివాళ్ళని చేస్తయ్! మమతలే మానవులవెంట వుండనట్లయితే – లోకం ఎప్పుడో అంధకారమైపోయేది.

ఆకసమంతా చీకటై – ఈ
లోకమంతా చీకటై
వీచిన పెనుగాలుల్లో
రేగిన తుఫానుల్లో
మమతలు నిండిన హృదయంతో
తీయతీయని వూహల మమతలతో
వెదకి వెదకి వేసారి
విసువెత్తెను బాటసారి
రేగిన తుఫానుగాలి
ఆర్పు నెపుడొ ఈ జ్యోతిని
గడ్డిపోచలాంటి మనసు
ఎగురునుకద పెనుగాలికి.

అయినా యీ మమతల్ని చంపుకోను. ఈ మమతల అనుభూతిని ఎవరితోనూ పంచుకోను. మమతల్ని నింపుకుంటూనే నేను తృప్తి పడతాను.

✲

Printed and Published by A. Sudhakara Rao for Yuva Publications, Hyderabad-4 and printed at Yuva Press, Public Garden Road, Hyderabad-1. Phone: 36336, Controlling Editor: Sri "CHAKRAPNI".